తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం





సంపుటి :03, సంచిక :79 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, శనివారం సెప్టెంబర్ 13, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur

## ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్
# ప్రమాణ స్వీకారం

- ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము
- హాజరైన ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు, ప్రముఖులు
- ఇటీవలి ఎన్నికల్లో జస్టిస్ సుదర్శన్ రెడ్డిపై గెలుపు
- మహారాష్ట్ర గవర్నర్ పదవికి నిన్ననే రాజీనామా
- ఆర్ఎస్ఎస్ నేపథ్యం నుంచి కీలక పదవికి ఎంపిక





**ఢిల్లీ,సెప్టెంబర్12(తెలుగు వెలుగు):** భారతదేశ 15వ ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ఈ రోజు బాధ్యతలు చేపట్టారు. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో అత్యంత వైభవంగా జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయన చేత పదవీ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా సహా పలువురు మంత్రులు, ఎన్డీయే భాగస్వామ్య పక్షాల నేతలు హాజరయ్యారు.

మిగతాది 2లో...



## దక్షిణ భారత కుంభమేళాగా
# గోదావరి పుష్కరాలు

- గోదావరి పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు
- తీరప్రాంత ఆలయాల అభివృద్ధికి తక్షణ చర్యలు
- పుష్కరాలపై సమీక్షించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,సెప్టెంబర్12(తెలుగు వెలుగు):** గోదావరి పుష్కరాలను దక్షిణ భారత కుంభమేళాగా ఘనంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు- చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గోదావరి పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు- చేయాలన్నారు. అందుకు అవసరమైన ముందస్తు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అలాగే, రాష్ట్రంలో గోదావరి తీరం వెంట ఉన్న ప్రధాన ఆలయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. దీంతో పాటు- పుష్కరాల ఏర్పాట్లు-, రాబోయే భక్తుల రద్దీని అంచనా వేసుకొని మౌలిక వసతులు కల్పించాలన్నారు. మిగతాది 2లో...

## యాకుతుపురా ఘటనపై బాధ్యులపై చర్యలు

- మ్యాన్ హోల్‌లో పడిపోయిన
- చిన్నారి ఘటనపై హైడ్రా కమిషనర్
- పూర్తి కావస్తున్న బతుకమ్మ కుంట పనులు
- ఈసారి అక్కడే బతుకమ్మ ఉత్సవాలకు ప్లాన్
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టీకరణ
- మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్ ఇన్‌ఛార్జి
- బాధ్యుడన్న రంగనాథ్

**హైదరాబాద్,సెప్టెంబర్12(తెలుగు వెలుగు):** బతుకమ్మ కుంట పనులు పూర్తి కావొస్తున్నాయని, త్వరలో సీఎం ఆధ్వర్యంలో బతుకమ్మ కుంట ప్రారంభిస్తాం అని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నార . ఈసారి బతుకమ్మ పండుగ అక్కడే నిర్వహించేలా ప్లాన్ చేస్తున్నాం అని కమిషనర్ తెలిపారు.సున్నం చెరువులో పనులు ఆపమని కోర్టు నుంచి ఎలాంటి ఆర్డర్ రాలేదన్నారు. ఇకపోతే యాకుత్‌పురాలో ఐదేళ్ల బాలిక పాఠశాలకు వెళ్తూ ప్రమాదవశాత్తూ మ్యాన్ హోల్‌లో పడిపోయిన ఘటనపై హైడ్రా స్పందించింది. అయితే ఘటనపై వెంటనే గమనించిన బాలిక నాయనమ్మ, స్థానికులు సురక్షితంగా కాపాడారు. హైడ్రా సిబ్బంది నిర్లక్ష్యం వల్లే ప్రమాదం మిగతాది 2లో...



## ఉపరితల ఆవర్తనంతో బంగాళాఖాతంలో
# అల్పపీడనం

- తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలకు అవకాశం
- మానేరు వాగులో చిక్కుకు పోయిన ట్రాక్టర్లు
- హైదరాబాద్ మూసీకి వరదపోటు



**హైదరాబాద్,సెప్టెంబర్12(తెలుగు వెలుగు):** ఉపరితల ఆవర్తనం ప్రభావంతో బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో రానున్న రెండురోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వెల్లడించింది. మిగతాది 2లో...

## కాంగ్రెస్ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభ వాయిదా

- ఈ నెల 15న బీసీ డిక్లరేషన్ సభ
- నిర్వహించాలని నిర్ణయించిన కాంగ్రెస్
- జిల్లాల్లో వర్షాలు ఉండటంతో సభ వాయిదా


2లో.

# సర్కారా? సర్కసా?

### యాకుత్‌పురా మ్యాన్‌హెూల్ ఘటనపై కేటీఆర్ ఆగ్రహం

- ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ
- లోపం వల్లే ప్రమాదాలు అని ఆరోపణ
- జీహెచ్ఎంసీ, హైడ్రా, జలమండలి
- ఒకరిపై ఒకరు నెపం
- నెట్టుకుంటున్నాయని వెల్లడి

**హైదరాబాద్,సెప్టెంబర్12(తెలుగు వెలుగు):** కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. హైదరాబాద్‌లోని యాకుత్‌పురాలో తెరిచి ఉంచిన మ్యాన్‌హెూల్‌లో చిన్నారి పడిపోయిన ఘటనను ప్రస్తావిస్తూ, ఇది ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. మిగతాది 2లో...




2లో.

## ఆపరేషన్ సిందూర్‌పై 'ఏఐ' వీడియోలతో పాకిస్థాన్ దుష్ప్రచారం

- సామాజిక మాధ్యమాల ద్వారా దుష్ప్రచారం
- భారత్‌కు నష్టం జరిగినట్లుగా ఏఐ వీడియోలు
- ఆర్మీ చీఫ్‌లు, సైనికాధికారులు మాట్లాడినట్లుగా
- నకిలీ ఏఐ వీడియోలు

## బొగ్గు గని రెగ్యులర్ కార్మికులకు కోటి రూపాయల అదనపు బీమా

- కోల్ ఇండియా ఉద్యోగులకు కేంద్రం శుభవార్త.. కిషన్ రెడ్డి కీలక ప్రకటన
- కాంట్రాక్ట్ కార్మికులకు రూ. 40 లక్షల వరకు బీమా సౌకర్యం

**హైదరాబాద్,సెప్టెంబర్12(తెలుగు వెలుగు):** బొగ్గు గనుల్లో పనిచేసే కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. కోల్ ఇండియాలో పని చేస్తున్న రెగ్యులర్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు భారీ ప్రయోజనాలు కల్పిస్తూ కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి శుక్రవారం కీలక ప్రకటన చేశారు. మిగతాది 2లో...



# బీఆర్ఎస్‌లోనే ఉన్నాం

- తాము పార్టీ మారలేదన్న ఎమ్మెల్యేలు...
- మీ స్పందన తెలియజేయండంటూ బీఆర్ఎస్ కు స్పీకర్ లేఖ
- ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారంలో కీలక మలుపు

**హైదరాబాద్,సెప్టెంబర్12(తెలుగు వెలుగు):** తెలంగాణలో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల వ్యవహారం మరో ఆసక్తికరమైన మలుపు తిరిగింది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న 10 మంది ఎమ్మెల్యేలు ఇచ్చిన వివరణపై స్పందన తెలియజే యాలని స్పీకర్ బీఆర్ఎస్ పార్టీని కోరారు. మిగతాది 2లో...



# ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారం

(మొదటి పేజీ తరువాయి)
మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, మాజీ ఉపరాష్ట్రపతులు జగదీప్ ధన్‌ఖడ్, వెంకయ్యనాయుడు కూడా ఈ వేడుకలో పాల్గొన్నారు. అలాగే ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. రాజీనామా చేసిన తర్వాత ధన్‌ఖడ్ బహిరంగంగా కనపడడం ఇదే తొలిసారి. ఇటీవల జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థిగా బరిలోకి దిగిన రాధాకృష్ణన్, విపక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డిపై 152 ఓట్ల తేడాతో విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ ఎన్నికల్లో రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు రాగా, సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు పోలయ్యాయి. ఈ నేపథ్యంలోనే ఆయన గురువారం మహారాష్ట్ర గవర్నర్ పదవికి రాజీనామా చేశారు. ప్రస్తుతం ఆ రాష్ట్ర గవర్నర్‌గా గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు.





చిన్న వయసులోనే ఆర్‌ఎస్‌ఎస్ భావజాలానికి ఆకర్షితులైన రాధాకృష్ణన్, తన 16వ ఏటనే రాజకీయాల్లోకి ప్రవేశించారు. తమిళనాడు బీజేపీలో కార్యదర్శిగా, అధ్యక్షుడిగా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. 1998, 1999 లోక్‌సభ ఎన్నికల్లో కోయంబత్తూర్ నుంచి రెండుసార్లు ఎంపీగా గెలుపొందారు. తన అనుచరులు ఆయన్ను 'తమిళనాడు మోదీ' అని పిలుచుకుంటారు. మహారాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టడానికి ముందు ఆయన జార?ండ్ గవర్నర్‌గా, తెలంగాణ ఇన్‌చార్జి గవర్నర్‌గా, పుదుచ్చేరి లెఫ్ట్‌నెంట్ గవర్నర్‌గానూ సేవలు అందించారు.



# బొగ్గు గని రెగ్యులర్ కార్మికులకు కోటి రూపాయల అదనపు బీమా

(మొదటి పేజీ తరువాయి)
ఇందులో భాగంగా రెగ్యులర్ ఉద్యోగులకు కోటి రూపాయల అదనపు బీమా కవరేజీతో పాటు, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొదటిసారిగా కార్మికులు, అధికారులందరికీ ఒకేరకమైన డ్రెస్ కోడ్ ప్రవేశపెట్టనున్నట్లు ఆయన తెలిపారు.
రాంచీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుట్టినరోజు, విశ్వకర్మ పూజను పురస్కరించుకుని ఈ సెప్టెంబర్ 17వ తేదీ నుంచి ఈ కొత్త పథకాలు అమల్లోకి వస్తాయని ఆయన స్పష్టం చేశారు. కొత్త నిబంధనల ప్రకారం, కోల్ ఇండియాలోని రెగ్యులర్ ఉద్యోగులకు కోటి రూపాయల అదనపు బీమా లభిస్తుందని, కాంట్రాక్ట్ కార్మికులకు రూ. 40 లక్షల వరకు బీమా వర్తిస్తుందని వివరించారు. దీంతో పాటు, రెగ్యులర్ ఉద్యోగులకు ఇచ్చే ఎక్స్‌గ్రేషియా మొత్తాన్ని రూ. 15 లక్షల నుంచి రూ. 25 లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించారు.
ఉద్యోగులకు గౌరవప్రదమైన గుర్తింపు ఇవ్వాలనే లక్ష్యంతో దేశంలోని అన్ని బొగ్గు గనుల్లో ఒకేరకమైన డ్రెస్ కోడ్ తీసుకువస్తున్నామని కిషన్ రెడ్డి అన్నారు. ఈ యూనిఫామ్‌లను కోల్ ఇండియా సంస్థే అందిస్తుందని, ఇది అధికారులకు కూడా వర్తిస్తుందని ఆయన పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వ హయాంలో బొగ్గు రంగం గణనీయమైన అభివృద్ధి సాధించిందని మంత్రి తెలిపారు. దేశంలో బొగ్గు ఉత్పత్తి మొదటిసారిగా ఒక బిలియన్ టన్నులు దాటిందని, దిగుమతులు తగ్గించుకోవడం ద్వారా గత ఆర్థిక సంవత్సరంలో రూ. 60,000 కోట్ల విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేశామని చెప్పారు. ప్రభుత్వం కేవలం బొగ్గుపైనే కాకుండా, కీలక ఖనిజాల అన్వేషణపై కూడా దృష్టి సారించిందని, ఇందుకోసం రూ. 32,000 కోట్లతో 'నేషనల్ క్రిటికల్ మినరల్స్ మిషన్' ప్రారంభించినట్లు ఆయన గుర్తుచేశారు. దేశంలో 74 శాతం విద్యుత్ థర్మల్ పవర్ నుంచే ఉత్పత్తి అవుతున్నందున, ఇంధన భద్రతకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు.

# దక్షిణ భారత కుంభమేళాగా గోదావరి పుష్కరాలు

(మొదటి పేజీ తరువాయి)
గోదావరి పుష్కరాల ఏర్పాట్లు-, ముందస్తు సన్నద్ధతపై శుక్రవారం కమాండ్ కంట్రోల్ సెంటర్లో సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎంతో పాటు- మంత్రి కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, ధార్మిక సలహాదారు గోవింద హరి తదితరులు పాల్గొన్నారు. గోదావరి పుష్కరాల నేపథ్యంలో బాసర నుంచి భద్రాచలం వరకు టెంపుల్ సెంట్రిక్ ఘాట్స్ నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రధాన ఆలయాల వద్ద శాశ్వత ఘాట్స్ నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఒకే సారి రెండు లక్షల మంది స్నానాలు చేసేందుకు వీలుగా ఘాట్లు ఉండాలని సూచించారు. బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలంతో పాటు గోదావరి పరిసర ఇతర ఆలయాల జాబితాను సిద్ధం చేయాలని ఆదేశించారు. జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారుల సమీపంలో ఉన్న గోదావరి పరీవాహక ఆలయాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న ఘాట్స్‌ను విస్తరించడంతో పాటు- రోడ్లు, ఇతర సౌకర్యాలను శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పుష్కర స్నానాలు ఆచరించేందుకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి లోటు-పాట్లు- లేకుండా తగిన సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. అయితే, 2027లో జులై 23వ తేదీ నుంచి గోదావరి పుష్కరాలు ప్రారంభమవుతాయి. ఇప్పటి నుంచి దాదాపు 22 నెలల వ్యవధి ఉన్నందున శాశ్వతమైన మౌలిక వసతులు, అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మహారాష్ట్ర నుంచి తెలంగాణలో ప్రవేశించే గోదావరి నదికి రాష్ట్రంలో 560 కిలోమీటర్ల తీర ప్రాంతముంది. దాదాపు 74 చోట్ల పుష్కర ఘాట్లను ఏర్పాటు- చేయాల్సిన అవసరముంటుందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరం వెంట ఉన్న ధర్మపురి, కాళేశ్వరంతో పాటు- అన్ని ప్రధాన ఆలయాలను మొదటగా అభివృద్ధి చేయాలన్నారు ముఖ్యమంత్రి రేవంత్. ఇక, ప్రధాన ఆలయాల దగ్గర భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటు-ంది, ఆలయ పరిసరాల్లోని పుష్కర ఘాట్ల అభివృద్ధికి మొదటి ప్రాధాన్యంగా ఎంచుకోవాలన్నారు. ఆలయ అభివృద్ధితో పాటు- అక్కడ శాశ్వత పుష్కర ఘాట్ల నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. అలాగే, రెండో ప్రాధాన్యంగా పుష్కర స్నానాలకు వీలుగా ఉండే గోదావరి తీర ప్రాంతాలను అభివృద్ధి చేయాలి.. ఒకే రోజు రెండు లక్షల మంది భక్తులు పుష్కర ఘాట్లకు తరలివచ్చినా ఇబ్బంది లేకుండా రోడ్లు, రహదారుల నిర్మాణంతో పాటు- వాహనాల పార్కింగ్, తాగు నీరుతో పాటు- భక్తులకు అవసరమైన వసతులన్నీ ఉండేలా ఎ÷-లాన్ చేసుకోవాలన్నారు. అలాగే, మహా కుంభమేళాతో పాటు- గతంలో వివిధ రాష్ట్రాల్లో పుష్కరాలు, ఆలయాల అభివృద్ధి, భక్తులకు అవసరమైన సౌకర్యాల రూపకల్పనలో అనుభవమున్న కన్సల్టెన్సీలను నియమించుకోవాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలంతో పాటు- గోదావరి తీరం వెంట ఉన్న అన్ని ఆలయాలన్నింటినీ సందర్శించి విడివిడిగా ప్రాజెక్టు రిపోర్టులు సిద్ధం చేయాలన్నారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఆలయాల అభివృద్ధికి డిజైన్లు రూపొందించాలన్నారు. ఇక, పుష్కరాల ఏర్పాట్లకు కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. స్వచ్ఛ భారత్, జల్ జీవన్ మిషన్ తో పాటు- అందుబాటులో ఉన్న కేంద్ర పథకాలన్నింటితో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. వాటికి అవసరమైన అనుమతులు తీసుకోవాలన్నారు. దక్షిణ భారత కుంభమేళాకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని కేంద్రం నుంచి స్పెషల్ ప్యాకేజీ కోరేందుకు వీలుగా ఈ పనుల జాబితాను సిద్ధం చేయాలని చెప్పారు. పుష్కరాల నిర్వహణకు ముందస్తు ఏర్పాట్లలో పర్యాటక శాఖ, నీటి పారుదల శాఖ, దేవాదాయ శాఖ సమన్వయంతో పని చేయాలని రేవంత్ రెడ్డి అన్నారు.

# సర్కారా? సర్కసా?

(మొదటి పేజీ తరువాయి)
ప్రభుత్వాన్ని నడుపుతున్నారా? లేక సర్కస్ నడుపుతున్నారా? అని ఆయన ఘాటుగా ప్రశ్నించారు. యాకుత్‌పురాలో జరిగిన ఘటనలో అదృష్టవశాత్తూ పాప ప్రాణాలతో బయటపడిందని, లేదంటే ఆ కుటుంబానికి తీరని శోకం మిగిలేదని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన తర్వాత తప్పును సరిదిద్దుకోవాల్సిన ప్రభుత్వ శాఖలు, ఒకరిపై ఒకరు నిందలు వేసుకోవడం దారుణమని అన్నారు. జీహెచ్‌ఎంసీ వారు ఇది హైడ్రా తప్పంటే, వారు అది జలమండలి పొరపాటని చేతులు దులుపుకున్నారని తెలిపారు. అసలు తమకు సంబంధమే లేదని జలమండలి ప్రకటించిందని ఆయన పేర్కొన్నారు.
మున్సిపల్ శాఖలోని మూడు కీలక విభాగాల మధ్య సమన్వయం పూర్తిగా కొరవడిందని కేటీఆర్ ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి కేవలం కాసుల వేటపైనే దృష్టి పెట్టారని, పరిపాలనను గాలికొదిలేశారని విమర్శించారు. శాఖల మధ్య సమన్వయ లోపం వల్ల నగర ప్రజలు ప్రత్యక్ష నరకాన్ని చూస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు

# బీఆర్‌ఎస్‌లోనే ఉన్నాం

(మొదటి పేజీ తరువాయి)
వారి వాదనలపై పార్టీ అభిప్రాయాన్ని మూడు రోజుల్లోగా తెలపాలని సూచిస్తూ లేఖ రాయడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.
వివరాల్లోకి వెళితే, కారు గుర్తుపై గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు అధికార కాంగ్రెస్ పార్టీకి దగ్గరైన సంగతి తెలిసిందే. వారిపై అనర్హత వేటు వేయాలని కోరుతూ బీఆర్‌ఎస్ పార్టీ స్పీకర్‌కు ఫిర్యాదు చేసింది. ఈ క్రమంలో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు స్పీకర్ గడ్డం ప్రసాద్ ఆ పది మంది ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేశారు. ఇటీవల స్పీకర్‌ను కలిసిన సదరు ఎమ్మెల్యేలు తమపై వచ్చిన ఆరోపణలపై లిఖితపూర్వకంగా వివరణ సమర్పించారు.
ఆ వివరణలో తాము బీఆర్‌ఎస్ పార్టీని వీడలేదని, ఇప్పటికీ అదే పార్టీలో కొనసాగుతున్నామని స్పష్టం చేశారు. కేవలం నియోజకవర్గ అభివృద్ధి పనుల గురించి చర్చించేందుకే ముఖ్యమంత్రిని కలిశామని తెలిపారు. తాము పార్టీ మారినట్లుగా తప్పుడు ప్రచారం చేసేందుకు తమ ఫొటోలను మార్ఫింగ్ చేశారని వారు తమ వివరణలో పేర్కొన్నారు.
ఎమ్మెల్యేల నుంచి ఈ అనూహ్యమైన వివరణ రావడంతో, స్పీకర్ కార్యాలయం తదుపరి చర్యలకు ఉపక్రమించింది. వారు చెప్పిన విషయాలపై బీఆర్‌ఎస్ పార్టీ అభిప్రాయం తీసుకోవాలని నిర్ణయించింది. ఈ మేరకు వారికి లేఖ రాస్తూ, ఎమ్మెల్యేల వివరణపై మీ స్పందన ఏమిటో మూడు రోజుల్లోగా తెలియజేయాలని కోరింది. దీంతో ఇప్పుడు బంతి బీఆర్‌ఎస్ కోర్టులోకి చేరింది. స్పీకర్ లేఖపై ఆ పార్టీ ఏ విధంగా స్పందించనుందనే దానిపై సర్వత్ర ఆసక్తి నెలకొంది.

# యాకుతుపురా ఘటనపై బాధ్యులపై చర్యలు

(మొదటి పేజీ తరువాయి)
జరిగిందని పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో ఘటనపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. యాకుత్‌పురా ఘటనపై రాజకీయపరంగా చేసే విమర్శలపై స్పందించను. భవిష్యత్‌లో మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకుంటాం అన్నారు. హైడ్రా వల్లే తప్పు జరిగిందని గుర్తించామని, ఘటనకు బాధ్యులైన సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. నగరంలో ఉన్న మ్యాన్‌హోల్స్‌పై ఆడిట్ చేస్తున్నాం. మూతలు సరిగాలేనివి గుర్తించి.. సంబంధిత ఏజెన్సీకి సెక్రటరీ ద్వారా రిఫర్ చేస్తాం. జీహెచ్‌ఎంసీ, వాటర్ బోర్డు, హైడ్రా మధ్య ఎలాంటి సమన్వయ లోపం లేదు. బ్లేమ్ గేమ్ కాకుండా సమన్వయంతో ముందుకెళ్లాల్సి ఉందన్నారు. మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్ ఇన్‌ఛార్జి ఈ ఘటనకు బాధ్యుడు.. అతనిపై చర్యలు తీసుకుంటాం. ఆ చుట్టుపక్కల నాలుగైదు మ్యాన్ హోల్స్ ఉన్నాయి.. అందులో ఒకటి వాటర్ బోర్డు వాళ్లు క్లీన్ చేశారు. ఘటన జరిగిన మ్యాన్ హోల్ మాత్రం హైడ్రా సిబ్బంది క్లీన్ చేశారు. మంచి చేస్తేనే మా ఖాతాలో వేసుకోవడం కాదు.. తప్పు జరిగినప్పుడు కూడా అంగీకరిస్తున్నాం. ఇతర శాఖలతో చిన్న చిన్న సమస్యలు తప్ప పెద్ద ఇబ్బందులు లేవు. జీహెచ్‌ఎంసీ పెద్ద ఆర్గనైజేషన్.. మేము ఎవరిపై పెత్తనం చెలాయించట్లేదు. మా అందరికీ బాస్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఉన్నారు. మా శాంక్షన్ అయిన బడ్జెట్‌లో 3 నెలలది మాత్రమే రిలీజ్ అయింది. హైడ్రా పోలీస్ స్టేషన్‌లో త్వరలో కేసులు నమోదు చేస్తాం.

# కాంగ్రెస్ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభ వాయిదా

**హైదరాబాద్,సెప్టెంబర్12(తెలుగు వెలుగు):** కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభ వాయిదా పడింది. ఈ నెల 15న కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ సభను నిర్వహించాలని తొలుత నిర్ణయించారు. అయితే, తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో రానున్న రెండు మూడు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో సభను వాయిదా వేస్తున్నట్లు టీపీసీసీ ప్రకటించింది. ఈ సభను తిరిగి ఎప్పుడు నిర్వహిస్తామనే విషయాన్ని త్వరలో వెల్లడిస్తామని తెలిపింది. ఈ సభకు పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా హాజరు కావాల్సి ఉంది. ఎన్నికలకు ముందు కామారెడ్డిలో కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్‌ను ప్రకటించింది. అధికారంలోకి వచ్చాక కులగణన చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం ఆర్డినెన్స్ తీసుకురానున్నట్లు తెలిపింది.

# ఆపరేషన్ సిందూర్‌పై

## 'ఏఐ' వీడియోలతో పాకిస్థాన్ దుష్ప్రచారం

**సామాజిక మాధ్యమాల ద్వారా దుష్ప్రచారం**

**భారత్‌కు నష్టం జరిగినట్లుగా ఏఐ వీడియోలు**

**ఆర్మీ చీఫ్‌లు, సైనికాధికారులు మాట్లాడినట్లుగా నకిలీ ఏఐ వీడియోలు**





**ఢిల్లీ,సెప్టెంబర్12(తెలుగు వెలుగు):** 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాకిస్థాన్ పెద్ద ఎత్తున దుష్ప్రచారం ప్రారంభించి, నేటికీ దానిని కొనసాగిస్తూనే ఉంది. భారత్‌పై విషం చిమ్మడానికి పాకిస్థాన్ తన అనుకూల సామాజిక మాధ్యమాలు ఛానళ్లను ఉపయోగించుకుంటోంది. కృత్రిమ మేధస్సు (ఏఐ) ద్వారా సృష్టించిన నకిలీ వీడియోలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోంది. భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్‌కు నష్టం వాటిల్లినట్లుగా భారత ఆర్మీ చీఫ్‌లు, సైనికాధికారులు మాట్లాడినట్లుగా నకిలీ ఏఐ వీడియోలను సృష్టించి ప్రచారం చేస్తోంది. భారత్‌పై పాకిస్థాన్ చేస్తున్న ఈ దుష్ప్రచారంపై పీఐబీ ఫ్యాక్ట్ చెక్ విభాగం స్పందించింది. ఈ నకిలీ వీడియోలు సామాన్య ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ఉన్నాయని, కాబట్టి ఎవరూ వీటిని షేర్ చేయవద్దని సూచించింది. అనుమానాస్పద కంటెంట్‌ను గుర్తిస్తే పీఐబీ ఫ్యాక్ట్ చెక్ విభాగం వాట్సాప్ నెంబర్ 8799711259కు లేదా మెయిల్ ద్వారా తెలియజేయాలని కోరింది.

# ఉపరితల ఆవర్తనంతో బంగాళాఖాతంలో అల్పపీడనం

(మొదటి పేజీ తరువాయి)
ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు కురిసే వీలుందని తెలిపింది. ఆదివారం వరకు మరికొన్ని జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు పడే అవకాశముందని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఇవాళ ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసింది. శనివారం నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. వర్షాల ప్రభావంతో గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే వీలుందని తెలిపింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో వర్షాలు దంచి కొడుతున్నాయి. భారీ వర్షాలకు వాగులు ఉధృతంగా ప్రవహిస్తు న్నాయి. దీంతో మానేరు వాగుకు ఇంతకింతకూ పెరుగుతూ భయంకరంగా ప్రవహిస్తోంది. శుక్రవారం ఉదయం ఇసుక కోసం వెళ్లిన ట్రాక్టర్లు మానేరు వరదలో చిక్కుకున్నాయి. ఎనిమిది ట్రాక్టర్లు వరదల్లో చిక్కుకోవడంతో భయాందోళన పరిస్థితులు నెలకొన్నాయి. భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం గర్మిల్లపల్లి- ఒడేడ్ గ్రామాల మధ్య గల మానేరు వాగులోకి ఇసుకకోసం వెళ్లిన 8 ట్రాక్టర్లు వరదలో చిక్కుకున్నాయి. మొదట అంతగా వరద లేకపోవడంతో ఇసుకను తవ్వుతూ ఉన్నారు. ఉన్నట్లుండి ఒక్కసారిగా నీటి ప్రవాహం పెరగటంతో ట్రాక్టర్లను అక్కడే వదిలేసి డ్రైవర్లు, కూలీలు వెంటనే బయటకు పరుగెత్తారు. ప్రవాహం పెరుగుతుండటంతో పరిస్థితి భయంకరంగా తయారైంది. వరద ఉధృతికి ట్రాక్టర్లు ఒరిగి పోయిన దృశ్యాలు ఆంతోళన కలిగిస్తున్నాయి. అయితే ఎలాంటి ప్రాణ నష్టం లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు పోలీసులు. వెంటనే అక్కడికి చేరుకుని సిబ్బందితో కలిసి సహాయక చర్యలు స్థానిక పోలీసులు చేపట్టారు. ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద పోటెత్తడంతో ఉస్మాన్ సాగర్ జలాశయం నిండుకుండలా మారింది. దీంతో జలమండలి అధికారులు గండిపేట జలాశయం ఆరు గేట్లను నాలుగు అడుగుల మేర పైకి ఎత్తి 2652 క్యూసెక్కుల వరద నీటిని దిగువనున్న మూసీలోకి విడుదల చేస్తున్నారు. మరోవైపు గేట్లు- ఎత్తడంతో మూసీలో వరద ఉధ్ధృతి మరింత పెరిగింది. నార్సింగి, మంచిరేవుల మధ్య ఉన్న కల్వర్టు పైనుంచి ఈ వరద నీరు ప్రవహించడంతో అధికారులు ఇరువైపులా రాకపోకలను నిలిపివేశారు. మూసీలో వరద ప్రవాహం అధికంగా ఉండటంతో మున్సిపల్, రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులు లోతట్టు- ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసినట్లు తెలిపారు. కరీంనగర్ జిల్లా సైదాపూర్ పరిధిలో గురువారం రాత్రి భారీ వర్షం కురిసింది. న్యాళ చెరువు, ఆకునూరు ఊర చెరువు సహా పలు కుంటలు వరదనీటితో నిండిపోయాయి. దీంతో పలు గ్రామాల్లో పంటపొలాలు నీటమునిగాయి. సోమారంలో ఆదర్శ పాఠశాల పరిసరాలు జలమయమయ్యాయి. అక్కడి వసతి గృహం చుట్టూ మోకాలి లోతు నీరు చేరింది. దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. మండలంలోని బొమ్మకల్ వద్ద కల్వర్టుపై వరద ఉధ్ధృతి అధికంగా
ఉండడంతో రాకపోకలు నిలిచిపోయాయి. వెనుకేపల్లి తుమ్మలచెరువు మత్తడి పడుతుండడంతో అటు-వైపు రైతులు పంట పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటు-న్నారు. మరో మూడు రోజుల పాటు- భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ వెల్లడించడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైదాపూర్ తహశీల్దార్ శ్రీనివాస్, ఎస్సై తిరుపతి కోరారు. అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దన్నారు. రైతులు పంట పొలాలకు వెళ్లే విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గురువారం రాత్రి సైదాపూర్‌లో 102 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు- అధికారులు తెలిపారు. రంగారెడ్డి జిల్లాలో కురిసిన భారీ వర్షానికి వాగులు, కుంటలు పొంగి ప్రవహిస్తున్నాయి.

## పేదల జీవితాలు సుఖంగా ఉండేందుకు నిరంతరం కృషి

**- ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** పేదల జీవితాలు సుఖంగా ఉండేందుకు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ నిరంతరం కృషి చేస్తానని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. శుక్రవారం చంద్రుగొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు, అలాగే షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి చెక్కులను ఆయన లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు. ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన సమయంలో ప్రతి ఒక్కరికీ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల కోసం అర్హులైన ప్రతి కుటుంబానికి సహాయం చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేదల జీవితాలు సుఖంగా ఉండేలా మరిన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు తీసుకొస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సంధ్యారాణి, ఎంపిడిఓ అశోక్ ముఖ్యనాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు అన్ని చట్టలపైనా అవగాహనా ఉండాలి: జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానిచంద్ర




**సంగారెడ్డి జిల్లా సెప్టెంబర్ 12 తెలుగు వెలుగు ప్రతినిధి:** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి. భవానిచంద్ర ఆదేశాల ప్రకారం ఈ రోజు శిశు గృహ ,సఖి నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య తనికి నిర్వహించటం జరిగినది.ఈ తనికి లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య మాట్లాడుతూ పిల్లలకు అన్ని చట్టలపైనా అవగాహనా ఉండాలి అన్నారు. అందరు క్రమశిక్షణగా ఉండాలి అన్నారు. పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు అదేవిదంగా వారి యొక్క బాగోగులను కూడా చూడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి అని తేలిపారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించండి అన్నారు.మంచి చదువులు చదివి ఉన్నత ఎదుగుదల ఎదగాలని అన్నారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులు న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించగలరు.

## బస్సుల కోసం ప్రయాణికుల ఎదురుచూపు

**ములుగు:** ములుగు టు ఏటూరునాగారం వెళ్లే బస్సుల కోసం ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.సాయంత్రం 6 గంటల తర్వాత కేవలం రెండు బస్సులు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. దాదాపు 100 కిలోమీటర్ల ఈ మార్గంలో అనేక గ్రామాలు ఉండటంతో ప్రయాణికులు అదనపు బస్సులు నడపాలని ఆర్టీసీని కోరుతున్నారు.



## ఏక్ పేడ్ మా కే నామ్ కార్యక్రమం

**● మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా**




**తెలుగు వెలుగు సెప్టెంబర్ 12,**తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఏక్ పేడ్ మా కే నామ్ కార్యక్రమం,షాబాద్ మండలంలోని ప్రాథమిక పాఠశాల మన్మర్రి లో ఈరోజు నిర్వహించి,పాఠశాల విద్యార్థుల తల్లులచే అమ్మ పేరుతో ఒక మొక్క నాటుత అని విద్యార్థులు వారి అమ్మతో కలిసి పాఠశాలలో మొక్కలు నాటి వాటికి వారి తల్లి పేరు పెట్టడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మర్పల్లి అశోక్ మాట్లాడుతూ... ప్రపంచీకరణ,నాగరికరణ, పారిశ్రా మికరణ పేరుతో పట్టణాల విస్తరణ,పారిశ్రామిక వాడల పెరుగుదలతో అడవుల విస్తీర్ణం రోజు రోజుకి గణనీయంగా తగ్గుతూ వస్తుందనీ, వాహనాల ద్వారా,మరియు పారిశ్రామిక వాడల ద్వారా విడుదలయ్యే కార్బన్ డయాక్సైడ్ తో కూడిన పొగ వాయువులు గాలి కాలుష్యాన్ని పెంచడంతో మనం అనేక రకాల రోగాల బారిన పడవలసిన పరిస్థితి ఏర్పడిందనీ,మానవ అవసరాల కోసం చెట్లను నరికి వేయడంతో వర్షాలు తగ్గి వ్యవసాయ రంగం నుండి వచ్చే ఆహార ధాన్యాల ఉత్పత్తి ఘనంగా తగ్గిపోవడం జరిగిందనీ తెలియజేసి,మానవ మనుగడ మరి కొన్నాళ్ళు కొనసాగాలంటే మనం మొక్కలు నాటవలసిన ఆవశ్యకత ఏర్పడిందని,మొక్కలు నాటడం వలన గ్లోబల్ వార్మింగ్ తగ్గి వాతావరణం బాగుంటుందని,తద్వారా వర్షాలు బాగా కురుస్తాయని,వర్షాలు ఎక్కువగా కురవడంతో భూగర్భ జలాలు పెరిగి తాగునీటి,సాగునీటి కొరత తగ్గుతుందని,కాబట్టి విద్యార్థులు చిన్నతనం నుంచి మొక్కలు నాటడం అలవాటు చేసుకోవాలని, తల్లిదండ్రులు ఇంటి పరిసరాలలోనీ ఖాళీ స్థలాలలో మొక్కలు నాటి తల్లి లాంటి భూమాతను కాపాడుకొని పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు వెంకటమ్మ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు లక్ష్మి,శిరీష,చైతన్య,శ్యామలమ్మ,రవి,నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోహిర్, స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ భవనంలో త్వరలో కోర్సులు

**యువత, మహిళలకు ఉపాధి అవకాశాలు: కలెక్టర్ పి. ప్రావిణ్య**





**సంగారెడ్డి జిల్లా సెప్టెంబర్ 12 తెలుగు వెలుగు ప్రతినిధి:** కలెక్టర్. ప్రావిణ్యఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, NITHAM డైరెక్టర్ వెంకటరమణ లు కలిసి శుక్రవారం స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ (SIHM), కోహిర్ భవనాన్ని సందర్శించారు. గత రెండు సంవత్సరాలుగా వినియోగంలో లేని ఈ భవనాన్ని పరిశీలించిన అనంతరం, కలెక్టర్ తక్షణమే వారం రోజుల్లో శుభ్రపరచి వినియోగంలోకి తేవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ– త్రాగునీరు, విద్యుత్, శుభ్రత వంటి మౌలికసదుపాయాలను ఏర్పాటు చేసి భవనాన్ని విద్యా, శిక్షణా కేంద్రంగా మార్చాలని సూచించారు. భవనాన్ని వినియోగంలోకి తెచ్చి, స్కిల్ డెవలప్మెంట్ లో , హాస్పిటల్ మేనేజ్మెంట్, హోటల్ మేనేజ్మెంట్, ప్రోగ్రాంలు ప్రారంభించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. త్వరలోనే ఓరియంటేషన్ ప్రోగ్రాంలు కూడా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. పూర్తి కాలం కోర్సులు కాకుండా, సర్టిఫికేషన్ , షార్ట్టర్మ్ కోర్సులు ప్రారంభించడం ద్వారా యువతకు తక్షణ ఉపాధి అవకాశాలు కల్పించవచ్చన్నారు. ఈ భవనంలో హోటల్ మేనేజ్మెంట్, హాస్పిటల్ మేనేజ్మెంట్ వంటి కోర్సులు ప్రారంభించి, యువతకు ఉపాధి అవకాశాలుకల్పించాలన్నారు.ఇందిరా మహిళా శక్తి సంఘాలకు, హోటల్ మేనేజ్మెంట్ కోర్సులు ,బేకరీ ఐటమ్ తయారీ శిక్షణ అందే విధంగా ప్రోగ్రాంలు ప్రారంభించాలన్నారు. మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు లభించేలా ప్రత్యేక శిక్షణతరగతులురూపొందించాలనిసూచించారు.ఈసందర్భనలో NITHAM డైరెక్టర్ వెంకటరమణ,ఈ డిఎస్సి కార్పోరేషన్ రామాచారి , జిల్లా ఉపాదికలనాధికారి అనిల్, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ తుల్జా నాయక్ జహీరాబాద్ ఆర్ డి ఓ దేవుజా,రెవెన్యూ అధికారులు ,పంచాయతీరాజ్ అధికారులు ,తదితరులు పాల్గొన్నారు .

## ఆశ్రమాల్లో పనిచేసే కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** గిరిజన ఆశ్రమ పాఠశాలలో హాస్టల్స్ లో పనిచేస్తున్న డ్కెలీ వేజ్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని పెండిరగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ కార్మికులు నిరవధిక సమ్మె చేపట్టారు. మండల పరిధిలోని సున్నంబట్టి ఆశ్రమ పాఠశాలలో నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న డ్కెలీవేజ్ కార్మికులకు టిపిటిఎఫ్ మద్దతు తెలిపింది. శుక్రవారం సమ్మె చేస్తున్న కార్మికులను పరామర్శించి ప్రభుత్వం వారి న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించి వారికి తగ్గించిన జీతాలను వెంటనే పెంచాలని కోరారు. దినసరి కార్మికులకు పాత పద్ధతుల్లోనే జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలని, గత సమ్మె కాలపు వేతనాలు చెల్లించాలని కోరారు.

## నియోజకవర్గాల పరిశీలకులు అద్దంకికి చంటి శుభాకాంక్షలు



**తెలుగు -వెలుగు, తూ గో జిల్లా బ్యూరో (అనపర్తి,పెదపూడి)** :పార్టీ కోసం సేవలందించిన వైసిపి నేత అద్దంకి ముక్తేశ్వరరావు కు తూర్పుగోదావరి జిల్లా పార్లమెంటు పరిధిలోని గోపాలపురం, రాజమహేంద్రవరం సిటీ అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకునిగా పార్టీ అధిష్టానం నియమించడం అభినందనీయమని అనపర్తి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు సాంబత్తుల చంటి అన్నారు. శుక్రవారం పెదపూడి లో ముక్తేశ్వరరావు కు శాలువా కప్పి, పూలమాల వేసి చంటి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చంటి మాట్లాడుతూ పార్టీ సీనియర్ నేత ముక్తేశ్వరరావు కు అనపర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆశీస్సులతో పార్టీ అధినేత , మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అద్దంకి ముక్తేశ్వర రావు ను నియమించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పేపకాయల వెంకటరమణ, సర్పంచ్ కె.వి.వి.వి సత్యనారాయణ, వైసీపీ నేతలు బుజ్జి, బేబీ లక్ష్మణరావు, పి శ్రీను, చైతన్య ఉన్నారు.


## బసవేశ్వర మందిరం అధ్యక్షులు గదిగారాజు నేతృత్వంలో పత్రి,పూలు పాతాళ గంగ లోభక్తిశ్రద్ధలతో నిమజ్జనం శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామికి అభిషేకాలు




**సదాశివపేట సెప్టెంబర్ 12 తెలుగు వెలుగు ప్రతినిధి:** సదాశివపేటలోని బసవేశ్వర మందిరంలో శ్రావణ మాసంలో రోజు నందీశ్వరునికి ( బసవన్న) ,అమ్మ వారి పూజలు మరియు విగ్నేశ్వరుని కి సమర్పించిన పూలు పత్రిని గత 40 సంవత్సరాలుగా ఆన వాయితీగా వస్తున్న పరంపరను, ఈసారి 41 వ సారీ కూడా అధ్యక్షులు శ్రీ గదిగా రాజు నేతృత్వంలో పత్రి,పూలు పాతాళ గంగ లో భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేసిన తర్వాత , శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి కి అభిషేకాలు నిర్వహించారు, అధ్యక్షులు గందిగారాజు మాట్లాడుతూ శ్రావణ మాసంలో రోజు అభిషేకాలు మరియు పూజలు నిర్వహించిన భక్తులందరికీ, సమాజ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు

## పాత డార్మిటరీ బ్లాక్ కూలిన భవన ప్రాంగణంలో కొనసాగుతున్న చర్యలు

**● జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్ కలిసి పాఠశాలను సందర్శించారు.**




**సంగారెడ్డి జిల్లా సెప్టెంబర్ 12 తెలుగు వెలుగు ప్రతినిధి:** మునిపల్లిమండలం ,లింగంపల్లి లోనితెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ గురుకుల పాఠశాల,కళాశాలకూలిన భవన ప్రాంగణంలో కొనసాగుతున్న చర్యల వివరాలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఎస్‌డిఆర్ఎఫ్ బృందం చేపట్టిన సహాయక కార్యక్రమాలపై సమీక్ష జరిపి, శిధిలాలను తొలగించే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. విద్యార్థుల భద్రతకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.విద్యార్థుల భద్రతకు ఎలాంటి ప్రమాదం లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు .గురుకుల పాఠశాలకు నూతన హాస్టల్ భవనం నిర్మాణ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ (EE EWIDCO) అధికారులను ఆదేశించారు. విద్యార్థుల భద్రత కోసం పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు .విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్, గురుకుల పాఠశాల ప్రిన్ పాల్ లకు ఆదేశించారు . విద్యార్థుల తాత్కాలిక వసతికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా, అందుబాటులో ఉన్న తరగతి గదులు , హాస్టల్ గదుల్లో వసతి ఏర్పాటు చేసినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో ఈ డి ఎస్సి కార్పోరేషన్ రామాచారి , జహీరాబాద్ ఆర్ డి ఓ దేవుజా,రెవెన్యూ అధికారులు ,పంచాయతీరాజ్ అధికారులు , గురుకుల పాఠశాల అధికారులు పాల్గొన్నారు .



## త్రిబుల్ ఆర్‌లో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయండి: ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సంగారెడ్డి సెప్టెంబర్ 12 తెలుగు వెలుగు ప్రతినిధి:** త్రిబుల్ ఆర్ రోడ్డులో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ను కోరారు.... శుక్రవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలోని కలెక్టర్ ప్రావిణ్యకు కొండాపూర్ రైతులతో కలిసి వినతి పత్రం అందజేశారు.కొండాపూర్ మండలంలోని గిర్మాపూర్, అలియాబాద్, మారేపల్లి, మాచేపల్లి, గంగారం శివన్న గూడెం, రాంపూర్ తండా గ్రామ పరిధిలో నీరు పెద రైతులు కోపోతున్న భూములపై జీవనంకొనసాగిస్తున్నారు...పట్టా భూములు ఆర్.ఆర్.ఆర్ రోడ్డు మరమ్మతులో కోల్పోకుండా నీరు పెద రైతులను కాపాడాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తెలిపారుఆర్ఆర్ఆర్ లో పట్టా భూములు కోల్పోవడం తో మండలంలోని నీరు పెద రైతులు రోడ్డున పడతారని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కలెక్టర్ కు వివరించారు.. రైతుల మంచి కోరే ప్రభుత్వం, రైతులను రోడ్డునా పడేసి ఆర్ ఆర్ ఆర్ ఏర్పాటు చేయడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు... రైతులను సంతృప్తి చేసే విదంగా ఆర్ ఆర్ ఆర్ విధానాలు ఉండాలని ఎమ్మెల్యే సూచించారు.ఆర్ఆర్ఆర్ లో భూములు కోల్పోతే జీవింతచడం భారంగా ఉందని భూములు కోల్పోతున్న రైతుల గురించి ఆలోచించాలని కోరారు. కొండాపూర్ మండల పరిధిలో త్రిబుల్ ఆర్‌లో కోల్పోతున్న భూములను అలైన్మెంట్ చేంజ్ చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య కు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కోరారుకార్యక్రమంలో మాజీ CDC చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాణిక్ ప్రభూ ,రుక్మోదిన్, గోవర్ధన్ రెడ్డి, వినోద్, రాజు, ఆంజనేయులు, ప్రేమ నందం, సత్య నందం ప్రకాష్, అంజి రెడ్డి, జయేందర్ , నర్సింలు, మహేష్, పరమేశ్వర తదితరులు ఉన్నారు ...

## రూ.43లక్షల విలువైన గంజాయి పట్టివేత





**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** దమ్మపేట మండలం పట్వారి గూడెం గ్రామ శివారులోని దమ్మపేట పోలీసులు రూ.43లక్షల గంజాయి పట్టుకున్నారు. వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో అంతరాష్ట్ర గంజాయి ముఠా సభ్యులు పోలీసులకు పట్టు పడ్డారు. టయోటా ఇన్నోవా కారులో నకిలీ నెంబర్ ప్లేట్ అమర్చుకొని గంజాయి రవాణా చేస్తూ వెళ్లిన ముఠాను పోలీసులు చాకచక్యంగా ఆపి తనిఖీ చేయగా వాహనంలో నాలుగు బస్తాలతో నింపిన 40 ప్యాకెట్లు గంజాయి లభ్యం కాగా మొత్తం 85 కిలోల గంజాయి స్వాధీనం అయింది. రూ. 43 లక్షలు గా అంచనా వేసినట్లు పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో ఒకరు కేంద్ర సాయుధ పోలీస్ దళాల్లో కానిస్టేబుల్ గా పనిచేస్తూ ప్రస్తుతం చెన్నై ఎన్ డి ఆర్ ఎఫ్ బెటాలియన్ లో డిప్యూటేషన్ లో ఉన్నట్లు గుర్తించారు. ఆయనే గంజాయి రవాణాకు ట్రాన్స్పోర్టర్‌గా వ్యవహరిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మిగతా నలుగురు తమిళనాడుకు చెందినవారుగా గుర్తించారు. ఈ ముఠాకు చెందిన మరో ముగ్గురు పరారీలో ఉన్నారని వారిలో ఒడిస్సా, రాజమండ్రి, తమిళనాడు కు చెందిన వారు ఉన్నారని వెల్లడిరచారు. వారిని పట్టుకునేందుకు గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. త్వరలోనే వారిని పట్టుకుంటామని పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ నాగరాజు, ఎస్ఐ సాయి కిషోర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల సిబ్బందికి వేతనాన్ని అందించిన శ్రీరంగం ఫౌండేషన్....




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్ పల్లి నియోజకవర్గంలోని కేపీహెచ్‌బీ కాలనీ రోడ్ నం.2, వివేకానగర్ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మీనాకుమారి, సృజనల అభ్యర్థన మేరకు ఉపాధ్యాయులకు వేతనం ఇవ్వమని శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగంని కోరగా అందుకు శ్రీరంగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2025%-%2026 విద్యా సంవత్సరం మొత్తం ప్రతి నెల వేతనాన్నిఇస్తామని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఆగష్టు నెల వేతనాన్ని12 వేల రూపాయలు చొప్పున ముగ్గురు ఉపాధ్యాయులకు చెక్కుల రూపంలో మాదాపూర్ లోని కార్యాలయంలో శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్మన్ ఇందుమతి శ్రీరంగం చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగం ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కూకట్పల్లి డివిజన్లో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్పల్లి డివిజన్ లో పలు అభివృద్ధి శంకుస్థాపన కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం శాసన సభ్యులు, పి ఏ సి చైర్మన్ అరికేపూడి గాంధీతో కలిసి డివిజన్ సీనియర్ నాయకులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి పాపిరెడ్డి నగర్ ఆస్బెస్టాస్ కాలనీ మధ్య గల పార్కును అరెకేపూడి గాంధీని, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణని త్వరిత గతిన ప్రారంభం చేయగలరని,లేని పక్షంలో అక్కడ రోజు రోజుకు అసాంఘిక శక్తులు మితిమీరిపోతున్నారని కోరారు.అదే విధంగా ఆ పార్కులో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యం మరింత మెరుగు పరిచే విధంగా సహాయ సహకారాలు అందించగలరని కోరారు.దానికి స్పందించిన ఇరువురు ప్రతినిధులు వెంటనే అధికారి ఈ ఈ గోవర్ధన్ ని వారం పది రోజుల్లో పార్కును ప్రారంభించేలా ఏర్పాట్లు చేయాలని, ఓపెన్ జిమ్ కు సంబంధించిన ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేసేలా ఏర్పాటు చేయాలని అధికారిని కోరారు. కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు సదరు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## శంకర్పల్లి మండలం హుస్సేన్పూర్ గ్రామ శివారులో దారి దోపిడి

**తెలుగు వెలుగు సెప్టెంబర్ 12:** ఈ రోజు ఉదయం హైదరాబాద్ కు చెందిన రాకేష్ అగర్వాల్ తన వ్యాపార లావాదేవీలకు సంబంధించిన 40 లక్షల రూపాయలను వికారాబాద్ వెళ్లి తన యొక్క కస్టమర్ దగ్గర నుంచి తీసుకుని రావాల్సిందిగా రాకేష్ అగర్వాల్ వద్ద పనిచేసే ఇద్దరు వ్యక్తులను మధ్యాహ్నం సుమారు 12:30... 1:00 సమయంలో వికారాబాద్ నుంచి 40లక్ష డబ్బులు తీసుకొని రావాసిందిగా సాయిబాబా, మణి వ్యక్తులను పంపారు.వారు డబ్బులను తీసుకొని కారులో నగరానికి తిరుగు ప్రయాణమయ్యారు. అయితే మధ్యాహ్నం సుమారు ఒకటిన్నర గంటల ప్రాంతంలో శంకరపల్లి మండలం పరిధిలోని హుస్సేన్పూర్ గ్రామ శివారు వారిని వెనకనుంచి అనుసరిస్తూ నలుగురు గుర్తు వ్యక్తులు .. షిఫ్ట్ డిజైర్ వాహనంలో వెంబడించి హుస్సేన్ పూర్ గ్రామ శివారులో నిర్మానుష్యమైన ప్రాంతంలో వాహనాన్ని అడ్డగించి, ముగ్గురు వ్యక్తులు మొహాలు మాస్క్ ధరించి బాధితుల కార్ వద్దకు వచ్చి డ్రైవర్ కళ్ళలో కారం చెల్లి వెనుక సీటులో కూర్చున్న సాయిబాబా అనే వ్యక్తి ని అద్దం పగలగొట్టి రాయితో దాడి చేసినాడు.. అతనిని గాయపరిచి డ్రైవర్ను కూడా గాయపరిచి 40 లక్షల రూపాయలు గల బ్యాగును రాబరీ చేసి తీసుకెళ్లారు. అయితే అలా పారిపోతున్న క్రమంలో నాలుగు కిలో మీటర్లు దాటిన తర్వాత కొత్తపల్లి గ్రామ శివారులో నేరస్తుల కారు అదుపుతప్పి పక్కనే ఉన్న కల్వర్టుకు ఢీ కొట్టి బోల్తా పడింది. వెంటనే నేరస్థులు కారులో నుంచి బయటకు వచ్చి కారును అక్కడే వదిలి డబ్బు తీసుకొని పారిపోయారు. కారు బోల్తా పడిన శబ్దం రావడంతో చుట్టుపక్కల ఇళ్లలో ఉన్న ప్రజలు సంఘటనా స్థలంలో గుమిగూడారు. దీనితో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శంకర్పల్లి పోలీసులు నార్సింగ్ ఏసిపి రమణ గౌడ్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. విచారణ లో భాగంగా క్లూస్ టైమ్ ఫింగర్ ప్రింట్స్ మరియు డాగ్స్ స్క్వార్ సహాయంతో సాక్షాదారాలు సేకరించారు. సిసిఎస్ మరియు sot బృందాల సహాయంతో నేరస్తులను పట్టుకునేందుకు పోలీసులు 4 బృందాలను ఏర్పాటు చేసి గాలిస్తున్నారు. బోల్తా పడిన స్తాలాన్ని పరిశీలించగా దానిలో నేరస్తులకు సంబంధించిన కొన్ని వస్తువులను మరియు కొంత నగదును గుర్తించడం జరిగింది. వాటిని సీజ్ చేసి తదుపరి విచారణకు ఉపయోగించడం జరుగుతుంది. అయితే పూర్తిగా సంఘటనను పరిశీలించిన పిదప నేరస్తులు బాధితులను వికారాబాద్ నుంచి పథకం ప్రకారం వెంబడించినట్లుగా అర్థమవుతుంది. త్వరలో నేరస్తులను అదుపులోకి తీసుకొని విచారిస్తామని శంకరపల్లి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

## ఆపదలో ఉన్నవారిని రక్షించడమే ధ్యేయం



**తెలుగు -వెలుగు, తూ.గో.జిల్లా ప్రతినిధి (అనపర్తి):** తెలుగువారు ఆపదలో చిక్కుకుంటే వారిని రక్షించి తీసుకురావడమే ప్రధాన ధ్యేయంగా గతం నుండి చంద్రబాబు నాయుడు నేడు లోకేష్ పనిచేయడం జరుగుతుందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం అనపర్తి ఎమ్మెల్యే కార్యాలయంలో నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చి వాటిని అద్భుతంగా అమలు చేశామని ప్రజలకు తెలిపేందుకు కార్యక్రమం పెడితే అది అత్యంత విజయవంతంగా జరిగిందని దానిపై అసూయ వ్యక్తం చేసిన జగన్మోహన్ రెడ్డి తీరును అందరూ అసహ్యించుకుంటున్నారని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి వై నాట్ 175 అని 11 రెడ్డికి దిగిపోయారంటూ ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. ఎందుకు ఓడిపోయాము అని ఆత్మ పరిశీలన చేసుకోకుండా మూడున్నర సంవత్సరాల తర్వాత అధికారంలోకి వస్తాను మీ అందరూ అంతు చూస్తాను, కాంట్రాక్టులు, ఎగుమతులు రద్దు చేస్తా అనే బెదిరింపు ధోరణికి దిగినప్పుడు ప్రజలు మిమ్మల్ని శాశ్వతంగా దూరం పెడతారని ఎమ్మెల్యే నల్లమిల్లి అన్నారు. ఇదే వ్యవహార శైలి కొనసాగిస్తే మీ భవిష్యత్తు ముగింపు అవుతుందని అదే విధంగా ముఖ్యమంత్రి పట్ల మాట్లాడిన మాటలను తక్షణమే వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యే నల్లమిల్లి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అనపర్తి సొసైటీ చైర్మన్,మండల టిడిపి అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), మాజీ జెడ్పిటీసి కర్రి శేషారత్నం, ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు మేడపాటి సత్యన్నారాయణ రెడ్డి (అన్నవరం),మల్లిడి ఆదినారాయణ రెడ్డి, బాబురావు, మామిడిశెట్టి శ్రీను,ఒంటిమి సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజక అభివృద్ధికి తనవంతు కృషి: పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** శేరీలింగంపల్లి నియోజక అభివృద్ధికి తన వంతు కృషి చేసి మరిన్ని నిధులు వెచ్చించి అభివృద్ధి పరుస్తానని పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ లోని ఏఎస్ రాజు నగర్ కమాన్ వద్ద రూ.50 లక్షల వ్యయంతో సౌతిండియా షాపింగ్ మాల్ నుండి వివేకానందనగర్ కాలనీ మెయిన్ రోడ్ వరకు నిర్మించబడనున్న సర్వీస్ రోడ్డుకు స్థానిక శాసనసభ్యులు అరికెపూడి గాంధీ వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు తో కలిసి గారితో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలోని అన్ని డివిజన్లను అభివృద్ధి చేసేందుకు మరిన్ని నిధులు తీసుకొస్తామని స్పష్టం చేశారు. కార్పొరేటర్ రోజాదేవి మాట్లాడుతూ ప్రజల సౌకర్యం దృష్ట్యా రహదారి పనులను నాణ్యతతో పూర్తి చేసి, వీలైనంత త్వరగా ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కోరారు.





## బదిలీ పై వెళ్తున్న కలెక్టర్ ప్రశాంతికి ఎమ్మెల్యే వీడ్కోలు

**తెలుగు -వెలుగు, తూ.గో. జిల్లా ప్రతినిధి (అనపర్తి):** తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి బదిలీ కావడం జరిగింది. ఆమె స్థానంలో కీర్తి చేకూరి నియమితులయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం బదిలీపై వెళ్తున్న కలెక్టర్ పి ప్రశాంతి కి రాజమహేంద్రవరం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి బిక్కవోలు శ్రీ లక్ష్మీ గణపతి స్వామి చిత్రపటాన్ని అందజేసి వీడ్కోలు పలికారు.

## చీటింగ్‌లో కూటమి సూపర్ హిట్: మాజీ ఎమ్మెల్యే "సత్తి"




**తెలుగు -వెలుగు, తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి):** అనపర్తి నియోజకవర్గం లో అవినీతి మళ్లీ పెరగడంతో రైతులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తుందని అనపర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే,కోఆర్డినేటర్ డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి విమర్శించారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే సత్తి మాట్లాడుతూ పెదపూడి మండలం "పైన" సొసైటీలో ఎరువుల సరఫరా పేరుతో సుమారు రూ.13 లక్షలు అవకతవకలు జరిగాయని ఆరోపించారు. యూరియా రైతులకు చేరకముందే రైతులకు ఇచ్చేసినట్టుగా లెక్కల్లో చూపించారని మాజీ ఎమ్మెల్యే పేర్కొన్నారు. 13 లక్షలు రికవరీ చేసి రైతులకు అందించాలని బాధ్యులైన గ్రామ సొసైటీ అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి డిమాండ్ చేశారు.ప్రజలను మోసం చేయడం లో కూటమి ప్రభుత్వం సూపర్ హిట్ అంటూ మాజీ ఎమ్మెల్యే విమర్శించారు.

## 13న జాతీయ మెగా లోక్ అదాలత్ క్షిదారులకు ఎస్ఐ కాశీనాథ్ పిలుపు




**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి సెప్టెంబర్ 12:** జహీరాబాద్ రూలర్ ఎస్ఐ ఎం. కాశీనాథ్ మాట్లాడుతూ,ఈనెల 13న నిర్వహించ తలపెట్టిన జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రాజి పడదగిన క్రిమినల్ ,సివిల్,ఆస్తి విభజన.కుటుంబ, వైవాహిక, బ్యాంకు రికవరీ ,చెక్కు బౌన్స్, వంటి కేసుల్లో కక్షిదారులు రాజీ పడే అవకాశం ఉందని తెలిపారు .చిన్న కేసులతో సమయం డబ్బు వ ృథా చేసుకోకుండా న్యాయ వ్యవస్థ ఇచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకోవాలని. సూచించారు రాజి పడదగిన కేసులను గుర్తించి ఇరువర్గాలను పిలిపించి కౌన్సిలింగ్ ద్వారా అవగాహన కల్పించి రాజీ పడేలా చర్యలు తీసుకుంటామని రాజి కోరుకునే వారు పోలీసు అధికారులను సంప్రదించాలని ఆయన కోరారు.

# మంజీరా నీళ్ళు అదనంగా సరఫరా చేసేందుకు 200 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేయండి: జగ్గారెడ్డి

**సంగారెడ్డి సెప్టెంబర్ 12 తెలుగు వెలుగు ప్రతినిధి:** సంగారెడ్డి ప్రజలకు శుభ్రత, నాణ్యత తో కూడిన సరిపడా మంజీరా నీళ్ళు అదనంగా సరఫరా చేసేందుకు 200 కోట్లతో ప్రతిపాదనలు తయారు చేయండని మున్సిపల్, పబ్లిక్ హెల్త్ అధికారులకు సూచించిన జగ్గారెడ్డిఅదనంగా కొత్త ఫిల్టర్ బెడ్, కొత్త ఇంటెక్ వెల్ నిర్మాణం చేయాలని అధికారులకు సూచించిన జగ్గారెడ్డిహిందూ, ముస్లిం, క్రిస్టియన్ పండుగలప్పుడు ఉదయం, సాయంత్రం అదనంగా రెండు గంటల పాటు మంజీరా నీళ్ళు ఇవ్వాలిసంగారెడ్డి మున్సిపాలిటీ లో ఇప్పుడున్న ఫిల్టర్ బెడ్ కు అదనంగా మరో ఫిల్టర్ బెడ్ , ఇంటెక్ వెల్ నిర్మించాల నీ ప్రతిపాదనఅవసరమైన చోట కొత్త డిస్ట్రిబ్యూషన్ లైన్స్, ట్యాంక్ ల నిర్మాణం చేపట్టాలి

**ఇరిగేషన్అలకేశన్ అవసరం ఉందనిఅధికారుల సూచన**

హిందువులు, ముస్లిం లు, క్రిస్టియన్ ల పండుగ ల సందర్భం లో ఉదయం తో పాటు సాయంత్రం సమయం లో రెండు గంటల పాటు నీరు ఇచ్చేలా ఏర్పాట్లు ఉండాలని అధికారులకు సూచించిన జగ్గారెడ్డిసంగారెడ్డి పట్టణ శివారు గ్రామాలైన కల్పగురు, కులబ్ గురు, తాల్లపల్లి , గంజి గూడెం , ఇరుగు పల్లి, కోత్లపూర్, ఫసల్ వాది తదితర గ్రామాల వరకుత్రాగు నీటి సరఫరా ఉండేలా డిజైన్ చేయాలిరానున్న యాభై ఏళ్ల వరకు సంగారెడ్డి మున్సిపాలిటీ కి ఎలాంటి తాగునీటి ఇబ్బందులు రాకుండా ఉండేలా ప్రణాళికలు తయారు చేయాలిఇరిగేషన్, RWS అధికారులతో కలిసి




మరోసారి సమీక్ష సమావేశం నిర్వహించేందుకు నిర్ణయం ఉమ్మడి రాష్ట్రం లో సంగారెడ్డి మున్సిపాలిటీ కి ప్రత్యేకంగా మంజీరా వాటర్ స్కీమ్ తెచ్చానురాష్ట్ర విభజన తర్వాత మంజీరా వాటర్ స్కీమ్ ను నాశనం చేశారు.మంజీరా వాటర్ స్కీమ్ స్థానం లో మిషన్ భగీరథ ను తెచ్చి వాటర్ సరఫరా కు ఇబ్బందులు తెచ్చారుగతం లో ఉమ్మడి రాష్ట్రం లో మంజీరా స్కీమ్ ఇచ్చిన మాదిరిగా నీటి సరఫరా ఉండాలంటే ఏం చేయాలో చెప్పండి అంటూ అధికారులను అడిగి తెలుసుకున్న జగ్గారెడ్డిఇప్పుడున్న రెండు మోటార్లు స్థానం లో మరో రెండు కొత్త మోటార్లు కావాల నీ కోరిన అధికారులుపండుగల రోజు ఉదయం, సాయంత్రం రెండు గంటలు మంజీరా నీరు రావాలని అధికారుల ను ఆదేశించిన జగ్గారెడ్డిమిషన్ భగీరథ పై ఆధారపడకుండా సరఫరా చేయాలన్న జగ్గారెడ్డికొంత మేర మిషన్ భగీరథ పై ఆధారపడాల్సి వస్తుందని తెలిపిన అధికారులుఉమ్మడి రాష్ట్రం లో మిషన్ భగీరథ కు సంబంధం లేకుండా మంజీరా నీరు ఇచ్చినప్పుడు ఇప్పుడు ఎందుకు సాధ్యం కాదు అని అధికారులను ప్రశ్నించిన జగ్గారెడ్డికారణం ఏంటి? మంజీరా వాటర్ స్కీమ్ లో ఎందుకు అప్పుడు మార్పులు చేయాల్సి వచ్చిందని అధికారులను ఆరా తీసిన జగ్గారెడ్డిమిషన్ భగీరథ తో సంబంధం లేకుండా డైరెక్ట్ గా పాత మంజీరా వాటర్ స్కీమ్ మాదిరిగా నేరుగా సంగారెడ్డి మున్సిపాలిటీ కి మంజీరా నీళ్ళు సరఫరా చేయాలని, ఇది నా టార్గెట్ అని అధికారులకు తెలిపిన జగ్గారెడ్డిరాజం పేట ఫిల్టర్ బెడ్, ఇంటెక్వెల్ పునరుద్ధరణ కు ప్రతిపాదనలు సిద్దం చేయాలని అధికారులకు సూచనఫిల్టర్ మీడియా ను రీప్లేస్ చేసే అవసరం ఉందని తెలిపిన అధికారులు

# సమాజ నిర్మాణంలో గురువులే మార్గదర్శకులు

**• ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో మంత్రి దామోదర్ రాజనర్సింహ**










**సంగారెడ్డి జిల్లా సెప్టెంబర్ 12 తెలుగు వెలుగు ప్రతినిధి:** జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఆందోల్ మండలం ,సంగుపేట లోని లక్ష్మీదేవి గార్డెన్స్‌లో నిర్వహించిన గురుపూజోత్సవ వేడుకల్లో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ– ప్రభుత్వం విద్య , వైద్య రంగాల అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అందోల్ నియోజక వర్గాన్ని విద్య , వైజ్ఞాన కేంద్రాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు . నియోజక వర్గం లో బాలికలవిద్యాభివృద్ధి కి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు . ఇప్పటికే మహిళా పాలిటెక్నిక్ కాలేజ్ లు , నర్సింగ్ కాలేజీ లు , కేజీబీవీ లు , మోడల్ స్కూల్ లు , గురుకులాలలో మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు , సుమారు 160 ఎకరాల్లో JNTU ఎంతో ప్రతిష్టాత్మకంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు . మెరుగైన విద్య, ప్రమాణాలతో కూడిన వైద్యాన్ని ప్రజలకు అందిస్తున్నామన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహ . ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే గురుతరబాధ్యత ఉపాధ్యాయుల పై ఉందన్నారు. సమాజంలో మార్పు తేవడంలో, సమ సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర కీలకమని అన్నారు . విద్యార్థులకు శాశ్వత దిశానిర్దేశం చేసే వారు ఉపాధ్యాయులు. గురువు అనేది సమాజానికి ఆదర్శం చూపించేవ్యక్తి. మాతృదేవోభవ,పితృదేవోభవ, ఆచార్యదేవోభవ అన్న శ్లోకం ఈ సత్యాన్ని ప్రతిపాదిస్తోంది అని మంత్రి పేర్కొన్నారు. విద్య, వైద్యరంగాలు ప్రతి కుటుంబానికి మౌలిక అవసరాలని ఆయన హితవు పలికారు. విద్యార్థుల్లో నైపుణ్యం, ప్రమాణాలతో కూడిన బోధన ద్వారా మాత్రమే లక్ష్యం సాధన దిశగా నడిపించవచ్చని ఉపాధ్యాయులకు సూచించారు. పిల్లలే దేశానికి నిజమైన ఆస్తి కాబట్టి వారిని సమగ్రంగా తీర్చిదిద్దడంలో గురువుల భూమిక మరువరానిదని తెలిపారు. నియోజకవర్గంలోని ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానిస్తూ, వారి సేవలను మంత్రి ప్రశంసించారు. సమాజాన్ని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే కర్తవ్యభారంఉపాధ్యాయులదేనని గుర్తుచేస్తూ, అవార్డు అందుకున్న ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యా రంగంలో మరింత కృషి చేస్తూ, తమ వృత్తి పట్ల సమగ్ర నిబద్ధతతో ముందుకు సాగాలని కోరారు.ఈవేడుకల్లో విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు .

# కూకట్‌పల్లిలో జాయ్ అలుకాస్ రెండవ షోరూం ప్రారంభం...

**శుక్రవారం లాంఛనంగా ప్రారంభించిన పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ కార్పొరేటర్ రోజా దేవి..**

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ప్రపంచంలోని అభిమాన ఆభరణాల వ్యాపారి జోయాలుక్కాస్ శుక్రవారం కూకట్‌పల్లిలో తమ రెండవ సరికొత్త షోరూమ్‌ను ప్రారంభించింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం ఒక కన్నుల పండుగగా జరిగింది. దీనికి ప్రముఖులు, సెలబ్రిటీలు, జోయాలుక్కాస్ గ్రూప్ సీనియర్ అధికారులు హాజరయ్యారు. పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ, స్థానిక కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగరావు ముఖ్యఅతిథిగా పాల్గొని షో రూమ్ను ప్రారంభించారు. ఈ సందరరేగా, ప్రారంభ ఆఫర్ వ్యవధిలో ప్రతి కొనుగోలుపై ప్రతి కస్టమర్‌కు ఒక ఖచ్చితమైన ఉచిత బహుమతినీ అందజేశారు.ఈ కొత్త షోరూమ్ అంతర్జాతీయ ప్రమాణాల ఇంటీరియర్, విశాలమైన లేఅవుట్ మరియు వెచ్చని, కస్టమర్-ఫస్ట్ విధానంతో ఆభరణాల రిటైల్ రంగంలో ఒక కొత్త ప్రమాణాన్ని నెలకొల్పుతుందనీ నిర్వాహకులు తెలియజేశారు. వినియోగదారులు ప్రతి సందరానేకి,అభిరుచికి తగినట్లుగా రూపొందించబడిన సాంప్రదాయం నుండి సమకాలీన డిజైన్‌ల వరకు ఉన్న ఆభరణాల సేకరణల అవార్డు గెలుచుకున్న పోర్ట్‌ఫోలియోను అన్వేషించవచ్చునని తెలియజేశారు.ప్రదర్శించబడిన సేకరణలలో అనుగ్రహ టెంపుల్ జ్యువెలరీ, ప్రైడ్ డైమండ్స్, ఎలిగాంజా పోల్కీ డైమండ్స్, యువ ఎవ్రీడే జ్యువెలరీ, అపూర్వ యాంటిక్ కలెక్షన్ ,రత్న ప్రెషియస్ స్టోన్ జ్యువెలరీ ఉన్నాయ నీ అలాగే బంగారం, వజ్రాలలో సరికొత్త 2025 డిజైన్‌లు కూడా ఉన్నాయనీ ఇవి ఖచ్చితంగా ఆభరణాల ప్రేమికులను మంత్రముగ్ధులను చేస్తాయనీ నిర్వాహకులు ఆశభవం వ్యక్తం చేశారు.ప్రారంభోత్సవం సందరరేగా జోయాలుక్కాస్ గ్రూప్ చైర్మన్ డాక్టర్ జాయ్ అలుక్కాస్ మాట్లాడుతూ కూకట్‌పల్లిలో మా రెండవ షోరూమ్‌ను ప్రారంభించడం ప్రపంచ స్థాయి ఆభరణాలు, కస్టమర్ సేవ యొక్క మా వారసత్వాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడం మాకు గర్వంగా ఉందనీ పేర్కొన్నారు. ప్రతి కొత్త ప్రారంభోత్సవం ప్రపంచాన్ని అలంకరించే మా దృష్టిని బలోపేతం చేస్తుందనీ మా నమ్మకమైన కస్టమర్‌ల విశ్వాసం ప్రేమను ప్రతిబింబిస్తుంది అన్నారు. జోయాలుక్కాస్ యొక్క అసమానమైన శోభను అనుభవించడానికి షోరూమ్‌ను సందర్శించమని మేము అందరినీ ఆహ్వానిస్తున్నామనీ అన్నారు. జోయాలుక్కాస్ కూకట్‌పల్లి షోరూమ్ ఇప్పుడు సాధారణ ప్రజల కోసం తెరవబడిందనీ వినియోగదారులు వారి అత్యుత్తమ సేకరణలను అన్వేషించడానికి ఒక అసాధారణమైన షాపింగ్ ప్రయాణాన్ని ఆస్వాదించడానికి స్వాగతం పలుకుతోంద నీ నిర్వాహకులు ఆహ్వానించారు.




# పోక్సో అత్యాచార కేసులలో భాదిత మహిళలకు జిల్లా భరోసా కేంద్రం చేయూత..

**భాదిత పిల్లలు, మహిళలకు వివిధ రకాల వృత్త విద్యా కోర్సులు, అర్హత బట్టి ఉద్యోగ అవకాశాలు..**

**ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆద్వర్యంలో భాదిత మహిళల నుండి ధరఖాస్తుల స్వీకరణ**

**భరోసా కేంద్రం పనితీరును పరిశీలించిన తెలంగాణ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేషన్ (టిటా) ప్రతినిధులు..**

**ఉమెన్ సేఫ్టీ వింగ్ అదనపు డిజిపి చారుసిన్హా ఐపిఎస్**






**సంగారెడ్డి జిల్లా సెప్టెంబర్ 12 తెలుగు వెలుగు ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా భరోసా కేంద్రాన్ని సందర్శించిన ఉమెన్ సేఫ్టీ వింగ్ ప్రత్యేక బృందం పోక్సో అత్యాచార కేసులలో భాదిత పిల్లలు, మహిళలకు వారి తల్లిదండ్రులకు చేయూతను అందించడానికి వారికి వృత్తి విద్యా కోర్సులు, అర్హతను బట్టి ఉద్యోగ అవకాశాలను కల్పించడానికి దరఖాస్తులను స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఉమెన్ సేఫ్టీ వింగ్ డిఎస్పీ సర్దార్ సింగ్ మాట్లాడుతూ.. భాదితులు నుండి ధరఖాస్తులను స్వీకరించి, వారి విజ్ఞప్తి మేరకు స్కిల్ నైపుణ్యాభివృద్ధి ట్రైనింగ్ ఇప్పించడంతో పాటు విద్యా అర్హతను బట్టి ఉద్యోగ అవకాశాలను కల్పించడం జరుగుతుందన్నారు.అనంతరం తెలంగాణ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేషన్ (టిటా) ప్రతినిధులకు భరోసా కేంద్రం పనితీరును, భాదిత మహిళలకు అందిస్తున్న మెడికల్, లీగల్ సేవలు, తక్షణ పరిహారం వంటి వివరాలను గురించి భరోసా ప్రోగ్రామ్ మేనేజర్ రేంజి జోసెఫ్ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేషన్ (టిటా) ప్రతినిధులు, ఉమెన్ సేఫ్టీ వింగ్ డిఎస్పీ సర్దార్ సింగ్, ముత్యాలు ఇన్స్పెక్టర్, భరోసా ప్రోగ్రామ్ మేనేజర్ రేంజి జోసెఫ్, భరోసా కో-ఆర్డినేటర్ దేవలక్ష్మి సిబ్బంది భాదిత మహిళల కుటుంబసభ్యులు తదితరులు ఉన్నారు.

# కొత్త కలెక్టర్‌కు స్వాగతం పలికిన ఆర్డీఓ

**కర్నూలు పత్తికొండ సెప్టెంబర్ 12:-**కర్నూలు జిల్లా నూతన కలెక్టర్గా బదిలీపై వచ్చిన డాక్టర్ ఏ.సిరి ని పత్తికొండ ఆర్డిఓ భరత్ నాయక్ గౌరవంగా స్వాగతం పలికారు. శుక్రవారం ఓర్వకల్లు ఎయిర్పోర్టులో దిగిన ఆమెకు పత్తికొండ ఆర్డిఓ భరత్ నాయక్ పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు.పత్తికొండ ఆర్డిఓ గా పరిచయం చేసుకున్నారు.

# ఒంగోల్ ట్రిపుల్ ఐటి ఇంచార్జ్ డైరెక్టర్‌గా కుమార స్వామి గుప్తా

**వేంపల్లె సెప్టెంబర్ 12 :-**ప్రస్తుతం ఇడుపులపాయ ఆర్కే వ్యాలీ డైరెక్టర్ గా ఉన్న కుమార స్వామి గుప్తా ను ఒంగోలు త్రిబుల్ ఐటీ డైరెక్టర్‌గా నియమితులయ్యారు.ఈ మేరకు ఆయనకు ఛాన్సలర్ మధుమూర్తి రిజిస్టర్ అమరేంద్రాలు ఉత్తర్వులు పంపించారు.తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు ఒంగోలు క్యాంపస్ ఇన్చార్జ్ డైరెక్టర్ గా కుమార స్వామి గుప్తా కొనసాగుతారు. దీంతో ఇడుపులపాయ, ఒంగోలు ట్రిపుల్ ఐటీ లకు కుమారస్వామి గుప్తా డైరెక్టర్ గా వ్యవహరిస్తారు.

# వ్యాసరచన పోటీల్లో వేంపల్లె శ్రీ చైతన్య విధ్యార్థులు ప్రతిభ

**- కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి హర్షం**

**వేంపల్లె సెప్టెంబర్ 12:-**వ్యాసరచన పోటీల్లో స్థానిక శ్రీ చైతన్య ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చూపారు. దీంతో కరెస్పాండెంట్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి హర్షం వ్యక్తంచేశారు. శుక్రవారం శ్రీసత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో కర్తవ్యమే దైవం అనే అంశాలపై రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విధ్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అలాగే కరెస్పాండెంట్ విద్యార్థులను ప్రోత్సాహం అందించారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సంస్థ ప్రతినిధులు కె.సాయినాథ్, పాల్గొన్నారు .

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



## 5వ జిల్లా మహాసభను జయప్రదం చేయండి




**పత్తికొండ సెప్టెంబర్ 12:–** ఈనెల 14వ తేదీన ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలు పత్తికొండలోని మార్కెట్ యార్డు లో జరుగుతున్నాయని, ఆటో కార్మికులందరూ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆటో వర్కర్స్ జిల్లా ఉపాధ్యక్షుడు చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ఈశ్వర్ రెడ్డి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెంకటేశ్వర రెడ్డి,సిఐటియు కార్యదర్శి రవిచంద్ర మాట్లాడుతూ ఆటో కార్మికుల సమస్యల కోసం అనేక సంవత్సరాల నుండి సిఐటియు అనుబంధ ఆటోవర్కర్స్ యూనియన్ పోరాటం చేస్తుందని,కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు అధికారంలోకి వస్తే ఆటో కార్మికులకు వాహన మిత్ర పథకం ద్వారా 15 వేల రూపాయలు ఇస్తామని వాగ్దానం చేసి ఒక సంవత్సరం తర్వాత ప్రకటన చేసిందని అన్నారు. 15 వేల రూపాయలు వాహన మిత్రలతో పాటు నెలకు 12 వేల రూపాయలు లైసెన్స్ ఉన్న ప్రతి డ్రైవర్ కి నెలనెలా ఇవ్వాలని,అదేవిధంగా లైసెన్సు ఫిట్నెస్ ఆర్టీవో కార్యాల్లోనే జరగాలని,ఏటిసి సెంటర్ల పేరుతో ప్రైవేట్ సంస్థలకు అప్పగించడాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ వివిధ అడ్డాల ప్రభాకర్, శేఖర్,చందోలి సురేష్,ఎద్దులదొడ్డి ప్రభాకర్,నరసన్న,శ్రీను,అంజి,గురుదేవలు పాల్గొన్నారు.

## ఈ సేవా కేంద్రం ద్వారా ఎన్నో సేవలు పొందవచ్చు






**కర్నూలు సెప్టెంబర్ 12:–**ఈ సేవా కేంద్రం ద్వారా ఎన్నో సేవలు పొందవచ్చు అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్ధి అన్నారు. శుక్రవారం ఉన్నత న్యాయస్థానాల ఆదేశాల మేరకు న్యాయవాదులు,మరియు కక్షి దారుల సౌకర్యార్థం కోసం జిల్లా మరియు మున్సిఫ్ కోర్ట్ ఆవరణాలలో ఏర్పాటు చేసిన ఈ సేవా కేంద్రాన్ని కర్నూల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్ధి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అద్భుతమైన సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు,న్యాయవాదులు మరియు కక్షి దారులు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూరు వద్ద పెన్నా నదిలో పెరుగుతున్న నీటి ప్రవాహం





**చెన్నూరు సెప్టెంబర్ 12:–** కర్నూల్ మరియు అనంతపురం ఉమ్మడి జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా చెన్నూరు వద్ద పెన్నా నదికి వరద నీరు వచ్చి చేరుతున్నది. శుక్రవారం సాయంత్రానికి 27 వేల క్యూసెక్కులు వరద నీరు పెన్నా నది ద్వారా సోమశిల జలాశయంలోకి వెళ్తున్నది. కుందునది ద్వారా వస్తున్న వరద నీరు ఆది నిమ్మాయిపల్లి పెన్నా నది ఆనకట్ట సమీపంలో చేరుతున్నది. శ్రీశైలం పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ నుంచి వస్తున్న వరద నీటితోపాటు గండికోట జలాశయం నుంచి మైలవరం జలాశయంలోకి ఎప్పటికప్పుడు వరద నీరును పెన్నా నదిలో వదలడంతో ఆది నిమ్మాయిపల్లి పెన్నా నది ఆనకట్ట చెన్నూరు వద్ద పెన్నా నదిలో వరద నీరు కుదురుతమైంది. అనంతపురం ఉమ్మడి జిల్లాల్లో అలాగే కర్నూలు ఉమ్మడి జిల్లాల్లో రెండు రోజులుగా భారీ వర్షాలు కురవడంతో కుందు పెన్నా చిత్రావతి ఇతర నదులు ఉధృతంగా ప్రవహిస్తూ ఆయా ప్రాంతాల నుంచి వస్తున్న వరదనీరు ఆది నిమ్మాయిపల్లి పెన్నా నది ఆనకట్ట వద్దకు వచ్చి చేరుతున్నది. వరద నీరు చెన్నూరు సిద్ధవటం పెన్నా నది మీదుగా సోమశిల జలాశయంలోకి వెళ్తున్నది. పెన్నా నదిలో భారీగా నీటి ఉధృతి పెరగడంతో చెన్నూరు వద్ద రెవిన్యూ పోలీసులు నిగా పెట్టారు.

## అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడడమే సీతారాం ఏచురికి మనమిచ్చే ఘన నివాళి

**● సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య**

**రామన్నపేట సెప్టెంబర్ 12:–** అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడడమే సీతారాం ఏచూరి కి మనమిచ్చే ఘన నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య అన్నారు. స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో సిపిఎం పూర్వ అఖిల భారత కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రధమ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీతారాం ఏచూరి ప్రపంచ కమ్యూనిస్టు నాయకుల్లో ఒకరిగా పేరుగాంచి ఉత్తమ పార్లమెంటేరియన్ గా చివరిదాకా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రజల పక్షాన నిలిచే ప్రజా గొంతుకయ్యారన్నారు. ఎమర్జెన్సీ కాలాన్ని ఎదిరించి విద్యార్థి దశ నుండి ఎరిగి భారత కమ్యూనిస్టు రాజకీయాల్లో కీలక భూమిక పోషించారని అన్నారు. ఆయుధ సంపత్తితో ప్రపంచ దేశాలను భయాందోళనకు గురి చేస్తున్న అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఉద్యమించడమే సీతారాం ఏచూరి కి మనం ఇచ్చే ఘన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, కార్యదర్శివర్గ సభ్యులు కందుల హనుమంతు, కల్లూరి నాగేష్, మండల కమిటీ సభ్యులు ఎండి రషీద్ ఆవనగంటి నాగేష్, డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు శానగొండ రామచంద్రం, పల్లె సత్యం, శాఖా కార్యదర్శులు తాళ్లపల్లి జితేందర్, గుండాల ప్రసాద్, గోగు లింగస్వామి, గట్టు నరసింహ తదితరులు పాల్గొన్నారు.




## చేసేది గోరంత చెప్పేది కొండంత

**● వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్**




**రాయచోటి సెప్టెంబర్ 12:–**సూపర్ సిక్స్ సూపర్ సక్సెస్ అని సభలో పెట్టి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు సూపర్ సిక్స్ సక్సెస్ అయిందని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందని బీసీ నాయకులతో కలిసి వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ మీడియాతో మాట్లాడుతూ. సూపర్ సిక్స్ సక్సెస్ కాదు సూపర్ ఫ్లాప్ అయ్యా చంద్రబాబు ఆడబిడ్డ నీది నెలకు 1500 రూపాయలు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి నెలకు 3000 రూపాయలు. నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు. బీసీలకు 50 ఏళ్లకు పింఛను. ఇవ్వలేదు ఇలాగా ఎన్నో కార్యక్రమాలకు మంగళం పాడి ఈరోజు సూపర్ సిక్స్ సూపర్ సక్సెస్ అని డప్పు కొట్టుకుంటున్న కూటమి నాయకులు అయ్యా రైతుల కష్టాలను చూడడం లేదు నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడం లేదు. రైతులకు సరియైన సమయానికి ఎరువుల విత్తనాలు అందించడం లేదు. కానీ రాష్ట్రాన్ని 2,047 నెంబర్ వన్ చేస్తానంటున్నారు. కానీ 2025 నాటికే అప్పులలో ఆంధ్రను నెంబర్ వన్ చేశారు.. మరీ ఇప్పుడు కొత్త ఎత్తుగడ వేస్తున్నారు. పూర్తి అయిన మెడికల్ కాలేజిలు గుత్తందారులకు అప్పజెప్పాలని చూడడం. మిగతా నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీలు నేనే తెచ్చాను అని చెప్పుకుంటున్నారు చంద్రబాబు వైయస్సార్ ప్రభుత్వంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కాలేజీలు తెచ్చి అందులో ఏడు కాలేజీలు పూర్తి చేసి. మిగతా పది కాలేజీలు పూర్తయ్య దశకు చేరుకున్నాయి. 17 మెడికల్ కాలేజీలు తెచ్చి ఆంధ్రాను ఇలా ఎంతో అభివృద్ధి చేసిన జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధిని. చంద్రబాబు ఎలాగైనా తన కతలో వేసుకోవాలని చూస్తున్నాడు లేనిపోనిఅబద్దాలతో చిలక పలుకులు పలుకుతూ తన పచ్చ పత్రికలు. మీడియా ఛానల్ ల ద్వారా డబ్బా కొట్టుకుంటున్నారు అయ్యా బాబు నీ పేరు చెబితే ఒక సంక్షేమ పథకం గుర్తు రాదు నీ పేరు చెబితే ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమం గుర్తుకురాదు కానీ ఎవరో చేసినా అభివృద్ధి అదంతా నీ ఖాతాల వేసుకోవాలని చూసుకుంటారు అలా చెప్పుకోవడం తప్ప మీరు ఇక దేనికి పనికిరారు. జనాలు నిన్ను చూసి నవ్వుకుంటారే తప్పనీ మాటలు నమ్మే పరిస్థితిలో లేరు ఎందుకంటే ఆంధ్ర ప్రజలు చదువుకున్న విద్యావంతులు అందరూ మేధావులే నీ కళ్ళు బుల్లి మాటలు వినే పరిస్థితిలో లేరు ఇకనైనా అబద్ధాలు మాట్లాడడం మానేసి నిజమైన అభివృద్ధి కార్యక్రమం ఒకటిన్న చేసి నీ జీవితంలో మీరు రిటైర్మెంట్ అయితే బాగుంటుంది. రైతులను ముంచారు. మహిళలను ముంచారు. కర్షకులు కార్మికులను ఉంచుతున్నారు. నిరుద్యోగులకు పంగనామం పెట్టారు .విద్యార్థులకు ఫీజులు చెల్లించకుండా వాళ్ళ జీవితాలను నడిరోడ్డేల్లోకి లాగుతున్నారు. విద్యా వైద్యాన్ని నిర్వీరాగం చేశారు. ప్రైవేటు గుత్తందారులకు అప్పజెప్పారు. ఇకనైనా మీరు జగన్మోహన్ రెడ్డి లాగా బతకాలి అని ఒక రోజైనా ఆలోచించి విద్యకు,వైద్యానికి,రైతులకు, ప్రభుత్వం అందించాల్సిన సాయం అందించండి. మహిళలకు ఉద్యోగులకు మీ వంతు సాయం చేయడానికి చూడండి గాని అబద్దాల మాటలతో కాలయాపన చేస్తూ కాలం గడపకండి ఎందుకంటే ఇప్పటికే 16 నెలలు గడిచిపోయినది ఇకనైనా ఒకటన్న అభివృద్ధి కార్యక్రమాలు చేసి అయ్యా నేను ఇది చేశాను నా జీవితంలో అని చెప్పుకుంటే బాగుంటుందని ఆంధ్ర రాష్ట్ర ప్రజలు అనుకుంటున్నారు అని. వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్. కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఈసీ సెల్ ప్రధాన కార్యదర్శి బసవరాజు డిసి సెల్ కడప జిల్లా అధ్యక్షులు శివరాం యాదవ్,రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి శివ యాదవ్ పాల్గొన్నారు.

## 15 నుండి జరిగే రణభేరి కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజ**



**చెన్నూరు సెప్టెంబర్ 12:–** కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు,కార్మికులకు న్యాయం చేస్తామని వారికి సంబంధించిన సమస్యలన్నిటిని కూడా పరిష్కరిస్తామని చెప్పి అధికారంలోకి రాగానే ప్రభుత్వం ఉద్యోగుల మొండి చేయి చూపిందని ఆనాడు చెప్పిన బూటపు హామీలు నేడు ఏమయ్యాయని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీ రాజా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈనెల 15వ తేదీన జరిగే రణభేరి కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆయన చెన్నూరు ఎంపీడీవో కార్యాలయం నందు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలల కాలం గడిచిపోయింది. అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి ప్రభుత్వం ఉద్యోగులు ఉపాధ్యాయులు కార్మికుల సమస్యలు పరిష్కరించటంలో ఏమాత్రం చొరవ చూపకపోవడం బాధాకరమని తెలిపారు. విద్యారంగ సమస్యలు నానాటికి చాలా ఉత్పన్నం అవుతున్నాయని వాటి పరిష్కారం కోసం ప్రభుత్వం విఫలమైందని ఆయన ఆరోపించారు. గత ప్రభుత్వం విద్యాపరమైన సమస్యలను ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించితే ఆప్రభుత్వానికి వ్యతిరేకంగా మూడు సంవత్సరాల పాటు పోరుబాట వహించడం జరిగిందన్నారు. అయినప్పటికీ ఆ ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉండి ఉపాధ్యాయ సమస్యలపై స్పందించకపోవడంతో తగిన మూల్యం చెల్లించుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వం అధికారం లోకి వస్తే ఆర్థిక బకాయిలన్నీ చెల్లించడంతో పాటు పి ఆర్ సి కమిటీ వేస్తామని ఐ.ఆర్ 30శాతం చెల్లిస్తామని చెప్పడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం చెప్పిన అబద్ధపు మాటలను నమ్మిన ఉద్యోగులకు ఉపాధ్యాయులకు భంగపాటు తప్పలేదని తెలిపారు. అదేవిధంగా పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులందరికీ అన్ని రకాల పెన్షన్ బెనిఫిట్స్ ఇస్తారని ఆశించిన ఉద్యోగులకు ఉపాధ్యాయులకు నిరాశ మిగిలిందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి నుండి ఇప్పటివరకు ఉద్యోగుల ఆర్థిక బకాయిలు చెల్లింపు పైన అలాగే పిఆర్సి కమిటీ పైన గాని ఎలాంటి ప్రకటన చేయకపోవడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. ఈ సమస్యలన్నిటి పైన ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్ రాష్ట్రవ్యాప్తంగా రణభేరి కార్యక్రమాన్ని ఈనెల 15 నుంచి 19 వరకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పశ్చిమ రాయలసీమ రణభేరి కార్యక్రమం ఈనెల 15న కర్నూలు నుండి ప్రారంభమై 19న నంద్యాలలో ముగుస్తుందని తెలిపారు. అలాగే కడప జిల్లాలో 18వ తేదీన కడప నుండి ప్రారంభమై మైదుకూరులో ముగుస్తుందని తెలిపారు. అందుకోసం ఈ రణభేరి కార్యక్రమం కొరకు జిల్లాలోని ఉపాధ్యాయులు ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ఆయన విరుద్యోగులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సీనియర్ నాయకులు వెంకట సుబ్బయ్య మండల అధ్యక్షుడు నాగిరెడ్డి,జాన విజయ భాస్కర్, జయరాజ్,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ముందు కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు ఎక్కడ?: సిపిఐ నాయకులు




**బొమ్మనహాల్ సెప్టెంబర్ 12:–**రాయదుర్గం పట్టణంలోని స్థానిక సిపిఐ కార్యాలయంలో అనంతపురం జిల్లా సిపిఐ కార్యదర్శి పాల్యం నారాయణస్వామి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన నిధులను కూడా తామే ఇచ్చినట్టు చెప్పడం విడ్డూరమన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్ ఇచ్చే సంక్షేమ పథకాలు అన్నీ కూడా కోతలే అన్న చంద్రబాబు నాయుడు ఇప్పుడు అధికారంలో ఉండి ఇప్పుడు మీరు చేస్తున్నది ఏంటి అని విమర్శించారు. అదేవిదంగా ప్రస్తుతం రైతులకు అనంతపురం జిల్లాకు యూరియా 16 వేల టన్నులు అందించామన్నారు. మరి రైతులు క్యూలో నిల్చోవలసిన పరిస్థితి ఎందుకు వస్తోందనీ. ఎవరి ఎవరి ఇంటికి పోయింది ఎక్కడికి పోయిందని అధికారులు రైతులకు సక్రమంగా యూరియా అందించడంలో పూర్తిస్థాయిలో విఫలం చెందారు. ఇలాంటి రైతుల సమస్యలు కూటమి ప్రభుత్వానికి పట్టవని ఘాటుగా విమర్శించారు. అదేవిదంగా జిల్లా సిపిఐ సహాయక కార్యదర్శి రాజారెడ్డి మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడలేని విధంగా కేవలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాత్రమే కార్మికులకు 8 గంటల ఉన్న సమయాన్ని 10 గంటలు పెంచడం ఎవరి ప్రాబల్యం కోసం ఎవరి మెప్పుకోసం నైట్ షిఫ్ట్ మహిళలకు వేయకూడదున్న నిబంధనలను తొలగించి,రాత్రి సమయాల్లో కూడా మహిళ కార్మికులను,నైట్ షిఫ్ట్ లను కేటాయిస్తున్నారు. కూటమి ప్రభుత్వం 156 పథకాలు హామీలు ఇచ్చి కేవలం 6 పథకాల గురించి మాట్లాడడం సూపర్ సిక్స్–సూపర్ హిట్ అంటూ ప్రజల్లో మభ్యపెట్టడం మానుకోవాలని కూటమి ప్రభుత్వానికి హితవు పలికారు. తక్షణమే యువకులకు పూర్తిస్థాయిలో ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పక నెరవేర్చాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా కార్యదర్శి నారాయణస్వామి,జిల్లా సహాయక కార్యదర్శులు చిరుతల మల్లికార్జున,రాజారెడ్డి,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి సంజీవప్ప,రాయదుర్గం తాలూకా కార్యదర్శి నాగార్జున,ఏఐవైఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు కొత్రేష్. ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా కోశాధికారి ఆంజనేయులు,ఏపీ రైతు సంఘం తాలూకా అధ్యక్ష కార్యదర్శులు నరసింహులు, తిప్పేస్వామి,సిపిఐ నాయకులు రవి,దుర్గప్ప, గంగాధర, నాగయ్య,కుమార్ తేజ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ జిటిఆర్‌యం ప్రభుత్వ జూనియర్ కళాశాల పేద విద్యార్థుల దుస్తుల కోసం మ్యాథమెటిక్స్ లెక్చరర్ పి. బాలరాజు విరాళం

**● కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు**

**సిరివెళ్ల సెప్టెంబర్ 12:–** మండల పరిధిలోనిస్థానిక శ్రీ గంగుల తిమ్మారెడ్డి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల పేద విద్యార్థుల దుస్తుల కోసం కళాశాల మ్యాథమెటిక్స్ లెక్చరర్ పి. బాలరాజు 10 వేల రూపాయలు విరాళంగా ఇవ్వడం మైనదని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో చదువుతున్న గ్రామీణ విద్యార్థులకు ఈ విరాళాన్ని ప్రకటించిన సందర్భంగా కళాశాల పి. బాలరాజు కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపల్ డి. శ్రీనివా సులు, లెక్చరర్లు పి.బాల చంద్రుడు, అంజయ్య చౌదరి, గోవింద స్వామి నాయక్, విక్టర్, మహిళా లెక్చరర్లు, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.






# అన్నిటికన్నా విలువైనది అక్షరాస్యత: ప్రిన్సిపల్ ఎస్ నాగేంద్ర



**వేంపల్లె సెప్టెంబర్ 12 :-** వేంపల్లి పట్టణ పరిధిలోని స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ అక్షరాస్యత వారోత్సవ ముగింపు వేడుకలు ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జరిగాయని కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర తెలియచేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ..ప్రపంచంలో ఉన్న సంపదలన్నిటికంటే అక్షరాస్యత అనే సంపద చాలా విలువైనదని,దీని విలువను మనమందరము గుర్తించి మిగిలిన ప్రజల యొక్క అభ్యున్నతికి పాటుపడాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం ఓబుల్ రెడ్డి అక్షరాస్యత వలన కలిగే ప్రయోజనాలు,మారుతున్న కాలానికి అనుగుణంగా డిజిటల్ అక్షరాస్యతలో సంపూర్ణత సాధించే దిశగా ప్రయత్నించాలని,విద్యార్థినీ విద్యార్థులకు సూచన చేశారు. ఈ సందర్భంగా వ్యాసరచన,వకృత్వ,క్విజ్ పోటీలలో పాల్గొని విజేతలు అయిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్.నాగలక్ష్మి దేవి,కిరణ్మయి,డాక్టర్ రామకృష్ణ,పీ.డి.తేజేంద్ర,వినోద్ కుమార్,ప్రసాద్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. జాతీయ గీతంతో కార్యక్రమాన్ని ముగించి,విద్యార్థిని విద్యార్థులకు స్వీట్లు పంచి పెట్టారు.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

**- ఎంఈఓ మల్లికార్జున,గ్రామ సర్పంచ్ ముక్కన్నలు**



**బొమ్మనహల్ సెప్టెంబర్ 12:-** మండల పరిధిలోని ఉంతకల్లు గ్రామంలోనీ.ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహించి గత సాధారణ బదిలీ నందు ఇతర పాఠశాలలకు వెళ్లినటువంటి ఉపాధ్యాయులకు శుక్రవారం రోజున మండల విద్యాశాఖ అధికారి మల్లికార్జున.గ్రామ సర్పంచ్ ముక్కన్న.పాఠశాల సిబ్బంది.గ్రామస్తులందరూ కలసి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ.మల్లికార్జున మాట్లాడుతూ,పాఠశాలలో కొన్ని సంవత్సరాల నుండి విధులు నిర్వహించి విద్యార్థుల భవిష్యత్తుకు వారి యొక్క అభివృద్ధికి బాటలు వేసినటువంటి ఉపాధ్యాయులును సన్మానించడం మరియు వారి చేసిన సేవలు కొనియాడారు,ఉపాధ్యాయులు పాఠశాలలో ఎంతో శ్రమపడి చాలామంది విద్యార్థులు ఉన్నత పాఠశాలకు మంచి జ్ఞానంతో వెళ్లి అటు నుండి ఉన్నత స్థానాలకు ఎదిగేందుకు మంచి ఫౌండేషన్ వేసినటువంటి ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. పాఠశాల నుండి బదిలీపై వెళ్లిన వివేకానంద.దేవశిఖామని,పైడపు నాయుడు,అశోక్ నాయుడు,మరియు అదే విధంగా బదిలీల్లో భాగంగా నూతనంగా పాఠశాలకు విచ్చేసిన.పి.ఎస్,హెచ్ఎం చంద్ర నారాయణ.మరియు త్రినాధరావు,శ్రీనివాసరావు,భారతి లను,గ్రామస్తుల ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి మల్లికార్జున వారినీ సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముక్కన్న,ఎంఈఓ మల్లికార్జున పాఠశాల సిబ్బంది శరణప్ప,సాయిలీల,ఎంఆర్సి కార్యాలయ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు చుక్కలు చూపిస్తున్న సుధీర్ సాయి ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ

**● సిలిండర్ రేటు,సరఫరా విషయంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు**

**● సమస్య పరిష్కరించాలంటూ మండల తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన జనసేన నాయకులు**



**బొమ్మనహళ్ సెప్టెంబర్ 12:-** బొమ్మనహల్ మండల పరిధిలోని 19 పంచాయితీలకు గానూ దాదాపుగా 33 గ్రామాలకు కనేకల్ మండల కేంద్రంలోని ఉన్న సుధీర్ సాయి ఇండియన్ గ్యాస్ సరఫరా గ్రామ ప్రజలకు చుక్కలు చూపిస్తూ ఉన్నారని,వారి పైన తప్పక శాఖా పరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతూ..బొమ్మనహల్ మండల జనసేన పార్టీ నాయకులు,మండల తహశీల్దార్ మునివేలుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు సికిందర్,శివరామ్ మాట్లాడుతూ..సిలిండర్ ను బుక్ చేసి దాదాపుగా ఐదు నుంచి ఏడు రోజులు అయినా కూడాను పంపిణీ చేయడం లేదని,అదే కాకుండా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ధరకు 922 అయితే ఏజెన్సీ నిర్వాహకులు 970 రూపాయలు అంటే అదనంగా 48 రూపాయలు వసూలు చేస్తున్నట్లు సామాన్య ప్రజలు వాపోతున్నారు,అదేమిటని అడగగా అది అంతే అని తెగేసి చెప్పుతూ వెళ్ళిపోతారు ఇన్ని రోజులు రాలేదు కదా సారూ..అంటే సూటిగా గోడన్ నందు నందు స్టాక్ లేదు,అని చెప్పి మరి వెళ్ళిపోతారు. వాస్తవానికి హెూటల్స్ కు,రెస్టారెంట్స్ కు,డాబా లకు,ధనికులకు,బ్లాక్ లో ఎక్కువ మొత్తానికి.అమ్ముకుంటున్నారని, సామాన్యులకు తప్పని పరిస్థితులలో ఆటోలు బాడుగ తీసుకొని,లేక ద్విచక్ర వాహనంపై కనేకల్ గ్రామానికి వెళ్లి అక్కడ తీసుకురావాల్సిన పరిస్థితి ఏర్పడిందని.జనసేన నాయకులు ఆరోపిస్తున్నారు. ఈ విషయాన్ని మండల తహశీల్దార్ స్పందించి సుధీర్ సాయి ఇండియన్ గ్యాస్ పై వస్తున్న పలు ఆరోపణలపై,శాఖపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా..జనసేన నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో సికిందర్ బాషా,శివరామ్, బంగారం, ఖాదర్ బాషా,రామాంజి,ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి ఎమ్మెల్యే మాధవి రెడ్డిలను ఘనంగా సన్మానించిన వడ్డెర సంఘం నాయకులు



**కడప సెప్టెంబర్ 12:-**కడప నగరంలోని వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ వడ్డెర సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన గండికోట వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే మాధవి రెడ్డిలను వడ్డెర సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ వడ్డెర సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటసుబ్బయ్యను వడ్డెర సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు,కడప జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి,ప్రభుత్వ విప్,కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి పాల్గొని,వెంకటసుబ్బయ్య ని మర్యాదపూర్వకంగా సన్మానించారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం నాయకులు మాట్లాడుతూ వెంకటసుబ్బయ్య నియామకం వడ్డెర సంఘం గౌరవాన్ని పెంచిందని,ఆయన కృషి వడ్డెర సమాజ అభివృద్ధికి దోహదం చేస్తుందని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం ప్రతినిధులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు,స్థానికులు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతుంది: కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి



**కడప సెప్టెంబర్ 12:-**ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజల ప్రాధాన్యతను గుర్తించి మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోందని కడప ఎమ్మెల్యే మాధవీరెడ్డి తెలిపారు. శుక్రవారం కడప నగరం జెడ్పీ వద్దగల అన్నా క్యాంటీన్ వద్ద 27 లక్షల రూపాయల ఎన్‌క్యాప్ నిధులతో చేపట్టిన రోడ్డు పనులకు ఎమ్మెల్యే పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..గత ఎన్నికలకుముందు అధికారంలో ఉన్న పాలకులకు ప్రజా సమస్యలు పట్టలేదని,కేవలం దోచుకోవడమే లక్ష్యంగా వారు పనిచేశారన్నారు. గత 10%-%15 సంవత్సరాలుగా ఇక్కడ రోడ్డు నిర్మాణం చేపట్టకపోవడంతో స్థానికులతోపాటు చిరు వ్యాపారాలు నిర్వహించేవారు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. ఇప్పటికే 127 రోడ్లకు శంకుస్థాపన చేసి పనులు నిర్వహిస్తున్నామన్నారు. అలాగే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కడప కార్పొరేషన్ ర్యాంకు పెరగడం వల్ల ఎన్‌క్యాప్ నిధులు మంజూరు కావడం జరిగిందన్నారు. ఈ నిధులతో ప్రస్తుతం రోడ్డు పనులను చేపడుతున్నామన్నారు. భవిష్యత్తులో కడప నగర పరిధిలో వివిధ పనులు చేపట్టి పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో పాలకొండ్రాయుడు దేవస్థానం చైర్మన్ బుర్ర రెడ్డయ్య యాదవ్,మనోజ్ కుమార్ రెడ్డి,కర్నాటి అమర్నాథ్ రెడ్డి,శివారెడ్డి,ఈశ్వరయ్య,కార్పొరేషన్ సిబ్బంది,పలువురు టీడీపీ నేతలు,కాంట్రాక్టర్లు,స్థానిక ప్రముఖులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ శాఖకు ఆర్.ఐ వీరేష్ అందించిన సేవలు అభినందనీయం..

**● బదిలీపై వెళ్తున్న ఆర్.ఐ వీరేష్‌ను ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్.**



**కడప సెప్టెంబర్ 12:-**జిల్లా పోలీస్ శాఖకు ఆర్.ఐ జి.వీరేష్ అందించినసేవలు అభినంద నీయమని జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ (ఐ.పి.ఎస్) పేర్కొన్నారు. సాధారణ బదిలీల్లో భాగంగా చిత్తూరు జిల్లాకు బదిలీపై వెళ్తున్న సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందచేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్.పి మాట్లాడుతూ..ఉన్నతాధికారుల ఆదేశాలను పాటిస్తూ అప్పగించిన విధులను సమర్ధవంతంగా నిర్వర్తించారన్నారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో వి.ఐ.పి ల రాక సందర్భంలో ఇతర కీలక సందర్భాల్లో ఆర్.ఐ వీరేష్ అంకితభావంతో విధులు నిర్వర్తించారని జిల్లా ఎస్.పి అభినందించారు. ఎం.టి.ఓ,అడ్మిన్, వెల్ఫేర్ ఆర్.ఐ గా విధుల్లో మంచి ప్రతిభ కనబరచారన్నారు. బదిలీపై వెళ్తున్న చిత్తూరు జిల్లాలో కూడా ఇదే స్ఫూర్తితో విధులు నిర్వహించి ఉన్నతాధికారుల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అదనపు ఎస్.పి కె.ప్రకాష్ బాబు,ఏ.ఆర్ అదనపు ఎస్.పి బి.రమణయ్య,ఆర్.ఐ లు శివరాముడు,శ్రీశైల రెడ్డి,టైటస్,సోమశేఖర్ నాయక్,ఆర్.ఎస్.ఐ లు వెంకటేశ్వర్లు,స్వామినాయక్,అప్పలనాయుడు, రామస్వామిరాజు,శ్రీనాథ్, ఓబులేసు మరియు తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రలో లిఖించదగినది తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం

**● సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ్మా**

**రామన్నపేట సెప్టెంబర్ 12 :** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల సందర్భంగా రామన్నపేట సిపిఐ పార్టీ మండల సమితి ఆధ్వర్యంలో నాగిరెడ్డిపల్లి లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని ముందుండి నడిపించిన రావి నారాయణ రెడ్డి స్థూపం వద్ద నివాళులు అర్పించి మాట్లడుతూ, భూమి కోసం ,భుక్తి కోసం తెలంగాణ ప్రజల విముక్తి కోసం జరిగిన గెరిల్లా యుద్ధ చరిత్ర ను, నేడు కేంద్ర ప్రభుత్వ బిజేపీ పార్టీ వక్రీకరిస్తూ హిందూ ముస్లింల మధ్య జరిగిన పోరాటం గా నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని, చరిత్రను చదివితె, తిరగ వెస్తే అందరికి తెలుస్తుందని, మీరు నమ్మిస్తె నమ్మరని గుర్తుంచుకోవాలని అన్నారు, చరిత్ర ఒకరకంగా ఉన్నప్పుడు, మీ రాజకీయాల కోసం వేరేలా చిత్రీకరించే ప్రయత్నం చేస్తె ప్రజలు తిరగబడతారని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు..తెలంగాణ సాయుధ పోరాటాన్ని ప్రభుత్వం పాఠ్యాంశంలో చేర్చి ప్రజలకు, ఇప్పటి యువతకు తెలిసేలా చేయాలన్నారు, తెలంగాణ సాయుధ పోరాటంలో 4500 మంది యువ కమ్యూనిస్టులు ప్రాణత్యాగం చేసారని, మూడువేల గ్రామాలకు విముక్తి కలిపించారని, 10వేల ఎకరాల భూములను పేదలకు పంచిన ఘనత కమ్యూనిస్టుల దని గుర్తుంచుకోవాలన్నారు... ప్రభుత్వం సెప్టెంబర్ 17 వ తేదిని విలీన దినోత్సవాన్ని అధికారికంగా జరిపించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు బాలగోని మల్లయ్య, గంగాపురం వెంకటయ్య, గాలయ్య, ఊట్కూరి కృష్ణ, పెండెం రవీందర్, ఏనూతుల రమేష్, చిందెం మల్లేష్, పల్లే మల్లేష్ తదితరులు పాల్గొన్నారు..

# బదిలీ అయిన కలెక్టర్‌కు సన్మానం



**కర్నూలు సెప్టెంబర్ 12:-**కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా బదిలీ అయిన సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి,మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి శాలువా,పుష్పగుచ్ఛం తో సన్మానించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఆయనను కలిసి జిల్లా అభివృద్ధి కోసం చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. బదిలీ సహజమని,ఎక్కడ పనిచేసిన ప్రజల మన్ననలు పొందాలని తెలిపారు.

# విగ్రహం పగలగొట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



**ఆలూరు సెప్టెంబర్ 12:-**ఆలూరు మండలం మనేకుర్తి గ్రామంలో శ్రీ కనకదాసు విగ్రహం చేయి విరుగొట్టిన దుండగులను పట్టుకొని చట్టపరంగా శిక్షించాలని యువ నాయకుడు రాఘరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం ఘటన జరిగిన విగ్రహం వద్ద వారు విగ్రహాన్ని పరిశీలించారు. నిందితులను అరెస్టు చేయాలని యువనాయకుడు కురువ సంఘం రాఘు, రాజు నాయకులు డిమాండ్ చేశారు. పోలీసులు చర్యలు తీసుకోకపోతే జిల్లా వ్యాప్తంగా నిరసనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

**- వేంపల్లె ఎస్.ఐ తిరుపాల్ నాయక్**

**వేంపల్లె సెప్టెంబర్ 12:-** చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వేంపల్లె ఎస్.ఐ తిరుపాల్ నాయక్ పేర్కొన్నారు. సీఐ నరసింహులు ఆదేశాల మేరకు, అందిన సమాచారం మేరకు గండి - పులివెందుల బైపాస్ రోడ్డు సమీపంలో జూదం ఆడుతున్న 8 మందిని అరెస్టు చేసినట్లు ఎస్ ఐ తిరుపాల్ నాయక్ తెలిపారు. వారి వద్ద నుంచి రూ 82,300 రూపాయలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైన ఉపేక్షించేది లేదని ఎస్ ఐ తిరుపాల్ నాయక్ హెచ్చరించారు.

# రాష్ట్రస్థాయి క్వాంటం వ్యాలీకీ ట్రిపుల్ ఐటీ విద్యార్థులు ఎంపిక.

**ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా**




**వేంపల్లె సెప్టెంబర్ 12 :-**అమరావతి క్వాంటం వ్యాలీ 2025 హ్యాకథాన్ రాష్ట్రస్థాయి పోటీలకు ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ విద్యార్థులు ఎంపికైనట్లు డైరెక్టర్ కుమారస్వామి గుప్తా పేర్కొన్నారు. తిరుపతిలోని పద్మావతి మహిళా యూనివర్సిటిలో ఈనెల 10న జరిగిన జోనల్ స్థాయి పోటీల్లో ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపి సత్తా చాటారు అన్నారు. దాదాపు 12 మంది విద్యార్థుల రెండు టీంలు ఈ పోటీల్లో పాల్గొని రూ. 10 వేలు నగదు రివార్డ్, ప్రశంస పత్రాలు పొందారు అన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో తమ సత్తా చాటేందుకు కృషి చేయాలని డైరెక్టర్ కుమారస్వామి గుప్తా ఆకాంక్షించారు. అలాగే వీరి ఎంపిక పట్ల ఐఐఐటి డైరెక్టర్ తో పాటు ఇతర అధికారులు హర్షం వ్యక్తం చేశారు.

# క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ తప్పనిసరి

**• పట్టణ ప్రణాళిక విభాగ సిబ్బందితో కమిషనర్ పి. విశ్వనాథ్ • ఎల్ఆర్‌యస్‌పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి • అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు, చార్జిషీట్లు తప్పనిసరి**



**కర్నూలు సిటీ, సెప్టెంబర్ 12:-**నగరంలో పట్టణ ప్రణాళిక విభాగ అధికారులు, ప్లానింగ్ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని నగరపాలక కమిషనర్ పి. విశ్వనాథ్ ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో "ఓపెన్ ఫోరం" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ..దీర్ఘకాలంగా పరిష్కారం కాని సమస్యలను పరిష్కరించేందుకు, సమన్వయ లోపం వల్ల జాప్యం జరగకుండా, ప్రజలు తిరగాల్సిన అవసరం లేకుండా తక్షణ సేవలు అందించడానికి ప్రతి శుక్రవారం "ఓపెన్ ఫోరం" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం ప్లానింగ్ కార్యదర్శులను ఉద్దేశించి మాట్లాడుతూ -ఎల్ఆర్‌యస్ పథకం పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రతి ప్లానింగ్ కార్యదర్శి తన సచివాలయ పరిధిలో ప్రతిరోజూ పర్యటించి అక్రమ నిర్మాణాలను గుర్తించి, చార్జిషీట్లు దాఖలు చేయాలని స్పష్టంగా పేర్కొన్నారు. అనధికారిక లేఅవుట్లను ఎల్ఆర్‌యస్ పథకం ద్వారా క్రమబద్ధీకరించాలని సూచించారు. సి , డి వేస్ట్ మేనేజ్మెంట్‌ను సమర్థవంతంగా నిర్వహించి, నిర్మాణదారులకు తగిన అవగాహన కల్పించాలని ఆదేశించారు. అదేవిధంగా ఎల్‌టిపిలతో కూడా కమిషనర్ చర్చించి, ప్లానింగ్ కార్యదర్శులతో సమన్వయాన్ని బలోపేతం చేయడం, ఎదురయ్యే సమస్యలను తక్షణమే పరిష్కరించడం పై దృష్టి సారించారు. ఓపెన్ ఫోరంలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, డిసిపి వెంకట రమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**• బిసి సంక్షేమ సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షుడు ధర్మేంద్ర డిమాండ్**



**కర్నూలు, సెప్టెంబర్ 12:-**రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకర్రావు పిలుపుమేరకు బిసి సంఘాల నాయకుల తో పాటు నేడు కర్నూలు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో పరిపాలన అధికారి శివ రాముడు ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు వాడాలా నాగరాజు, బీసీ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ బాబు, నాగార్జున గౌడ్, కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణ్, యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎద్దుపెంట అంజి, బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం జిల్లా అధ్యక్షులు దామోదర్ గౌడ్, అంజి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధర్మేంద్ర మాట్లాడుతూ "అనాదిగా సమాజంలో అణచివేత, పీడన, దోపిడీలకు గురవుతూ అన్ని రంగాలలో వెనుకబడి ఉన్న బీసీలకు ఎస్సీ, ఎస్టీల వలెనే "ప్రత్యేక రక్షణ చట్టం" తెస్తామని ఎన్నికల వాగ్దానం చేశారు. ఏడాదిన్నర గడుస్తున్నా, ఈ ప్రభుత్వం ఇంతవరకు ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. చట్టసభలలో 34 శాతం, స్థానిక సంస్థల్లో నామినేటెడ్ పదవులు-నామినేషన్ వర్క్స్ లలో 34 శాతం రిజర్వేషన్లు అమలు జరుపుతామని మరో వాగ్దానం చేసి ఉన్నారు. వాస్తవంగా బీసీ సమాజం ఎస్సీ - ఎస్టీలకు వలెనే బీసీలకు కూడా తమ జనాభా దామాషాలో రిజర్వేషన్లు అమలు జరపాలని కతెలిపారు. ఏప్రిల్ తో స్థానిక సంస్థల ఎన్నికల గడువు ముగుస్తున్న వేళ, మూడు నెలల ముందే ఎన్నికలు నిర్వహిస్తామని ఎలక్షన్ కమిషన్ తెలిపింది. కానీ ఇంతవరకు రాష్ట్రంలో కుల గణనను సమగ్రంగా నిర్వహించకుండా, స్థానిక ప్రాదేశిక నియోజక వర్గాల విభజన పూర్తి చేయకుండా, బీసీలకు స్థానిక ఎన్నికలలో రిజర్వేషన్లు ఎలా నిర్వహిస్తారు. ఏప్రిల్ తరువాత ఆరు నెలల లోపు కమిషన్ నిబంధనల మేరకు ఎన్నికలు జరిపే వీలున్నందున, ఈ లోపే రాష్ట్రవ్యాప్తంగా కులగణన జరిపి, ప్రాదేశిక నియోజక వర్గాల విభజన పూర్తి చేసి, బీసీలకు వారి జనాభా దామాషా మేరకు స్థానిక సంస్థల రిజర్వేషన్లు అమలు జరపాలి. బిసి స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ బాబు మాట్లాడుతూ "రాజ్యాంగ-న్యాయపర చిక్కులన్నింటినీ అధిగమించి, కూటమి ప్రభుత్వం తప్పక బీసీలకు జనాభా 34 శాతం రిజర్వేషన్లు అమలయ్యేలా చేసిన తరువాతే, స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. రాష్ట్ర ప్రభుత్వం బీసీల జనాభా దామాషా మేరకు బీసీ సబ్ ప్లాన్ రూపొందించి, ఆ మేరకు బడ్జెట్లో నిధులు కేటాయించి, ప్రత్యేక నోడల్ ఏజెన్సీల ద్వారా సక్రమంగా నిధులు ఖర్చయ్యేలా చూసి, బీసీల సాధికారితకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర రాజధాని అమరావతి లో మహాత్మా జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలేల స్మృతి వనాన్ని సకల సదుపాయాలతో, అద్భుత కళాఖం డంగా దేశం గర్వించే రీతిలో నిర్మాణం జరపాలని విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థులకు క్రీడలలో అన్ని రకాలుగా సహకరిస్తాం..

**• యేసుదాస్ గుడ్ షప్పార్డ్ స్కూల్ కరస్పాండెంట్**



**కర్నూలు, సెప్టెంబర్ 12:-**ఈనెల 9వ తేదీన కర్నూలు జిల్లా ఏ-క్యాంపు నారాయణ స్కూల్ లో జరిగినటువంటి జిల్లా స్థాయి టెన్ని కాయిట్ పోటీలలో గుడ్ షప్పర్డ్ ఇంగ్లీష్ స్కూల్ విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచారు. వారిలో కె.గనేశ్వర్ రెడ్డి, ఆర్.అఖిల్ ఈ ఇద్దరు విద్యార్థులు కాకినాడ జిల్లా మండపేట 13-9-2025, 14-9-2025 లో జరిగే 49 వ సీనియర్ రాష్ట్ర స్థాయి టేన్ని కాయిట్ పోటీలకు సెలక్ట్ కావడం జరిగింది. గుడ్ షప్పార్డ్ స్కూల్ కరస్పాండెంట్ అయిన యేసుదాస్ విద్యార్థులను అలాగే స్కూల్ పీఈటీ జి.సురేష్ కుమార్ ను అభినందించి విద్యార్థులు క్రీడలలో పాల్గొని ఉన్నత స్థాయికి ఎదిగాలని అలాగే విద్యార్థులకు క్రీడలలో అన్ని రకాలుగా సహకరిస్తామని హామీ ఇచ్చారు.

# 13న సిరివెళ్ల మండల పరిధిలో విద్యుత్ కోత

**• విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు**

**• మండల విద్యుత్ అధికారి**



**సిరివెళ్ల సెప్టెంబర్ 12:-** శిరివెళ్ల మండల పరిధిలోని అన్ని గ్రామాలలో 2వ శనివారం సందర్భంగా విద్యుత్ కోత ఉంటుందని విద్యుత్ శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపా రు. స్థానిక మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ లో 33 కే. వీ లైన్ లో మరమ్మతుల కారణంగా, ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు కోత ఉంటుందని తెలిపారు. సిరివెళ్ల విద్యుత్ సబ్‌స్టేషన్ సంబంధించిన వినియోగదా రులం దరూ సహకరించాలని అధికారుల విజ్ఞప్తి చేశారు.

# మండలంలో ప్రకృతి వ్యవసాయాన్ని బలోపేతం చేయాలి

**• ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాసులు**



**డోన్ సెప్టెంబర్ 12:-**మండలంలోని ప్రకృతి వ్యవసాయాన్ని బలోపేతం చేయాలని నంద్యాల జిల్లా ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాసులు అన్నారు, డివిజన్ లోని (RSK) రైతు సేవ కేంద్రాలలో పనిచేస్తున్న VAA, VHAలకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమం శుక్రవారం డోన్ పట్టణంలోని మండల మహిళా సమైక్య కార్యాలయం నందు ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రకృతి వ్యవసాయాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా చేసుకొని ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించా మన్నారు. శిక్షణలో పాల్గొన్న గ్రామ స్థాయి విఏఏ, వీహెచ్ఏలకు ప్రకృతి వ్యవసాయంలో పాటించవలసిన సార్వత్రిక సూత్రాలు, ప్రకృతి వ్యవసాయ పద్ధతుల పై సమగ్రంగా అవగాహన కల్పించారు. మండలంలో ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరింపజేసేందుకు గ్రామస్థాయిలో పనిచేసే విఏఏలు, వీహెచ్ఏలకు ఈ శిక్షణ ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందని తెలియజేశారు. ఏడిఏ (అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్) సునీత హాజరై ప్రకృతి వ్యవసాయాన్ని ఉద్దేశించి ఏమైనా సందేహాలు ఉంటే, శిక్షణ కార్యక్రమం లో అడిగి తెల్సుకోవచ్చన్నారు. గ్రామ ఐక్య సంఘాలు, పొదుపు సంఘాలతో కలిసి పనిచేయడం వల్ల ప్రకృతి వ్యవసాయాన్ని మరింత ముందుకు తీసుకు వెళ్ళవచ్చని ఆమె పేర్కొన్నారు. అనంతరం ప్రకృతి వ్యవసాయ ఫీల్డ్ సందర్శించి, ఎన్.ఎఫ్ మోడల్స్ గురించి విఏఏ వీహెచ్ఏలకు అవగాహన కల్పించారు. డోన్ ఆర్డీవో నర్సింహులు, డిఆర్సి ఏడిఏ సరళమ్మ , ఏవో డిఆర్సి చంద్రశేఖర్ రెడ్డి, డోన్, యమ్.ఏ.వో శ్రీనివాసులు, డోన్ టెక్నికల్ ఏవో ఉదయ్ కుమార్, బేతంచర్ల ఏవో మల్లికార్జున, ఏఈవోలు రాజు, మధు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సునంద, భీమేష్, ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ రంగారెడ్డి,L2లు, ఐ సి ఆర్ పి లు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో వ్యక్తి దుర్మరణం



**పెద్దవంగర సెప్టెంబర్ 12:-** మండలం లోని కన్వాయి గూడెం గ్రామం కి చెందిన తాండల కళ్యాణి వయస్సు 30 భర్త షతీష్ వయస్సు 32 సంవత్సరాలు వారి పిర్యాదు మేరకు గత కొన్ని సంవత్సరాలనుండి తీవ్ర అనారోగ్యం తో రెండు కాన్పు ఆపరేషన్ అయి బాధపడుతున్నది ఈ మధ్యకాల ములో వారం రోజుల నుండి జ్వరం తో బాధపడుతూ గ్రామం లొ ఉన్న ఫస్ట్ ఎయిడ్ సెంటర్ని సంప్రదించగా వారు దగ్గరలో ఉన్న పెద్ద హాస్పిటల్ వెళ్లాలని తెలుపగా వెంటనే తన భర్త అయినా షతీష్ ప్రైవేట్ హాస్పిటల్ లొ చేరిపించారు అక్కడ డాక్టర్ చూసి వైరల్ పీవర్ మరియు గుండె సరిగ్గా పనిచేయక మరణించిన విషయం తన భర్త శతీష్ తో తెలియచేసారు నా భార్య మరణం పైన ఎవ్వరిపైన ఎటువంటి అనుమానం లేదని స్థానిక పోలీస్ స్టేషన్ లొ దరఖాస్తు ఇవ్వడమైనది అన్నారు ఈయొక్క దరఖాస్తు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది ఎస్ ఐ క్రాంతి కిరణ్ పత్రిక ప్రకటనలో తెలియపరిచినారు

# మృతదేహానికి నివాళులు అర్పించిన కల్లూరి రామచంద్రారెడ్డి



**యాదాద్రి సెప్టెంబర్ 12:-**యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ కొండ్రు సాయికుమార్ తండ్రి మరణించడంతో వారి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులు అలర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి మరియు మాజీ ఎంపీపీ చిమ్మల సుధీర్ రెడ్డి, మండల నాయకులుపాల్గొన్నారు.

# ట్రిబుల్ ఆర్ అలాట్ మెంట్ మార్చాలని ఆఖిలపక్షం



**యాదాద్రి సెప్టెంబర్ 12:-** యాదాద్రి ట్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరుతూ, నిబంధనలకు అనుగుణంగా ట్రిబుల్ ఆర్ భూములు ఓఆర్ఆర్ నుండి 40కిలోమీటర్లు అవ తల అలైన్మెంట్ మార్చాలని రైతులు చేస్తున్న ధర్నాలో భాగంగా చౌటుప్పల్ ఆర్డీఓ కార్యాలయంలో చేస్తున్న అఖిలపక్షం ఆధ్వర్య ంలో నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మునుగోడు మాజీ ఎమ్మె ల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆఖిలపక్షం నాయకులు పాల్గొన్నారు.

# అంగడి బజార్ రోడ్డు విస్తరణకు మార్కింగ్



**యాదాద్రి సెప్టెంబర్ 12:-** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని అంగడి బజార్ పాత బస్టాండ్ పాయింట్ నుంచి చిన్న స్కూల్ వరకు సీసీ రోడ్డు కోసం మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్ పర్యవేక్షణలో మార్కింగ్ వేస్తున్న సిబ్బంది. ప్రస్తుతం ఉన్న 12 ఫీట్ల సీసీ రోడ్డు మధ్య నుంచి కుడి, ఎడమ వైపున 12 ఫీట్లతో మొత్తం 24 ఫీట్ల రోడ్డు వేయనున్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అమృత్ స్కీంలో మంచి నీటి పైప్ లైన్ తో పాటు సీసీ రోడ్డు, డ్రైనేజి ఏకకాలంలో నిర్మించనున్నారు.

# పల్లె దవాఖాన డాక్టర్ సస్పెండ్




**యాదాద్రి సెప్టెంబర్ 12:-** యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ల గ్రామంలో పల్లె దవాఖానను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం హనుమంత రావు ఆకస్మిక తనిఖీ చేశారు. విధుల్లో లేని ఎంఎల్‌ఎచ్ పి డాక్టర్ అశోక్ ను సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్. కలెక్టర్ ఆకస్మిక తనిఖీలో భాగంగా విధులలో లేకపోవడం , రోజు సరిగా విధులకు రాకపోవడంతో వెంటనే సస్పెండ్ చేయాలని డిఎంఎచ్ఓ ని ఆదేశించిన జిల్లా కలెక్టర్.

# ప్రభుత్వ, ప్రైవేట్ ఐ.టి.ఐలలో అడ్మిషన్‌ల కోసం దరఖాస్తులు ఆహ్వానం

**• ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ ఎన్ బాబు**

**మహబూబాబాద్, సెప్టెంబర్ 12:-** జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు, ఐటిఐ లలో వివిధ రకాల గ్రేడులలో ఖాళీగా ఉన్నటువంటి సీట్లను నాలుగవ దశలో వాక్ ఇన్ అడ్మిషన్ల ద్వారా తేదీ 15. 9. 2025 నుండి 30.9. 2025 మధ్యాహ్నం 1 గంట వరకు నింపబడతాయని ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ ఎన్ బాబు శుక్రవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు.ఇందుకుగాను అభ్యర్థులు ఎస్.ఎస్.సి పాసై ఉండాలని తేది.01.08. 2025 తేదీ నాటికి 14 సంవత్సరాలు పూర్తి అయి ఉండాలని, ఆసక్తి ఉన్న కొత్తగా చేరే అభ్యర్థులు వెబ్సైట్లో నమోదు చేసుకొని దరఖాస్తు చేసుకోవాలని, ఇప్పటికే నమోదు చేసుకున్న అభ్యర్థులు మళ్లీ నమోదు చేసుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. వారు వాక్ ఇన్ అడ్మిషన్ కు నేరుగా హాజరు కావచ్చని అన్నారు. 1,2 మరియు 3 దశలలో ఏటీసీ/ ఐటిఐ, ప్రైవేటు ఐటిఐ లలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకొని అట్టి ఐటిఐ లలోనూ ప్రవేశాన్ని పొందని అభ్యర్థులు నేరుగా ప్రభుత్వ ఐటిఐ/ ఎటిసి మరియు ప్రైవేట్ ఐటిఐ లలో ప్రవేశానికి వెళ్లవచ్చునన్నారు. ఇదివరకే దరఖాస్తు చేసుకున్న వారందరూ కూడా వాక్ ఇన్ అడ్మిషన్కు అర్హులు అన్నారు. వెరిఫికేషన్ చేసుకున్నా మరియు చేసుకొని వారు కూడా అర్హులన్నారు. అడ్మిషన్ కోసం ఆన్లైన్ దరఖాస్తు తప్పనిసరి అన్నారు. అడ్మిషన్ కోసం https://iti.telangana.gov.in వెబ్సైట్ అడ్రస్ ని సంప్రదించాలన్నారు. మధ్యాహ్నం ఒంటిగంట వరకు స్వీకరించబడిన దరఖాస్తులను వాక్ ఇన్ అడ్మిషన్ కోసం పరిశీలనలోకి తీసుకుంటారని తర్వాత వచ్చినవి తదుపరి రోజుకు స్వీకరించబడతాయని అన్నారు. 1,2 దశలలో అడ్మిషన్లలో సీట్లు పొందిన అభ్యర్థులు ఇతర ఐటిఐ లలో వెళ్లడానికి ఎంపికలను సమర్పించాలని స్లైడింగ్ ద్వారా అడ్మిషన్ పొందిన అభ్యర్థులు సవరించిన కేటాయింపులకు వెళ్లాలన్నారు. ప్రత్యేక ఐటిఐ లలో అడ్మిషన్ కోరుకునే అభ్యర్థులు సంబంధిత ఐటిఐ లకు నేరుగా హాజరు కావాలన్నారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు మాత్రమే ఈ అవకాశం కలదని అన్నారు. ప్రభుత్వ ఐటిఐ/ ఏటిసి మరియు ప్రైవేటు ఐటిఐ లలో సీట్ల లభ్యతను బట్టి ప్రతిరోజు ఉదయం



అప్డేట్ చేస్తామన్నారు. అభ్యర్థి తమకు ఆసక్తి ఉన్న ట్రేడ్లలో ఆరోజు ఖాళీలు అందుబాటులో ఉన్న చోటుకు హాజరు కావచ్చునని తెలిపారు. ఈ అడ్మిషన్ ప్రక్రియ మొత్తం తేదీ 15. 9. 2025 నుండి 30.9. 2025 మధ్యాహ్నం 1 గంట వరకు ఉంటుందన్నారు. ఆన్లైన్లో దరఖాస్తులు తేదీ 12. 9. 2025 నుండి స్వీకరించబడతాయని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

# అధిక వర్షాలకు మిద్దె నేలమట్టం

**- లక్ష రూపాయలు ఆస్థి నష్టం**


**- ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందిచండని బాధితుని విజ్ఞప్తి**



**బేతంచెర్ల సెప్టెంబర్ 12:-** బేతంచెర్ల మండలం ఆర్ ఎస్ రంగాపురం కుమ్మరి పేట దస్తగిరి స్వామి గుడి సమీపంలో నివాసం ఉంటున్న దూదేకుల హుస్సేన్ మట్టి మిద్దె అధిక వర్షాల వల్ల శుక్రవారం నేల మట్టం అయింది. బాధితుని వివరాలమేరకు గురువారం రాత్రి కురిసిన అధిక వర్షానికి మట్టి మిద్దే పై కప్పు కూలి, నేల మట్టం అయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందులో విలువైన వస్తువులు వున్నాయి అని, దాదాపు ఒక లక్ష రూపాయల మేర ఆస్థి నష్టం జరిగిందిని బాధితుడు వాపోతున్నాడు. కాబట్టి ప్రభుత్వం నుండి నన్ను ఆర్థికంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు.

# ఏఐ టూల్స్: తెరవెనుక దాగి ఉన్న వాస్తవాలు

**వాజేడు, సెప్టెంబర్ 12:-** ఏఐ సృజనాత్మకతకు, ఉత్పాదకతకు కొత్త నిర్వచనాన్ని ఇస్తున్న కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ - ఏఐ) టూల్స్, మన దైనందిన జీవితంలో ఒక భాగమైపోయాయి. చాట్‌జీపీటీ వంటి టెక్స్ట్ జనరేటర్ల నుండి మిడ్‌జర్నీ వంటి ఇమేజ్ జనరేటర్ల వరకు, ఈ టూల్స్ మన పనితీరును, ఆలోచనా విధానాన్ని పూర్తిగా మార్చేస్తున్నాయి. అయితే, పత్రికల్లో తరచుగా కనిపించే వాటి అద్భుతమైన ప్రయోజనాలకు మించి, మనం పెద్దగా చర్చించుకోని కొన్ని లోతైన విషయాలు ఉన్నాయి. వాటి గురించి ఇప్పుడు పరిశీలిద్దాం. **డేటా ఆధారిత పక్షపాతం** ఏఐ టూల్స్ పనిచేసే విధానం వాటికి శిక్షణ ఇచ్చిన డేటాపై ఆధారపడి ఉంటుంది. ఈ డేటాలో మానవ సమాజంలోని పక్షపాతాలు, వివక్ష (జాతి, లింగ, మతపరమైనవి) ఉంటే, ఏఐ టూల్స్ కూడా అదే వివక్షను పునరుత్పత్తి చేస్తాయి. ఉదాహరణకు, ఒక రిక్రూట్‌మెంట్ ఏఐ టూల్‌ను గతంలో ఉద్యోగాల్లో ఎంపికైన వ్యక్తుల డేటాతో శిక్షణ ఇస్తే, అది అనుకోకుండా పురుషులకు అనుకూలంగా ఉండే అభ్యర్థులను ఎంపిక చేయవచ్చు. ఎందుకంటే, గతంలో చాలావరకు పురుషులే ఎంపికై ఉండవచ్చు. ఈ పక్షపాతం సమాజంలో అసమానతలను మరింత పెంచుతుంది. పత్రికలు ఈ పక్షపాతాల గురించి తక్కువగా ప్రస్తావిస్తాయి, కానీ ఇది ఏఐ సాంకేతికతకు ఒక పెద్ద సవాలు. **పర్యావరణ ప్రభావం:** ఏఐ మోడల్స్‌కు శిక్షణ ఇవ్వడం, వాటిని నడపడం అనేది అపారమైన కంప్యూటింగ్ శక్తిని వినియోగిస్తుంది. ఈ ప్రక్రియకు శక్తివంతమైన సర్వర్‌లు, డేటా సెంటర్లు అవసరం. వీటిని నడపడానికి భారీగా విద్యుత్ వినియోగం అవుతుంది, ఇది కార్బన్ ఉద్గారాలకు దారితీస్తుంది. ఒకే ఏఐ మోడల్‌కు శిక్షణ ఇవ్వడానికి వేల గ్యాలన్ల నీరు, టన్నుల కొద్దీ విద్యుత్ అవసరం అవుతుంది. ఇది పర్యావరణంపై చూపే ప్రతికూల ప్రభావం. అయితే, ఈ పర్యావరణ సమస్య గురించి మీడియాలో చాలా తక్కువగా చర్చ జరుగుతుంది. **కాపీరైట్ మరియు చట్టపరమైన సమస్యలు:** ఏఐ టూల్స్‌కు శిక్షణ ఇవ్వడానికి ఉపయోగించే డేటాలో కొన్నిసార్లు కాపీరైట్ ఉన్న కంటెంట్ ఉంటుంది. ఏఐ సృష్టించిన ఒక చిత్రం, కవిత్వం లేదా పాట అసలైన కళాకారుల హక్కులను ఉల్లంఘిస్తుందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఉదాహరణకు, ఒక ఏఐ చిత్రం ఒక ప్రముఖ కళాకారుడి శైలిని అనుకరించినప్పుడు, అది అసలు కళాకారుడికి ఆర్థికంగా, సృజనాత్మకంగా నష్టం కలిగిస్తుంది. దీనిపై స్పష్టమైన చట్టాలు ఇంకా రూపొందించబడలేదు. ఇది కళాకారులు, సృష్టికర్తలు మరియు ఏఐ డెవలపర్‌ల మధ్య తీవ్రమైన చర్చకు దారితీస్తోంది. **శ్రామిక విప్లవం - మానవ నైపుణ్యాల విలువ:** ఏఐ టూల్స్ పనులను వేగవంతం చేస్తాయనడంలో సందేహం లేదు. కానీ, ఇవి భవిష్యత్తులో అనేక ఉద్యోగాలను ప్రభావితం చేయవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా డేటా ఎంట్రీ, కంటెంట్ రైటింగ్, గ్రాఫిక్ డిజైనింగ్ వంటి రంగాల్లో ఏఐ పాత్ర పెరుగుతోంది. ఇది మానవ నైపుణ్యాల విలువను తగ్గిస్తుందని, శ్రమ మార్కెట్‌లో అస్థిరతకు దారితీస్తుందని కొందరు భయపడుతున్నారు. సృజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యాలు వంటివి మాత్రమే ఏఐకి అందనంత ఎత్తులో నిలబడగలవని నిపుణులు సూచిస్తున్నారు. **భద్రతాపరమైన ముప్పులు:** ఏఐ టూల్స్‌ను మంచి పనులకు ఎలా ఉపయోగించుకోవచ్చో, వాటిని దుర్వినియోగం చేసే ప్రమాదం కూడా ఉంది. ఉదాహరణకు, "డీప్‌ఫేక్" సాంకేతికతను ఉపయోగించి నకిలీ వీడియోలను సృష్టించడం, తప్పుడు సమాచారం వ్యాప్తి చేయడం, సైబర్ దాడులను నిర్వహించడం వంటివి చేయవచ్చు. ఇది సమాజంలో నమ్మకాన్ని దెబ్బతీస్తుంది, వ్యక్తిగత భద్రతకు ముప్పు కలిగిస్తుంది. సైబర్ నేరగాళ్లు ఏఐని ఉపయోగించి మరింత అధునాతనమైన దాడులు చేయగలరు. **ముగింపు:** ఏఐ టూల్స్ నిస్సందేహంగా మానవ పురోగతిలో ఒక ముఖ్యమైన అడుగు. కానీ, వాటిని కేవలం అద్భుతమైన టెక్నాలజీగా మాత్రమే కాకుండా, వాటి వెనుక ఉన్న సంక్లిష్ట సమస్యలను కూడా మనం అర్థం చేసుకోవాలి. పక్షపాతాలను తగ్గించడం, పర్యావరణ ప్రభావాలను నియంత్రించడం, చట్టపరమైన స్పష్టతను తీసుకురావడం మరియు మానవ నైపుణ్యాలను పెంపొందించడం వంటివి భవిష్యత్తులో ఏఐని సురక్షితంగా, బాధ్యతాయుతంగా ఉపయోగించుకోవడానికి కీలకం. పత్రికలు ఈ అంశాలపై మరింత లోతైన చర్చను ప్రారంభించాలి.



**- వార్త రచయిత జనగాం ప్రసాద్ రావు (పూసూరు)ఫోన్: 76720 82695**

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత



**సెప్టెంబర్ 12:-**నేడు మండలంలోని అన్ని విద్యుత్ సబ్ స్టేషన్‌ల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏయి రాజశేఖర్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రుద్రవరం మండల గ్రామ ప్రజలకు మరియు ఆల్ సబ్ స్టేషన్ ఆపరేటర్లకు తెలియజేయడం ఏమనగా 13-09-2025 వ తేదిన రెండవ శనివారం కనుక సబ్ స్టేషన్ మెయింటనెన్స్ కలదు కావున ఉదయం 09-00 గంటల నుండి సాయంత్రం 05-00 గంటల వరకు సప్లై ఉండదు. కావున ప్రజలు సహకరించవలసినదిగా కోరడమైనది. అలాగే త్రీ ఫేస్ సప్లై టైంని కూడా చేంజ్ చేయడం జరిగినది టైం 03-00 టు 09-00 :- 06-00 గంటలు మిగిలిన మూడు గంటల సప్లై షట్ డౌన్ పూర్తి అయిపోయిన తరువాత సప్లై ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. కావున వినియోగదారులు రైతులు గ్రామ ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# స్వాగత దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి



**ఆళ్లగడ్డ సెప్టెంబర్ 12:-** ఆళ్లగడ్డ పట్టణం లోని భూమా శోభ నాగిరెడ్డి మెమోరియల్ కళాశాలలో అగ్రికల్చర్ డిప్లమా, వెటర్నరీ డిప్లమా స్టూడెంట్స్ శుక్రవారం నిర్వహించిన స్వాగత దినోత్సవ కార్యక్రమంలో ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి హాజరయ్యారు. భూమా శోభా నాగిరెడ్డి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బండారు నాగేంద్ర యాదవ్, కాలేజ్ యాజమాన్యం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# యూరియా పంపిణీ ప్రక్రియ, కేజీబివి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లను ఆకస్మికంగా తనిఖీ

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్.**

**మహబూబాబాద్ జిల్లా, సెప్టెంబర్ 12:-** శుక్రవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లాలోని గార్ల , డోర్నకల్ మండలాలో కొనసాగుతున్న యూరియా సరఫరా ప్రక్రియ, కేజీబివి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ లను అకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లాలో కొనసాగుతున్న యూరియా పంపిణీ సరఫరా కార్యక్రమాన్ని ప్రతి ఒక్క అధికారి అంకితభావంతో పనిచేస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పక్కా ప్రణాళిక ప్రకారం యూరియా సరఫరా చేస్తూ వచ్చే యూరియా కు సంబంధించి ముందస్తు సమాచారం ఇస్తూ పూర్తిస్థాయిలో జిల్లా యంత్రాంగం నిమగ్నమై ఉన్నారని, ఈ రోజు గార్ల ప్రాథమిక సహకార సొసైటీ (222), ములకనూరు, (222), డోర్నకల్ మండలం గొల్లచర్ల ప్రాథమిక సహకార సొసైటీలో (333) బస్తాల పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. కేంద్రాల వద్ద రైతులకు త్రాగునీరు, టెంట్లు, సౌకర్యాలు కల్పించడం జరిగిందని అన్నారు. గార్ల కేజీబీవీనీ సందర్శించి తరగతి గదులను, పరిసరాలను, కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, టాయిలెట్స్, లను పరిశీలించారు, పిల్లలకు అందించే డైట్ మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని అందించాలని, సబ్జెక్టుల వారిగా విద్యాబోధనను అందించి ఉత్తమ విద్యార్థిని, విద్యార్థులుగా తీర్చిదిద్దాలని, షెడ్యూల్ ప్రకారం వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు.గార్ల, డోర్నకల్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను తనిఖీ చేసి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను వారిని అడిగి తెలుసుకున్నారు సీజనల్ వ్యాధులు వస్తున్న నేపథ్యంలో సబ్ సెంటర్ పరిధిలో సిద్ధంగా











ఉండాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, మాత శిశు మరణాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్, సిబ్బంది హాజరు వివరాల రిజిస్టర్ లను తనిఖీ చేశారు.పాఠశాలలు, హాస్పిటల్స్ పరిసరాలను ఎప్పటికప్పుడు సానిటేషన్ నిర్వహిస్తూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.జిల్లా వ్యాప్తంగా హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్, లపై ప్రత్యేక దృష్టి పెట్టి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు, రైతులకు యూరియా పంపిణీ విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం నుండి వచ్చే యూరియాను పోలీస్, వ్యవసాయ సహకార అన్ని విభాగాల సిబ్బందితో కలిసి పారదర్శకంగా వేగంగా సరఫరా చేయడం జరుగుతుందని రైతులు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు పడవద్దని ఆయన సూచించారు,ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ప్రత్యేక అధికారులు డిపిఓ హరిప్రసాద్, నరసింహ మూర్తి, స్థానిక తహసీల్దారులు శారద, ఇమ్మానియేల్, ఎంపీడీవో శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అధికారులు రామారావు, మురళీ మోహన్‌లు ఉన్నారు.

# అహోబిలంలో మాజీ ఎమ్మెల్యే గంగుల పూజలు

**ఆళ్లగడ్డ సెప్టెంబర్ 12:-** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి శుక్రవారం పూజలు నిర్వహించారు. ఆయన రాక సందర్భంగా ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయంలో కొలువుదిన శ్రీ ప్రహ్లాద వరద స్వామి అమృతవల్లి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఆయనను ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



# దేశాన్ని దారిలో పెట్టాల్సిన బాధ్యత యువతదే !



ఒకప్పుడు జాతీయ రాజకీయాల్లో దక్షిణాది నేతలదే హవాగా ఉండేది. ఇప్పుడు అంతగా కనిపించడం లేదు. ముఖ్యంగా తెలుగు వారు జాతీయ రాజకీయాల్లో అరుదుగా ఉన్నారు. క్రమంగా ఒక్కొకరే కనుమరుగు అవుతున్నారు. కొత్త తరం రావాల్సి ఉన్నా రావడంలేదు. యువత రాజకీయాల్లో రాణించాల్సి ఉంది. దేశం అనేక సమస్యలు ఎదుర్కొంటున్న వేళ కొత్త తరాన్ని ఆహ్వానించాలి. రాజకీయాల్లో కూడా రిజర్వేషన్లు రావాలి. రిజర్వేషన్లు వస్తేనే పదవులు పట్టుకుని వేలాడుతున్న వారి స్థానంలో కొత్త రక్తం వస్తుంది. సర్పంచ్ నుంచి, ఎమ్మెల్యేలు, ఎంపిలకు కాలపరిమితి విధించుకోవాల్సి ఉంది. దేశం మూస పద్దతిలో నడవడం వల్లనే బంగ్లాదేశం, నేపాల్‌లో తిరుగుబాట్లు వచ్చాయి. నేపాల్‌లో యువతే ముందుకు కదిలింది. రాజకీయ స్వార్థంతో తీసుకున్న నిర్ణయాలను నిరసించడం ద్వారా దేశాన్ని కదిలించారు. దేశం ఏదైనా పదవీకాంక్షతో చేస్తున్న రాజకీయాల వల్ల ఆ దేశం పురోగమించడం లేదు. మనదేశంలోనూ ఇలాంటి సమస్యలే ఉన్నాయి. వీటిని నిలదీయాల్సి ఉంది. అందువల్ల యువతరం కొత్త ఆలోచనలతో రాజకీయాల్లో అడుగు పెట్టాల్సి ఉంది. పివి నరసింహారావు, జైపాల్ రెడ్డి, పర్వతనేని ఉపేంద్ర, సీతారాం ఏచూరి, సురవరం సుధాకర్ రెడ్డి లాంటి నేతల మరణం తరవాత అంతగా ప్రభావితం చేయగలిగిన నేతలు రావడం లేదు. వెంకయ్యనాయుడు పదవీ విరమణ తరవాత రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉన్నారు. దీంతో తెలుగువారి పాత్ర అంతకంతకూ కనుమరుగు అవుతోంది. ముఖ్యంగా జాతీయ రాజకీయాల్లో తెలుగు వారి పాత్ర లేకుండా పోతోంది. పూర్వపు ఎన్‌డిఎలో చంద్రబాబు నాయుడు కన్వీనర్‌గా బాగానే రాణించారు. ఒకప్పుడు ప్రధాని, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి స్థాయికి ఎదిగిన నేతలు ఇప్పుడు అక్కడ కనిపించడం లేదు. చక్రం తిప్పే స్థాయి నుంచి ..ఇప్పుడంతా తెరమరుగు అవుతూ వచ్చారు. గతేడాది సీతారాం ఏచూరి మరణం, మొన్నీ మధ్యనే వయోభారంతో సురవరం సుధాకర్ రెడ్డిల మరణంతో జాతీయస్థాయిలో నిలువగలిగిన నేతలు లేకుండా పోయారు. జాతీయ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన ఎర్రసూరీడు ఏచూరీ కూడా అస్తమించి ఏడాది కావస్తోంది. ఇంతకాలం ఓ తెలుగు నేత ఉన్నాడన్న ధీమా ఉండేది. చిమ్మ చీకటిలో మిణుమిణుకుమంటూ కనిపించే మిణుగురు పురుగులా సీతారం ఏచూరీ కనిపించేవారు. ఆయన జాతీయ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. ఒకప్పుడు సర్వేపల్లి రాధాకృష్ణ, నీలం సంజీవరెడ్డి, పివి నరసింహారావు, కోట్ల విజయ భాస్కర్ రెడ్డి వంటి ఉద్దండులు జాతీయ రాజకీయాల్లో తమదైన ముద్ర వేశారు. తరవాత జైపాల్ రెడ్డి, విద్యాసాగర్ రావు, వెంకయ్యనాయుడు, సురవరం సుధాకర్ రెడ్డి, సీతారాం ఏచూరిలు కనిపించేవారు. ఇప్పుడు ఒక్కొక్కరే అదృశ్యమవుతూ వచ్చారు. ఉపరాష్ట్రపతి పదవి విరమణ తరవాత వెంకయ్య నాయుడు కూడా జాతీయ రాజకీయాలకు దూరంగా ఉన్నారు. కరీంనగర్‌కు చెందిన సిహెచ్ విద్యాసాగర్ రావు కూడా గవర్నర్ పదవి తరవాత ఇంటికే పరిమితం అయ్యారు. సురవరం సుధాకర్ రెడ్డి కూడా సిపిఐ క్రియాశీల రాజకీయాల నుంచి తప్పుకున్నాక, ఇటీవలే మరణించారు. నిజానికి కెసిఆర్ జాతీయ రాజకీయాల్లో కొనసాగివుంటే మంచి నేతగా రాణించేవారు. ఆయన కూతురు కవితను జాతీయ రాజీయాల్లో కొనసగించినా ఆమె మంచి పట్టు సాధించేవారు. ఎందుకంటే కవిత మంచి ఇంగ్లీష్, హిందీ, ఉర్దూలలో మాట్లాడగలిగే సత్తా ఉన్న నేత. కానీ కెసిఆర్ ఎందుకనో ఆ వైపుగా ఆలోచించలేదు. ఇవాళ ఆమె ఢిల్లీ రాజకీయాల్లో ఉండివుంటే బిఆర్‌ఎస్‌కు ఇప్పుడీ దుర్గతి పట్టివుండేది కాదు. కెసిఆర్ స్వార్థ, కుటుంబ రాజకీయాల్లో పడిపోవడం వల్ల తనకున్న అవకాశాలను కోల్పోయారనే చెప్పాలి. తెలంగాణ సాధించిన తరవాత కుటుంబ రాజకీయాలను పక్కన పెట్టివుంటే కెసిఆర్ అద్భుతంగా రాణించే వారు. భాషాపటిమ, వాక్చాతుర్యం కూడా అద్భుతంగా ఉన్న నేతగా కెసిఆర్ దేశ ప్రజలకు సుపరిచితం.కుటుంబ రాజకీయాలతో ఆయన తనకున్న ఇమేజ్‌ను దెబ్బ తీసుకున్నారు. లేకుంటే జాతీయ రాజకీయాల్లో ఓ వెలుగు వెలిగేవారు. నిబద్ద రాజకీయాలు నడపకుంటే రాణించడం కష్టం. నిజాయితీ కూడా చాలా ముఖ్యం. అది లేకుంటే ఎంతటివారైనా కాల ప్రవాహంలో కొట్టుకు పోతారు. కెసిఆర్ తనయ కవిత కూడా మంచి వక్త. ఎంపిగా ఆమె బాగా రాణించారు. కానీ లిక్కర్ స్కామ్ ఆమె రాజకీయ ప్రస్థానంపై బురద జల్లింది. ఆ మరకను చెరిపేసుకోవడం అసాధ్యం. దీంతో ఆమె కూడా ఇక రాణించడం కష్టం. జాగృతి పేరుతో ఆమె రాజకీయాలు చేస్తున్నా..తెలంగాణలో ఆ కుటుంబం మొత్తం అవినీతి పంకిలంలో మునిగిన కారణంగా వారిని నమమడం కూడా కష్టమే. మొత్తంగా ఇప్పుడు జాతీయ రాజకీయాల్లో తెలుగువారు లేని లోటు స్పష్టంగా కనిపిస్తోంది. దీనిని పూడ్చాల్సిన బాధ్యత మనపైనే ఉంది. జాతీయ రాజకీయాల్లో మనపాత్ర లేకుంటే ఉత్తరాది వారి పెత్తనం సాగనుంది. ఇప్పటికే బిజెపిలో కేవలం గుజరాత్ పెత్తనమే సాగుతోంది. దేశంపై వారిద్దరే అజమాయిషీ చెలాయిస్తున్నారు. అమిత్ షాకు ఇంగ్లీష్ అంతగా వచ్చినట్లు ఎక్కడా చూడలేదు. కానీ హోంమంత్రిగా నెట్టుకు వస్తున్నారు. జాతీయ రాజకీయాల్లో రాణించాలంటే హిందీ, ఆంగ్లంపై పట్టుతో ముందుకు సాగాల్సి ఉంటుంది. అలాగే దేశ రాజకీయాలను ఔపోసన పట్టాలి. సమస్యలపై అవగాహన ఉండాలి. వాటిపై పోరాటం చేసే సత్తా ఉండాలి. అప్పుడే రాణించగలరు. తెలుగుదేశం నుంచి కేంద్ర విమానాయన మంత్రి బాధ్యతలు నిర్వహిస్తున్న రామ్మోహన్ నాయుడు కొంత లోటు పూడ్చే అవకాశాలు లేకపోలేదు. అయితే పార్టీ ఆయనకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చినప్పుడే ఇది సాధ్యం. ఎందుకంటే రామ్మోహన్ నాయుడు కూడా బాగా చదువుకున్న వాడే కాకుండా యువకుడు. చంద్రబాబు ఆయనకు బాగానే ప్రోత్సాహం ఇస్తున్నారు. ఇంగ్లీష్, హిందీలపై బాగా పట్టు సాధించారు. సమస్యలపై అవగాహన ఉంది. అనర్గళంగా మాట్లాడే స్వభావం ఉంది. పార్లమెంటులో చర్చల్లో ఆయన బాగా రాణిస్తున్నారు. ఢిల్లీ స్థాయిలో పార్టీ వ్యవహారాల్లో కూడా రామ్మోహన్ నాయుడును ప్రోత్సహిస్తే తెలుగుదేశం పార్టీకి మంచి బలం లభించగలదు. తెలంగాణ కు చెందిన కెఆర్ సురేశ్ రెడ్డి కూడా మంచి వక్త. హిందీ, ఇంగ్లీష్‌లలో కూడా ఆయన దిట్ట. కానీ బిఆర్‌ఎస్ ఆయన వాణిని వినియోగంచుకోవడం లేదు. ఇకపోతే దక్షిణాదికే వస్తే...నిర్మలా సీతారామన్ కూడా మంచి వక్త. సమస్యలపై అవగాహన ఉన్న నేత. ఆంగ్లం, హిందీల్లో బాగా పట్టుంది. అయితే ఆమె కేవలం రబ్బర్ స్టాంప్ రాజకీయాలకు అలవాటు పడ్డారు. పార్టీ లైన్ కన్నా, మోడీ లైన్‌లోనే ఆమె మసలుకోవాల్సి ఉంది. ఈక్రమంలో యువత రాజకీయాల్లో రావడానికి మంచి అవకాశం ఉంది. అందుకు ప్రస్తుతం ఖాళీ కూడా ఉంది. దీనిని పూడ్చగలిగే సత్తా ఉన్న నేతలు ముందుకు సాగితే మంచిది.

## విశాఖవాసుల కొంగుబంగారం

**● కనకమహాలక్ష్మి అమ్మవారు**




**విశాఖపట్టణం,సెప్టెంబర్12:** శరన్నవరాత్రుల్లో విశాఖ శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేపడతారు. విశాఖవాసుల కొంగుబంగారం శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారు. ఉత్తరాంధ్ర వాసులకే గాక సకల తెలుగు జనావళికి సత్యం గల తల్లిగా, కల్పవల్లిగా కోరిన వరాలిచ్చే అమృతమూర్తిగా భాసిల్లుతోంది. బంగారం కొన్నా వెండి కొన్నా తమ ఇంట వివాహ వేడుకలు జరుగుతున్నా బిడ్డ పుట్టినా విశాఖ ప్రాంతవాసులు ఆ విశేషాన్ని కనకమహాలక్ష్మికి నివేదించి, ఆశీస్సులు అందుకోవడం ఇక్కడి ఆచారం. ఇది గోపురం లేని గుడి. మూలవిరాట్టుకు భక్తులు స్వయంగా పూజలు నిర్వహించుకోవడం ఈ క్షేత్ర విశిష్టత. ఏ వేళలో అయినా దర్శించుకునేందుకు వీలుగా 24 గంటలూ తెరిచి ఉంచే ఆలయం ఇది. ఈ అమ్మవారిని సేవించుకున్నా, స్మరించుకున్నా సకల ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని నమ్మకం. కనకమహాలక్ష్మి అమ్మవారు ఈ ప్రాంతాన్ని పాలించిన విశాఖ రాజుల ఇలవేల్పు. ఆమె నెలకొన్న ఈ ప్రాంతంలో ఒకప్పుడు విశాఖ రాజుల కోటబురుజు ఉండేదని, అందుచే తల్లి ఉన్న ఈ ప్రాంతాన్ని బురుజుపేటగా పిలుస్తున్నారు. కనకమహాలక్ష్మి ఆలయం మొదటి నుంచీ ప్రస్తుతం ఉన్న ప్రాంతంలోనే ఉంది. 1912 కాలంలో వీధి వెడల్పు చేస్తున్నప్పుడు అమ్మ వారి విగ్రహం కదపకుండా వీధి మధ్యలోనే ఉంచేసినా 1917లో రోడ్డు మధ్యభాగం నుంచి 30 అడుగుల దూరంలో ఒక మూలగా జరిపారు. అప్పుడే విశాఖలో ప్లేగు వ్యాధి ప్రబలింది. దీంతో ప్రజలు భయభ్రాంతులై అమ్మవారి విగ్రహాన్ని కదిలించడం వల్లే ఈ విపత్తు జరిగిందని భావించి అమ్మవారి విగ్రహాన్ని యథాస్థానంలోకి చేర్చారు. దాంతో ప్లేగు వ్యాధి తగ్గి జనం స్వస్థత చెంది ఇదంతా అమ్మవారి మహాత్మ్యం వల్ల జరిగిందన్న ప్రగాఢ విశ్వాసం ప్రబలింది. అప్పటి నుంచి ప్రజలు అమ్మవారికి ఇతోధికంగా పూజలు చేయడం ప్రారంభించారు.

## సమకాలీన రాజకీయాల్లో సమున్నత నేత

**దేశం కోసం పరితపించిన సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా నివాళి**

**హైదరాబాద్,సెప్టెంబర్12:** సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరి మరణించి అప్పుడే ఏడాది పూర్తయ్యింది. గతేడాది సెప్టెంబర్ 12 మరణించిన ఏచూరి జాతీయ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. ఆయన పోయిన ఏడాది లోపే ఇటీవల సిపిఐ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి కూడా వయోభారంతో గతించారు. కానీసీతారం మాత్రం అనూహ్యంగా మరణించారు. ఇకపోతే సీతారాం ఏచూరి మరణం తెలుగువారికి తీరని లోటు. నిబద్ద రాజకీయాలకు ఆయన పెట్టింది పేరు. అహంకారం కనిపించని మృదుస్వభావిగా జాతీయ రాజకీయాల్లో రాణించారు. సిపిఎం లాంటి పార్టీకి సారథిగా రాణించడం ఆషామాషీ వ్యవహారం కాదు. సమకాలీన రాజకీయాల్లో మంచి పట్టు ఉండడంతో పాటు, పలు భాషల్లో ప్రావీణ్యం సంపాదించడం, ముక్కుసూటిగా మాట్లాడడం, అవసరమున్నంత మేరకే మాట్లాడడం ద్వారా జాతీయ రాజకీయాల్లో ఏచూరి తనదైన ముద్ర వేసారు. జీవితంలో ఆయన ఎక్కడా రాజీపడలేదు. దేశ సమస్యలపై పోరాటం విషయంలో ఆయన రాజీలేని ధోరణితోనే రాజకీయాలు సాగించారు. సంకీర్ణ రాజకీయాలలో సీపీఐ (ఎం) నిర్వహించిన పాత్ర ఎనలేనిది. దానిని ఏచూరి మరింతగా ముందుకు తీసికెళ్లారు. 1996లో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం కోసం కాంగ్రెస్ నేత పి. చిదంబరంతో కలిసి కనీస ఉమ్మడి కార్యక్రమం ముసాయిదాను రూపొందించారు. 2004లో యూపీఏ ప్రభుత్వ ఏర్పాటు సమయంలో సంకీర్ణ కూటమి నిర్మాణంలో క్రియాశీలక పాత్ర పోషించారు. ప్రజల ప్రాథమిక హక్కుల పరిరక్షణ కోసం ఆయన అలుపెరుగని పోరాటం చేశారు. 'భిన్నత్వంలో ఏకత్వం' అనే సిద్దాంతాన్ని విశ్వసించారు. దేశంలో ఎక్కడ హింస జరిగినా దానికి వ్యతిరేకంగా గళం విప్పే వారు. పార్టీ అంతర్జాతీయ విభాగానికి ఏచూరి నేతృత్వం వహించారు. పలు సోషలిస్ట్ దేశాలలో పార్టీ మహాసభలు జరిగినప్పుడు సౌహార్ధ ప్రతినిధిగా ఆయన హాజరయ్యేవారు.ఏచూరి 2005లో పశ్చిమ బెంగాల్ నుండి రాజ్యసభకు ఎన్నికయ్యారు. అనేక కీలక అంశాలను పార్లమెంట్ దృష్టికి తెచ్చే వారు. ముఖ్యమైన విషయాలపై ప్రశ్నలు సంధించే వారు. పార్లమెంట్ సమావేశాలకు తరచూ అంతరాయం కలిగిస్తున్నారంటూ పాలక పక్షం విమర్శలు చేస్తుంటే 'సమావేశాలకు ఆటంకం కలిగిస్తున్నాయని ప్రతిపక్షాలను నిందించడం ద్వారా ప్రభుత్వం తన బాధ్యతల నుండి తప్పించుకోలేదు' అని బదులిచ్చారు. పార్లమెంటును అడ్డుకోవడం ప్రజాస్వామ్యంలో చట్టబద్ధమైన పక్రియ అని చెప్పారు. భారత్-అమెరికా అణు ఒప్పందం కోసం సంప్రదింపులు జరుగుతున్న సమయంలో దానికి తమ పార్టీ విధించిన అన్ని షరతులను ఏచూరి రాజ్యసభలో ప్రస్తావించారు. జెఎన్‌యూ విద్యార్థిగా ప్రస్థానం మొదలు పెట్టిన సీతారం ఏచూరి సిపిఎం పార్టీకి జనరల్ సెక్రటరీగా అద్వితీయమైన భూమిక పోషించారు. భారత రాజకీయాల్లో తనకంటూ ఓ పేజీని లిఖించుకున్నారు. ఆయన పాత్ర చిరస్మరణ ీయం.ఏచూరి తెలుగువాడు కావడం మనకు గర్వరాణం.



# జిల్లాల్లో కదులుతున్న బిఆర్‌ఎస్ పునాదులు

**ఆజ్యం పోస్తున్న కాషాయ నేతలు**

**హైదరాబాద్,సెప్టెంబర్12:** పలు జిల్లాల్లో గులాబీదళం టిఆర్‌ఎస్‌లోనూ అసంతృప్తి జ్వాలలు కనిపిస్తున్నాయి. పైకి కనిపించనంతగా నివురుగప్పిన నిప్పులా ఉన్నాయి. పార్టీ అగ్రనేతల అవినీతి కారణంగా దాని పతనం స్పష్టంగా కనిపిస్తోంది. కాళేశ్వరం, ఫార్ములా రేస్, గొర్రెల కుంభకోణం, చెరువులు, మిషన్ భగీరథ ఇలా అన్ని కేసులకు సంబంధించి చర్చ గ్రామస్థాయిలో జోరుగా సాగుతోంది.నిప్పులేనిదే పొగరాదన్న రీతిలో సాగుతోంది. దీనికితోడు ఇక్కడా బిజెపి చాపకిందనీరులా మెల్లగా ఆజ్యం పోస్తోంది. అసంతృప్త నేతలను బుజ్జగిస్తోంది. ఈ అవినీతి పార్టీలో ఉంటూ సమాధానం చెప్పుకోలేక కిందిస్థాయిలో నేతలు అపసోపాలు పడుతున్నారు. ఓ రకంగా చెప్పాలంటే బిఆర్‌ఎస్ పై అవినీతి బురద స్పష్టంగా కనిపిస్తోంది. దీంతో పార్టీలో రెండోశ్రేణి నాయకత్వం కొంత ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కొంటోంది. బిఆర్‌ఎస్‌లో మంత్రులు, మాజీమంత్రులు అసంతృప్తి రాగం వినిపిస్తున్న క్రమంలో జిల్లా రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కేసీఆర్ గత ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన జోగు రామన్న.. మంత్రిపదవి కోల్పోయాక పెద్దగా చురుకుగా ఉండడం లేదు. తొలిదశలో ఉమ్మడి ఆదిలాబాద్ నుంచి నిర్మల్ ఎమ్మెల్యే ఇంద్రకరణ్‌రెడ్డికి మాత్రమే చాన్స్ దక్కింది. ఇప్పటికే ఇంద్రకరణ్, వేణుగోపాలాచారిలో బిఆర్‌ఎస్‌ను వీడారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో జరుగుతున్న పరిణామాలపై బిజెపి వర్గాలు కన్నేసినట్లు సమాచారం. పదవులు లేకుండా,ప్రాధాన్యం లేకుండా ఉన్న నేతలపై బిజెపి నేతలు దృష్టి సారించారని సమాచారం. పలు జిల్లాల్లో బిసిలకు టిక్కెట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వంలో ఉన్నా లేకున్నా పదవులు దక్కక పోవడంపై పలువురు నేతలు అసంతృప్తితో ఉన్నట్టుగా వార్తలు వెలువడ్డాయి. గులాబీ కోటలో ముళ్లు గుచ్చుకుంటున్నాయి. కొందరు మెల్లగా స్వరం పెంచుతున్నారు. బిజెపి గాలం వేస్తోందన్న భయాలు ఉన్నాయి. నివురుగప్పిన నిప్పులా ఉన్న అసమ్మతి జ్వాలలు ఎప్పుడైనా దహించే ప్రమాదం లేకపోలేదు. రాజకీయాల్లో ఎల్లకాలం ఒకేలా ఉంటారని అనుకోవడానికి లేదని అంటున్నారు. మొత్తంగా ఈ పరిస్థితిని బిజెపి జాగ్రత్తగా గమనిస్తోంది. ఈ నేపథ్యంలోనే పలువురు బిఆర్‌ఎస్ సీనియర్ నేతలు పార్టీని వీడతారని సోషల్ మీడియాలో ప్రచారం సాగుతుంది. దీంతో కొందరు నేతలు మీడియాకు ముందుకు వచ్చి వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. అలాగే మాజీ మంత్రి రాజయ్య కూడా కడియం శ్రీహరి లక్ష్యంగా తన అసంతృప్తిని వెళ్ల గక్కుతున్నారు. ఇప్పటికే బాహాటంగా విమర్శలు చేశారు. మొత్తంగా గులాబీకోటలో ఏదో జరుగుతుందన్న ప్రచారం మాత్రం ఊపందుకుంది. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పనిచేయడంతో పాటు పార్టీకి నమ్మిన బంటుగా ఉన్న పలువురు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నది నిజం.పార్టీ కోసం ఎంతచేసినా పక్కన పెడుతున్నారని ఆయన అనుచరులు వాపోతున్నారు. మొత్తంగా ఇప్పుడు అసంతృప్త నేతల వ్యవహారం జిల్లాల్లో చర్చనీయాంశంగా మారింది. ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేమని అంటున్నారు. బిజెపి నేతలు మాత్రం కాచుకుని కూర్చున్నారు. ఇకపోతే అవినీతి కేసుల్లో కెటిఆర్, హరీష్ రావులు అరెస్ట్ అయితే పరిస్థితి మరింత తారుమారు కావచ్చు.

# పాకిస్తాన్‌తో మ్యాచ్‌లో కుల్దీప్ యాదవ్ ఆడేనా

ఆసియా కప్ లో శుభారంభం చేసిన టీమిండియా ఇప్పుడు పాకిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌కు సిద్ధమవుతోంది. రెండు దేశాలకు ఇది ప్రతిష్టాత్మకమైన మ్యాచ్. కాబట్టి, రెండు జట్లు గెలవాల్సిన ఒత్తిడిలో ఉన్నాయి. అందువల్ల, రెండు జట్లు బలమైన జట్టుతో మైదానంలోకి దిగనున్నాయి. ఇదిలా ఉండగా, టీమిండియా గురించి మాట్లాడితే, యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో ఒకే ఓవర్‌లో 3 వికెట్లు తీసిన కుల్దీప్ యాదవ్‌కు పాకిస్థాన్‌తో జరిగే జట్టులో చోటు దక్కడం సందేహమేనని సంజయ్ మంజ్రేకర్ అన్నారు. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో యూఏఈ జట్టు కేవలం 57 పరుగులకే ఆలౌట్ అయింది. ఇంత తక్కువ స్కోరుకే జట్టును ఆలౌట్ చేయడంలో కీలక పాత్ర పోషించిన కుల్దీప్ 2.1 ఓవర్లలో కేవలం 7 పరుగులకు 4 వికెట్లు తీసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. అయితే, తదుపరి మ్యాచ్‌లో కుల్దీప్‌కు అవకాశం లభించదని సంజయ్ మంజ్రేకర్ సోషల్ మీడియాలో ఒక పోస్ట్‌ను షేర్ చేశాడు. ప్రముఖ వ్యాఖ్యాత సంజయ్ మంజ్రేకర్ తన %శ% ఖాతాలో 'ఒకే ఓవర్‌లో 3 వికెట్లు తీసిన తర్వాత కుల్దీప్ యాదవ్ తదుపరి మ్యాచ్ ఆడకపోవచ్చు' అని రాసుకొచ్చాడు. ఇంత మంచి ప్రదర్శన ఇచ్చినప్పటికీ, కుల్దీప్ తదుపరి మ్యాచ్‌లో అవకాశం రాకపోవచ్చు అని మంజ్రేకర్ ఎందుకు అన్నాడోనని మీరందరూ ఆలోచిస్తుండవచ్చు. కానీ సమాధానం ఏమిటంటే, మంజ్రేకర్ ఈ పోస్ట్‌ను టీమిండియా మేనేజ్‌మెంట్‌ను ఎగతాళి చేస్తూ షేర్ చేశాడన్నమాట. నిజానికి, మంజ్రేకర్ ప్రకటన వెనుక కారణం టీం ఇండియాలో కుల్దీప్ కెరీర్. కుల్దీప్ 2017 లో టీం ఇండియా తరపున అరంగేట్రం చేశాడు. కానీ, అప్పటి నుంచి చాలాసార్లు జట్టు నుంచి తొలగించారు. చాలా సందర్భాలలో, అతని మంచి ప్రదర్శన ఉన్నప్పటికీ, అతను ప్లేయింగ్ 11 నుంచి లేదా జట్టు నుంచి తొలగించారు. ముఖ్యంగా టెస్ట్ క్రికెట్‌లో అతని ప్రస్థానం ప్రశ్నార్థకంగా మారింది. 2019 లో, ఆస్ట్రేలియాతో జరిగిన సిడ్నీ




టెస్ట్‌లో 5 వికెట్లు పడగొట్టినప్పటికీ, అతన్ని తొలగించారు. ఆ తర్వాత 2021 లో, అతనికి 1 టెస్ట్ మ్యాచ్ మాత్రమే ఆడే అవకాశం లభించింది. ఆ తర్వాత డిసెంబర్ 2022 లో, అతనికి మళ్ళీ ఆడే అవకాశం లభించింది. బంగ్లాదేశ్‌తో జరిగిన ఆ మ్యాచ్‌లో కుల్దీప్ మళ్లీ 5 వికెట్లు పడగొట్టాడు. అయినప్పటికీ, అతన్ని తొలగించారు. 2024లో నేరుగా జట్టులోకి తిరిగి వచ్చిన కుల్దీప్, గత సంవత్సరం మంచి ప్రదర్శన ఇచ్చినప్పటికీ ఆస్ట్రేలియా పర్యటన, ఆ తరువాత ఇంగ్లాండ్ పర్యటనలో ఒక్క టెస్ట్ మ్యాచ్ కూడా ఆడే అవకాశం రాలేదు. అదేవిధంగా, గత సంవత్సరం జరిగిన టీ20 ప్రపంచ కప్‌లో, అతనికి గ్రూప్ దశ మ్యాచ్‌లలో ఆడే అవకాశం రాలేదు. సూపర్-4 రౌండ్‌లో ఆడే అవకాశం వచ్చినప్పుడు అతను అద్భుతంగా రాణించాడు. దీని కారణంగా, అతని మంచి ప్రదర్శన తర్వాత టీం ఇండియా మేనేజ్ మెంట్ చాలాసార్లు కుల్దీప్‌ను జట్టు నుంచి తప్పించడానికి ప్రయత్నించింది. అందుకే మంజ్రేకర్ అలాంటి పోస్ట్‌ను షేర్ చేశాడు.

# మనం మ్యాచ్ గెలుస్తామని నమ్మకం ఉంది

## పదే పదే మ్యాచ్ రద్దు చేయాలని అడగకూడదు

## టీమ్‌ఇండియా దిగ్గజం కపిల్ దేవ్



2025 ఆసియా కప్‌లో భారత్- పాకిస్థాన్ మ్యాచ్ కోసం క్రికెట్ లవర్స్ ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. మరో రెండు రోజుల్లో ఈ మోస్ట్ అవెయిటెడ్ మ్యాచ్ జరగనుంది. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా ఆదివారం (సెప్టెంబర్ 14)న రాత్రి 8 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది. దీంతో అందరి కళ్లీ ఈ పోరుపైనే ఉన్నాయి. టోర్నీ మొత్తంలో ఇదే హై వోల్టేజ్ మ్యాచ్ అనడంలో సందేహం లేదు. అయితే ఈ ఫైట్ కోసం ఓవైపు ఫ్యాన్స్ వెయిట్ చేస్తుంటే, మరోవైపు ఈ మ్యాచ్‌ను రద్దు చేయాలంటూ మరికొందరు అభిమానులు సోషల్ మీడియాలో ట్రెండ్ చేస్తున్నారు. పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో పాక్‌తో టీమ్‌ఇండియా క్రికెట్ ఆడవద్దంటూ కొందరు పోస్టులు షేర్ చేస్తున్నారు. మ్యాచ్‌ను రద్దు చేయాలంటూ కోరుతున్నారు. అయితే ఈ కాంట్రవర్సీపై టీమ్‌ఇండియా దిగ్గజం కపిల్ దేవ్ స్పందించారు. షెడ్యూల్ ప్రకారం ఈ మ్యాచ్ జరగనివ్వాలని కపిల్ దేవ్ ఫ్యాన్స్‌ను కోరాడు. పదే పదే మ్యాచ్ రద్దు చేయాలని అడగకూడదని అన్నాడు. మ్యాచ్‌ను రద్దు చేయడం బీసీసీఐ చేతుల్లోనో, పీసీబీ చేతుల్లోనో లేదని చెప్పాడు. ఆ నిర్ణయం తీసుకోవాల్సింది ఇరుదేశాల ప్రభుత్వాలని కపిల్ దేవ్ రీసెంట్‌గా మీడియాతో చిట్‌చాట్‌లో పేర్కొన్నాడు. "ఇది అద్భుతమైన జట్టు. టీమ్‌ఇండియాకు గుడ్ లక్. మనం మ్యాచ్ గెలుస్తామని నమ్మకం ఉంది. మన టీమ్ ట్రోఫీతో ఇంటికి తిరిగివస్తుందని ఆశిస్తున్నా. ఆటపైనే పూర్తిగా దృష్టి పెట్టండి. మ్యాచ్ నెగ్గడంపైనే ఫోకస్ ఉంచండి. మీ పని క్రికెట్ ఆడడమే. ఎవరూ కూడా మ్యాచ్ ఆడడాన్ని పెద్ద సమస్యగా మార్చకండి. ప్రభుత్వం తమ పని తాము చేసుకుంటుంది. ఆటగాళ్లు మీ పని మీరు చేయండి" అని కపిల్ దేవ్ అన్నాడు. కాగా, ఈ మ్యాచ్‌ను ఆపాలని కొందరు ఇటీవల సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించారు. మ్యాచ్ జరగాడానికి కొన్ని రోజులే ఉన్న నేపథ్యంలో తమ పిటిషన్‌ను త్వరగా విచారించాలని పిటిషన్లు విజ్ఞప్తి చేశారు. అయితే దానికి కోర్టు నిరాకరించింది. ఇది క్రికెట్ మ్యాచ్ మాత్రమే. ఇందులో తొందరేం లేదని కోర్టు పేర్కొంది. పహల్గామ్ టెర్రర్ ఎటాక్ తర్వాత భారత్- పాక్ మధ్య రాజకీయ సంబంధాలు మరింత క్షీణించాయి. దీంతో ఆసియా కప్ షెడ్యూల్ ప్రకటించినప్పటి నుంచి టోర్నీలో భారత్- పాక్ మ్యాచ్ ఉండడాన్ని కొందరు తప్పుబడుతున్నారు. ఈ పోరును బాయ్‌కట్ చేయాలంటూ ట్రెండ్ చేస్తున్నారు. అయితే ద్వైపాక్షిన సిరీస్‌లు తప్పా, మల్టీనేషనల్ టోర్నీల్లో పాక్‌తో ఆడేందుకు భారత ప్రభుత్వ పాలసీకి తాము కట్టుబడి ఉన్నామని బీసీసీఐ ఇప్పటికే స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే భారత్ మల్టీనేషనల్ టోర్నీల్లోనే పాక్‌తో ఆడుతుంది. ద్వైపాక్షిక సిరీస్‌ల్లో ఎప్పటిలాగే నిషేధం కొనసాగుతుంది. కాగా, ఈ టోర్నీలో గడిచిన 16 ఎడిషన్లలో మొత్తం 19సార్లు ఢీ కొట్టాయి. ఇందులో భారత్ అత్యధికంగా 10 మ్యాచ్‌ల్లో నెగ్గింది. పాకిస్థాన్ ఆరు మ్యాచ్‌ల్లోనే విజయం సాధించింది. మరో 3 మ్యాచ్‌ల్లో ఫలితం తేలలేదు.

# షాహిద్ అఫ్రిదీ వివాదాస్పద వ్యాఖ్యలు



భారత్, పాకిస్థాన్ మ్యాచ్‌కి ముందు పాక్ మాజీ క్రికెటర్ షాహిద్ అఫ్రిదీ వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడు. ఆసియా కప్ 2025లో భాగంగా ఈ నెల 14న అంటే ఆదివారం దుబాయ్ వేదికగా భారత్, పాక్ జట్లు తలపడనున్నాయి. ఈ క్రమంలో ఓ టీవీ షోలో పాల్గొన్న అఫ్రిదీ టీమిండియా మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్‌పై పరోక్షంగా విమర్శలు గుప్పించాడు. కొంతమంది టీమిండియా క్రికెటర్లు తాము భారతీయులం అని నిరూపించుకునేందుకు ఆరాట పడుతున్నారని అన్నాడు. అలాగే పాకిస్థాన్‌తో భారత్ క్రికెటర్ ఆడేందుకు వేదికలు, టోర్నమెంట్లు అంటూ భారత్ సాకులు చెబుతోందని విమర్శించారు. ఇలా ద్వంద్వ వైఖరి అవలంభించడం సరికాదని అన్నాడు. ఆసియా కప్‌లో పాకిస్థాన్‌తో మ్యాచ్ ఆడొద్దనే డిమాండ్ వ్యక్తం అయినప్పటికీ.. బీసీసీఐ పాక్‌తో మ్యాచ్‌కు ఓకే చెప్పింది. కానీ, అంతకంటే ముందు రిటైర్డ్ ఆటగాళ్లు పాల్గొన్న లెజెండ్స్ టోర్నీలో మాత్రం భారత మాజీ క్రికెటర్లు పాకిస్థాన్‌తో మ్యాచ్ ఆడేందుకు నిరాకరించారు. లీగ్ దశలో ఒక మ్యాచ్‌లో, అలాగే సెమీ ఫైనల్ మ్యాచను పాకిస్థాన్‌తో ఆడాల్సి ఉండగా.. యువరాజ్ సింగ్ కెప్టెన్సీలోని టీమిండియా తమకు దేశం ముఖ్యం అంటూ పాకిస్థాన్‌తో మ్యాచ్‌ను రద్దు చేసుకుంది. దీనిపై ఆ టోర్నీలో పాక్ కెప్టెన్‌గా వ్యవహరించిన అఫ్రిదీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. అప్పుడు ఆడని వాళ్లు, ఇప్పుడు ఆసియా కప్‌లో పాకిస్థాన్‌తో ఎలా ఆడతారంటూ ప్రశ్నించాడు. ఈ ద్వంద్వ వైఖరి సరికాదని, పూర్తిగా పాకిస్థాన్‌తో క్రికెట్ ఆడటమే మానుకోవాలని కూడా అన్నాడు.

# బంగ్లా చేతిలో హాంకాంగ్ ఓటమి

ఆసియా కప్ లో బంగ్లాదేశ్ శుభారంభం చేసింది. గురువారం అబుధాబిలోని షేక్ జయేద్ స్టేడియంలో జరిగిన మ్యాచ్ లో హాంకాంగ్ పై ఏడు వికెట్లతో గెలుపొందింది. అన్ని రంగాల్లో రాణించిన బంగ్లా.. కంఫర్టబుల్ విక్టరీని తన సొంతం చేసుకుంది. అంతకుముందు టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన హాంకాంగ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 143 పరుగులు చేసింది. మిడిలార్డర్ బ్యాటర్ నిజాఖత్ ఖాన్ (40 బంతుల్లో 42, 2 ఫోర్లు, 1 సిక్సర్) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. తస్కిన్ అహ్మద్, తంజిమ్ హసన్ షకీబ్, రిషాద్ హుస్సేన్ లకు తలో రెండు వికెట్లు లభించాయి. అనంతరం టార్గెట్ ను 17.4 ఓవర్లలోనే మూడు వికెట్లు కోల్పోయి 144 పరుగులు చేసి, బంగ్లా ఛేదించింది. లిటన్ దాస్ కెప్టెన్ ఇన్నింగ్స్ (39 బంతుల్లో 59, 6 ఫోర్లు, 1 సిక్సర్)తో సూపర్ ఫిఫ్టీ కొట్టి, టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో అతీఖ్ ఇక్బాల్ కు రెండు వికెట్లు దక్కాయి. ఈ ఫార్మాట్ లో హాంకాంగ్ పై బంగ్లాకిదే తొలి విక్టరీ



కావడం విశేషం. ఇక ఈ పరాజయంతో హాంకాంగ్ దాదాపుగా టోర్నీ నుంచి నిష్క్రమించింది. తొలి మ్యాచ్ లో ఆఫ్గానిస్తాన్ చేతిలోనూ ఓడిన హాంకాంగ్.. రెండు పరాజయాలతో అట్టడుగున నిలిచింది. ఏదైనా అద్భుతం జరిగితే తప్ప, ఆ జట్టు ఇంటిముఖం పట్టడం ఖాయమే. టాస్ గెలిచి ప్రత్యర్థిని బ్యాటింగ్ కు ఆహ్వానించిన బంగ్లాకు బౌలర్లు చక్కని సహకారం అందించారు. వరుస విరామాల్లో వికెట్లు తీస్తూ, ప్రత్యర్థిపై పై చేయి సాధించేలా చేశారు. ఈ ఇన్నింగ్స్ లో ఒక్క ఫిఫ్టీ భాగస్వామ్యం కూడా లేక పోవడం విశేషం. నిజఖత్ తోపాటు ఓపెనర్ జీషాన్ అలీ (30), కెప్టెన్ యాసిమ్ ముర్తుజా (28) మాత్రమే కాస్త ఫర్వాలేదనిపించారు. మిగతా వాళ్లు బ్యాట్లు ఎత్తేయడంతో హాంకాంగ్ ఓ మాదిరి స్కోరుకే పరిమితమైంది. దీంతో ప్రత్యర్థి ముందు కాస్త చిన్న టార్గెట్ నే నిర్దేశించింది. ఇక చిన్న టార్గెట్ తో బరిలోకి దిగిన బంగ్లాకు శుభారంభం దక్కలేదు. ఆరంభంలోనే ఓపెనర్లు పర్వేజ్ హుస్సేన్ ఈమన్ (19), తంజిద్ హసన్ (14) వికెట్లను కోల్పోయింది. వన్ డౌన్ బ్యాటర్ గా బరిలోకి దిగిన కెప్టెన్ లిటన్ దాస్ తన సత్తా చాటాడు. తౌహిద్ హృదయ్ (36 బంతుల్లో 35 నాటౌట్, 1 ఫోర్) తో కలిసి ఇన్నింగ్స్ నిర్మించాడు. ఒక ఎండ్ లో తౌహిద్ యాంకర్ రోల్ పోషించగా, దాస్ మాత్రం కాస్త వేగంగా ఆడాడు. ప్రత్యర్థి బౌలర్లను సునాయసంగా ఎదుర్కొన్న దాస్.. 33 బంతుల్లోనే ఫిఫ్టీ కొట్టాడు. ఈ క్రమంలో మూడో వికెట్ కు 95 పరుగులు జోడించాక, ఆఖర్లో దాస్ ఔటయ్యాడు. ఆ తర్వాత జాకీర్ అలీ తో కలిసి తౌహిద్ మిగతా లాంఛనాన్ని పూర్తి చేశాడు. అర్ద సెంచరీ చేసిన దాస్ కే ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. తర్వాత మ్యాచ్ లో శనివారం (ఈనెల 13న) శ్రీలంకతో బంగ్లా, సోమవారం (ఈనెల 15న) శ్రీలంకతోనే హాంకాంగ్ తలపడనుంది.

# ప్రభుత్వం సలహా మేరకు నడుచుకుంటాం

## ● భారత్-పాక్ మ్యాచ్‌పై అరుణ్ ధుమాల్



ఆసియా కప్ 2025లో భాగంగా భారత్, పాకిస్థాన్ జట్లు తలపడనున్నాయి. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా ఉగ్రవాదుల ఏరివేతే లక్ష్యంగా భారత్ నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ తర్వాత ఈ రెండు దేశాలు తలపడటం ఇదే తొలిసారి. ఈ నేపథ్యంలో భారత్-పాక్ మ్యాచ్‌పై ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్ ఓ కీలక ప్రకటన చేశారు. ప్టెంబర్ 14న భారత్, పాకిస్థాన్ మధ్య ఆసియా కప్ 2025లో భాగంగా కీలక మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ కోసం ఇప్పటికే సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. భారత జట్టు ఇప్పటికే టోర్నమెంట్‌లో తన ప్రయాణాన్ని ప్రారంభించింది. సెప్టెంబర్ 10న యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో భారత్ 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి శుభారంభం చేసింది. అయితే ఈ భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌ను చాలా మంది వ్యతిరేకిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్ దీనిపై తన అభిప్రాయానని వెల్లడించారు. అరుణ్ ధుమాల్ మాట్లాడుతూ.. " ఆసియా కప్ కోసం భారత జట్టుకు నా శుభాకాంక్షలు. ద్వైపాక్షిక మ్యాచ్‌ల విషయంలో పాకిస్తాన్‌తో ఆడబోమని ప్రభుత్వం తమ వైఖరిని స్పష్టం చేసింది. అయితే ఏసీసీ లేదా ఐసీసీ టోర్నమెంట్లు ఉన్నప్పుడు మనం వాటిలో పాల్గొనాల్సి ఉంటుంది. అందుకే మనం ప్రభుత్వం సలహా మేరకు నడుచుకుంటాం" అని తెలిపారు. అరుణ్ ధుమాల్‌తో పాటు దేశంలోని అనేక ప్రముఖులు భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌పై తమ స్పందనలు తెలియజేశారు. ఆసియా కప్ చరిత్రను చూస్తే భారత్ అత్యధిక సార్లు టైటిల్‌ను గెలుచుకుంది. ఇప్పటివరకు టీమిండియా మొత్తం 8 టైటిళు గెలుచుకోగా.. శ్రీలంక 6 టైటిళ్లతో రెండో స్థానం ఉంది. పాకిస్థాన్ రెండు టైటిళ్లను గెలుచుకుంది. బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, యూఏఈ, ఇతర ఆసియా దేశాలు తమ మొదటి ట్రోఫీ కోసం ఎదురుచూస్తున్నాయి. భారత్ 1984, 1988, 1990/91, 1995, 2010, 2016, 2018, 2023లో టైటిళ్లను గెలుచుకుంది. ఆసియా కప్ 2025లో కూడా భారత్ తన టైటిల్‌ను నిలబెట్టుకోవడానికి సిద్ధంగా ఉంది. తొలిసారిగా సూర్యకుమార్ యాదవ్ భారత జట్టుకు ఆసియా కప్‌లో కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నారు. సూర్యకుమార్ యాదవ్‌పై భారీ అంచనాలు ఉన్నాయి.


# హ్యాంప్‌షైర్ క్రికెట్ క్లబ్ నుంచి వాషింగ్టన్ సుందర్ ఆఫర్

ప్రస్తుతం జరుగుతున్న ఆసియా కప్ 2025లో టీమిండియా తమ తొలి మ్యాచ్‌లోనే యూఏఈపై 9 వికెట్ల తేడాతో ఘన విజయాన్ని సాధించి టోర్నమెంట్‌లో అడుగుపెట్టింది. రాబోయే రోజుల్లో పాకిస్థాన్‌తో జరగబోయే కీలక మ్యాచ్‌కు సన్నద్ధమవుతున్న తరుణంలో భారత ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ తీసుకున్న ఓ నిర్ణయం అందరినీ ఆశ్చర్యపరిచింది. జట్టులో రిజర్వ్ ఆటగాడిగా ఉన్న ఆయన.. టోర్నమెంట్ మధ్యలోనే టీమిండియాను వీడి ఇంగ్లాండ్‌కు బయలుదేరారు. వాషింగ్టన్ సుందర్‌ను ఆసియా కప్ 2025 కోసం ప్రధాన జట్టులో కాకుండా రిజర్వ్ స్క్వాడ్‌లో చేర్చారు. దీంతో వాషింగ్టన్ సుందర్ కు ఈ టోర్నమెంట్లో ఆడే అవకాశం దాదాపు లేదనే చెప్పాలి. ఈ నేపథ్యంలో ఇంగ్లాండ్‌లో జరుగుతున్న ప్రతిష్టాత్మక కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో ఆడేందుకు హ్యాంప్‌షైర్ క్రికెట్ క్లబ్ నుంచి ఆయనకు ఓ కీలక ఆఫర్ వచ్చింది. తన ఆటను కొనసాగించాలనే ఉద్దేశంతో వాషింగ్టన్ సుందర్ ఈ ఆఫర్‌ను అంగీకరించారు. ఇప్పుడు వాషింగ్టన్ సుందర్ కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో హ్యాంప్‌షైర్ తరఫున మిగిలిన రెండు మ్యాచ్‌లలో బరిలోకి దిగనున్నారు. వాషింగ్టన్ సుందర్‌ను తమ జట్టులోకి స్వాగతిస్తూ హ్యాంప్‌షైర్ క్రికెట్ క్లబ్ తమ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేసింది. "సుందర్‌ను మా జట్టులోకి చేర్చుకోవడం మాకు చాలా సంతోషంగా ఉంది. స్వాగతం వాషి! భారత ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్, రోజ్ అండ్ క్రౌన్‌పై మా చివరి రెండు మ్యాచ్‌లకు హ్యాంప్‌షైర్ తరపున ఆడతారు" అని పేర్కొంది. క్లబ్ క్రికెట్ డైరెక్టర్ గైల్స్ వైట్ కూడా సుందర్ రాకపై తన ఆనందాన్ని పంచుకున్నారు. "వాషింగ్టన్‌ను మా జట్టులోకి చేర్చుకోవడం మాకు ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చింది. ఇంగ్లాండ్‌పై అతని గత సిరీస్ అద్భుతంగా ఉంది. సోమర్‌సెట్, సర్రే జట్లపై రాబోయే రెండు కీలక మ్యాచ్‌లలో అతను ప్రధాన పాత్ర పోషిస్తాడని మేము నమ్ముతున్నాం" అని ఆయన అన్నారు. వాషింగ్టన్ సుందర్ ఇటీవలి ఇంగ్లాండ్ పర్యటనలో బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ తన సత్తా చాటారు. 5 టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో బ్యాటింగ్‌లో 47 సగటుతో 284 పరుగులు చేశారు. ఇందులో ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో సాధించిన అద్భుతమైన సెంచరీ కూడా ఉంది. సుందర్ తన బౌలింగ్‌లో 38.57 సగటుతో 7 వికెట్లు పడగొట్టారు. వాషింగ్టన్ సుందర్ చూపించిన ఈ అద్భుతమైన ఫామ్‌ను చూసే హ్యాంప్‌షైర్ క్లబ్ కౌంటీ సీజన్ చివరి భాగం కోసం అతన్ని ఎంచుకుంది. షింగ్టన్ సుందర్ రిజర్వ్ స్క్వాడ్‌లో ఉండటం వల్ల ఆయన నిష్క్రమణ భారత జట్టు ఆసియా కప్ ప్రదర్శనపై ఎటువంటి ప్రభావం చూపదు. ప్రధాన జట్టులో సుందర్‌కు ఆడే అవకాశం లభించదు కాబట్టి, ఈ నిర్ణయం భారత జట్టుకు పెద్ద సమస్యగా మారదు. ఈ కౌంటీ మ్యాచ్‌ల ద్వారా సుందర్ తన ఫామ్‌ను కొనసాగించే అవకాశం లభిస్తుంది.



# మిరాయ్ వీఎఫ్ఎక్స్ అద్భుతం

## సోషల్ మీడియాలో ప్రశంసలు




తేజ సజ్జా, మంచు మనోజ్ కీలక పాత్రల్లో యువ దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని రూపొందించిన ఫాంటసీ ఫిల్మ్ 'మిరాయ్' భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకువచ్చింది. దీని వీఎఫ్ఎక్స్‌పై సోషల్ మీడియాలో ప్రశంసలు కురుస్తున్నాయి. వీఎఫ్ఎక్స్ వర్క్ అద్భుతంగా ఉందంటూ నెటిజన్లు చిత్రబృందాన్ని అభినందిస్తున్నారు. తాజాగా దీనిపై నిర్మాత విశ్వప్రసాద్ పోస్ట్ పెట్టారు. దీని విడుదలకు ముందు విశ్వప్రసాద్ పలు ఇంటర్వ్యూల్లో ఈ సినిమా వీఎఫ్ఎక్స్‌పై ధీమా వ్యక్తంచేసిన విషయం తెలిసిందే. తాజాగా సినిమా విడుదలయ్యాక ఆయన ఇదే విషయాన్ని ప్రస్తావించారు. 'మా టీ-మ్‌ను చూస్తుంటే నాకు చాలా గర్వంగా ఉంది. -ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో కూడా నేను వీఎఫ్ఎక్స్ గురించి ప్రత్యేకంగా చెప్పాను (ఃసశ ÷ఎఎ÷ృ). ఎంతో అద్భుతంగా దీన్ని తీర్చిదిద్దారు. ఫ్రేమ్ టూ ఫ్రేమ్ చెక్ చేసినా బ్లర్ లేకుండా స్పష్టంగా కనిపిస్తున్నాయి. నిజంగా అసాధారణమైన పనిని చేశారు' అంటూ టీ-మ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సినిమా విడుదల సందర్భంగా సోషల్ మీడియాలో సందడి నెలకొంది. మూవీ టీ-మ్‌కు ఆల్ ది బెస్ట్ చెబుతూ అభిమానులు పోస్ట్‌లు పెడుతున్నారు. మంచు మనోజ్ కీలక పాత్రలో కనిపించిన ఈ సినిమాకు మంచు విష్ణు ఆల్ ది బెస్ట్ చెప్పారు. మంచి విజయం సాధించాలని కోరుకున్నారు.

# రాజాసాబ్ షూటింగ్ పార్ట్ పూర్తి

## నటి మాళవికా మోహనన్ వెల్లడి

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం ఫుల్ ఫామ్‌లో ఉన్నాడు. వరుసగా భారీ సినిమాలతో బిజీగా మారిపోయిన ఆయన, ఇప్పుడు ఓ వినూత్న కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. మారుతీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'రాజా సాబ్' సినిమా సంక్రాంతికి థియేటర్లలో సందడి చేయడానికి రెడీ అవుతోంది. ఇప్పటి వరకు యాక్షన్, రొమాన్స్, ఫాంటసీ సినిమాల్లో అలరించిన ప్రభాస్, తన కెరీర్‌లో మొదటి సారి హారర్ అండ్ కామెడీ నేపథ్యంలో రూపొందిన సినిమాలో నటిస్తున్నాడు. ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో మలయాళ బ్యూటీ- మాళవిక మోహనన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రభాస్‌తో కలిసి పనిచేయడం తనకు ప్రత్యేక అనుభవంగా మారిందని ఆమె తాజాగా వెల్లడించింది.ప్రభాస్ చాలా శాంతంగా ఉంటారు. ఆయన వయసు నాకంటే ఎక్కువే అయినా, ఆయనను చూస్తే అలానే అనిపించదు. సహజంగా ఉంటారు. 'రాజా సాబ్'లో మా జంట చాలా బాగా వర్కౌట్ అయిందని ఆమె అన్నారు. ఈ కామెంట్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.అయితే పనిలో పనిగా మూవీకి సంబంధించిన అప్‌డేట్ కూడా వచ్చింది. సినిమా కూడా పూర్తయ్యింది. కొన్ని పాటలను చిత్రీకరించాల్సి ఉందని పేర్కొంది ఈ బ్యూటీ-. ప్రస్తుతం మాళవిక చేసిన ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ప్రభాస్ సరసన మాళవికతో పాటు- నిధి అగర్వాల్ మరియు రిద్ధీ కుమార్ కూడా కథానాయికలుగా నటిస్తున్నారు. ముగ్గురు హీరోయిన్లతో వస్తున్న ఈ ఫామిలీ ఎంట్టంల్గ÷నర్‌లో ప్రతి పాత్రకూ ప్రత్యేకత ఉందని యూనిట్ చెబుతోంది. ఈ సినిమాకి థమన్ సంగీతం అందిస్తున్నాడు. అక్టోబర్ 23 ప్రభాస్ బర్త్‌డే సందర్భంగా 'రాజా సాబ్' నుంచి ఫస్ట్ సాంగ్ రాబోతున్నట్లు- బలమైన సమాచారం. అయితే ఈ విషయంపై ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.



# నిర్మాతలకు తడిసి మోపెడు అవుతున్న వ్యానిటీ ఖర్చు

## బాలీవుడ్ డైరెక్టర్ సంజయ్ గుప్తా ఆసక్తికర కామెంట్స్

ఈ ఆధునిక కాలంలో సినిమా నిర్మించడం మాత్రం నిర్మాతలకు ఖర్చుతో కూడుకున్న పని. నిర్మాణ వ్యవం భారీగా పెరిగింది. మారుతున్న టెక్నాలజీకి, ప్రేక్షకుల అభిరుచికి అనుగుణంగా సినిమాలు తెరకెక్కించే నిర్మాతలకు నటీనటులు, ఇతర విషయాల్లో మాత్రం మెయింటైనెన్స్ పెరుగుతూనే ఉంటుంది. నటీనటుల కోసం సాధారణంగా వ్యానిటీ వ్యాన్ల ఖర్చు తడిసి మోపెడు అవుతోంది. అయితే వ్యానిటీ- వ్యాన్ల విషయంలో ప్రత్యేకించి కొందరు స్టార్లు డిమాండ్ చేసే తీరు నిర్మాతలకు తలనొప్పిగా మారుతుందన్నాడు బాలీవుడ్ డైరెక్టర్ సంజయ్ గుప్తా. ఓ పోడ్‌కాస్ట్‌లో సంజయ్ గుప్తా చేసిన కామెంట్స్ ఇప్పుడు ఇండస్ట్రీ సర్కిల్‌లో వైరల్ అవుతున్నాయి. కొందరు స్టార్ యాక్టర్లు సెట్స్‌లోకి ఆరు వ్యానిటీ- వ్యాన్లలో వస్తారు.

వ్యానిటీ- వ్యాన్ల గురించి చెబుతూ.. ఓ స్టార్ అయితే తన వ్యక్తిగత అవసరాల కోసం మొదటి వ్యాన్‌ను వినియోగిస్తారు (అందులో దిగంబరంగా కూర్చుంటాడు). మరో వ్యాన్ మేకప్, హెయిర్ స్టైయిల్ కోసం వాడుతుంటారు. మూడో వ్యాన్‌ను మీటింగ్స్ కోసం.. నాలుగో వ్యాన్‌ను జిమ్ కోసం పెట్టుకుంటారు. ఇక కొందరు స్టార్లు చెఫ్‌లు పెట్టుకుంటారు. అన్ని వ్యాన్ల కోసం పనిచేసే సిబ్బందికి షెల్టర్‌గా ఆరో వ్యానిటీ- వ్యాన్‌ను పెట్టు-కుంటారన్నాడు సంజయ్ గుప్తా. ఇక ఓ స్టార్ కపుల్ అయితే ఏకంగా సెట్స్‌కు 11 వ్యానిటీ- వ్యాన్లలో వస్తారు. వాళ్లిద్దరూ ఇంట్లో కలిసి భోజనం చేయరు. వాళ్లిద్దరూ భార్యభర్తలు అయినప్పటికీ వారికి విడివిడిగా కిచెన్ వ్యాన్స్ ఉండటం ఆశ్చర్యమేస్తుందన్నాడు సంజయ్ గుప్తా. ఇక ప్రొఫెషనలిజం మెయిం-టైన్ చేయడంలో అమితాబ్ బచ్చన్‌పై ప్రశంసలు కురిపించాడు సంజయ్ గుప్తా. యాక్టర్లు ఆరు వ్యానిటీ- వ్యాన్లను డిమాండ్ చేయడంపై రాకేశ్ రోషన్, ఫరా ఖాన్ గతంలో ఫిర్యాదులు కూడా చేశారని గుర్తు చేశాడు. స్టార్ స్టేటస్‌లో మునిగిపోయే కొందరి నటీనటుల తీరు నిర్మాతలను ఎంతలా ఇబ్బందులకు గురి చేస్తుందో తెలిపేలా సంజయ్ గుప్తా చేసిన కామెంట్స్ ఇపుడు నెట్టింట రౌండప్ చేస్తున్నాయి..



# సోషల్ మీడియాకు దూరంగా అనుష్క



చాలా రోజుల విరామం తర్వాత ఇటీవల 'ఘాటి'తో పలకరించారు అనుష్క. కొన్నేళ్లుగా మీడియాకు దూరంగా ఉంటోన్న ఆమె తాజాగా సోషల్ మీడియాకు కూడా దూరంగా ఉండనున్నట్లు- ప్రకటించారు. సోషల్ మీడియాకు కొంతకాలం బ్రేక్ ఇస్తున్నట్లు- తెలుపుతూ పోస్ట్ పెట్టారు. తానే స్వయంగా లెటర్ రాసి దాన్ని పోస్ట్ చేశారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండాలనుకుంటున్నా. ఎప్పుడూ స్క్రోలింగ్ చేసే లైఫ్‌కు దూరంగా.. నిజమైన ప్రపంచానికి దగ్గరగా ఉండాలని నిర్ణయించుకున్నా. త్వరలోనే మరిన్ని మంచి కథలతో మరింత ప్రేమతో మీ ముందుకువస్తాను' అని తాను రాసిన లెటర్‌ను పోస్ట్ చేశారు. ఈ లెటర్ వైరల్ కావడంతో అనుష్క (ఆషఠీశ) ఈ నిర్ణయం ఎందుకు తీసుకున్నారా అని అభిమానులు చర్చించు కుంటున్నారు. ఇటీవల వచ్చిన 'ఘాటి' ప్రచారంలోనూ స్వీటి పరోక్షంగా పాల్గొన్నారు. రానా, అల్లు అర్జున్‌లతో ఫోన్‌లో మాట్లాడి సినిమా విశేషాలతో పాటు- కొన్ని ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తాను కొన్ని రోజులుగా ఎక్కడికీ వెళ్లడం లేదని చెప్పారు. ఇంట్లో జరిగే పెళ్లిళ్లకు కూడా హాజరుకావడం లేదన్నారు. త్వరలోనే అందరి ముందుకువస్తానని చెప్పారు. వచ్చే ఏడాది నుంచి వరుస సినిమాలు చేస్తానని అభిమానులకు హామీ ఇచ్చారు. ఇక క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో అనుష్క ప్రధాన పాత్రలో యాక్షన్ -క్రై-మ్ డ్రామాగా 'ఘాటి' రూపొందింది.



# నేను కావాలని గ్యాప్ తీసుకోలేదు

## : సంయుక్త మీనన్

'భీమ్లానాయక్', 'బింబిసార', 'సార్', 'విరూపాక్ష' వంటి వరుస విజయాలతో టాలీవుడ్‌లో లక్కీ హీరోయిన్‌గా పేరు తెచ్చుకున్న మలయాళీ నటి సంయుక్త మీనన్. కొంతకాలంగా వెండితెరపై కనిపించకపోవడంపై తాజాగా ఆమె స్పష్టత ఇచ్చారు. తాను కావాలని విరామం తీసుకోలేదని, తాను అంగీకరించిన చిత్రాలు పూర్తికావడంలో ఆలస్యం జరగడం వల్లే ఈ గ్యాప్ వచ్చిందని ఆమె సన్నిహిత వర్గాలు అంటున్నాయి. అయితే, ఈ చిన్న విరామాన్ని భర్తీ చేసేలా ఇప్పుడు ఆమె భారీ చిత్రాల లైనప్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు.ఈ ఏడాది డిసెంబర్ నుంచి సంయుక్త మళ్లీ తెలుగు ప్రేక్షకులను పలకరించనున్నారు. బాలకృష్ణ కథానాయకుడిగా రాబోతున్న 'అఖండ 2' చిత్రంతో ఆమె రీ-ఎంట్రీ గ్రాండ్‌గా ఉండబోతోంది. ఈ సినిమా డిసెంబర్‌లో విడుదలయ్యే అవకాశం ఉందని బాలకృష్ణ ఇప్పటికే సంకేతాలు ఇచ్చారు. ఆ తర్వాత సంక్రాంతి బరిలో 'నారీ నారీ నడుమ మురారీ' అనే రొమాంటిక్ చిత్రంతో సందడి చేయనున్నారు. ఇవే కాకుండా, యంగ్ హీరో నిఖిల్ నటిస్తున్న పౌరాణిక చిత్రం 'స్వయంభు', బెల్లంకొండ సాయి శ్రీనివాస్ నటిస్తున్న 'హైందవ' చిత్రాల్లోనూ ఆమె కీలక పాత్రలు పోషిస్తున్నారు. పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో విజయ్ సేతుపతితో ఓ సినిమాలో కూడా ఆమె నటించనున్నట్లు సమాచారం.ఒక్క టాలీవుడ్‌లోనే కాకుండా ఇతర భాషల్లోనూ సంయుక్త తన హవాను కొనసాగించనున్నారు. బాలీవుడ్‌లో 'మహారాజ్ఞి: క్వీన్ ఆఫ్ క్వీన్స్' చిత్రంతో అరంగేట్రం చేస్తున్నారు. అలాగే, మలయాళంలో చాలాకాలంగా నిర్మాణంలో ఉన్న మోహన్‌లాల్-జీతూ జోసెఫ్ కాంబినేషన్‌లోని 'రామ్' చిత్రం కూడా వచ్చే ఏడాదే విడుదల కానుంది.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656